A-00014150

సంపుటము – 1
నెం. 6

24 ఫిబ్రవరి, 1999
బుధవారం,
(శక సం. 1920,
ఫాల్గుణ – 5)

ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

అధికార నివేదిక

విషయ సూచిక

		పేజీ నెం.
1.	సభా కార్యక్రమము	.. 649
	వాయిదా తీర్మానముల అనుమతి గురించి	-
2.	ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు	.. 653
3.	జీరో అవర్	.. 684
4.	అర్జీల సమర్పణ	.. 703
5.	304వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశము	.. 705
	1. జంఘూవతి ప్రాజెక్టును పూర్తి చేయుట గురించి	-
	2. కడప కోఆపరేటివ్ షుగర్స్ లిమిటెడ్‌ను ప్రారంభించుట గురించి	-
6.	సభా సమక్షంలో ఉంచిన పత్రములు	.. 721
7.	1999–2000 సం.నికి వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్) సాధారణ చర్చ – మూడవ రోజు	.. 723

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముద్రణాలయ కమీషనరుగారిచే శాసనసభ ముద్రణాలయము, హైదరాబాదునందు ముద్రించబడినది.

1999.

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ప్రధాన అధికారులు

సభాపతి	: శ్రీ యనమల రామకృష్ణుడు
ఉప సభాపతి	: శ్రీ ఎన్. మహమ్మద్ ఫరూక్
అధ్యక్షుల పేర్ల పట్టిక	: శ్రీ బుచ్చయ్య చౌదరి
	శ్రీ కె. జయరాం
	శ్రీ కరణం రామచంద్రరావు
	శ్రీ బషీరుద్దిన్ బాబూఖాన్
	శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్
	శ్రీ డి. రాజగోపాల్
ప్రత్యేక కార్యదర్శి	: శ్రీ సి. వెంకటేశన్
కార్యదర్శి	: శ్రీ ఎస్.డి. కమలాకర్
సంయుక్త కార్యదర్శులు	: శ్రీ టి.వి. శర్మ
	శ్రీ కె. తుల్జానందసింగ్
ఉప కార్యదర్శులు	: శ్రీ టి.వి. సత్యనారాయణ
	శ్రీ కె.వి. డేవిడ్ జ్ఞానకన్
	శ్రీ ఆర్. భాస్కరన్
	శ్రీ సయ్యద్ అహమద్
	శ్రీ ఎస్.వి. రామిరెడ్డి
సహాయ కార్యదర్శులు	: శ్రీమతి వి. జయకుమారి
	శ్రీమతి ఇందిరాగాంధి
	శ్రీ పి. కాశిరాజు
	శ్రీ కె. హరినారాయణ రావు
	శ్రీ పి. వెంకటరామారావు
	శ్రీ ఎం.ఎ. సిద్ధిఖీ
	శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు
	శ్రీ బి. పద్మారెడ్డి
	శ్రీ మహమ్మద్ దావూద్ అలీ
	శ్రీ కె.ఎస్. గోపాలకృష్ణ
	శ్రీ కె. నారాయణరెడ్డి
	శ్రీ ఐ. రాధాకృష్ణమూర్తి
	శ్రీమతి టి. కనకరామలక్ష్మి
	: శ్రీ ఎస్. రాజ సదారామ్

సభా కార్యక్రమము
వాయిదా తీర్మానముల అనుమతి గురించి

Sri Puvvada Nageswara Rao (Khammam):- Sir, we have given adjournment motion. Kindly take it up.

(At this stage all the Members of the Opposition Parties were on their legs pressing for their adjournment motions.)

Mr. Speaker:- I have received five notices of adjournment motion. The first notice was given by Sri P. Narayya, Sri N. Raghava Reddy, Sri Gakka Venkaiah, Sri M.A. Gafoor, Sri N. Narasimha Reddy, Sri N. Ramachandra Rao, Smt. P. Bharathi, Sri D. Rajagopal, Sri K. Venkata Narrraiah, Sri Kunja Bojji, Sri K. Ramulu, Sri S. Venkata Veeraiah, Sri J. Ranga Reddy, Sri T. Chenchaiah, Sri Ch. Raji Reddy with regard to the threat of self-immolation on 4th March, 1999 and agitation by Andhra Pradesh Panchayat Raj Sarpanches Association for their demands in protest against Government's move to impose cut in their funds and in discharge of their duties. It has been disallowed.

The second notice of adjournment motion was given by Sri Puvvada Nageswara Rao, Sri Ch. Rajeswara Rao, Sri Vanka Satyanarayana, Sri M. Anjaneyulu, Sri Ch. Vittal Reddy, Sri K. Subba Raju, Sri K. Ramakrishna, Sri D. China Mallaiah, Sri M.B. Chowhan, Sri U. Narayana Rao, Sri P. Sarayah, Sri V. Abbaiah, Sri G. Demudu, Sri G. Yadagiri Reddy,

Sri G. Mallesh, Sri B. Pullaiah with regard to the proposed self immolation on 4th March, 1999 in front of Chief Minister's residence and agitation of Andhra Pradesh Panchayat Raj Sarpanches Association for their protection of demands against Government. It has been disallowed.

The third notice of adjournment motion was given by Smt. N. Lakshmi Parvathi with regard to the threat given by the Andhra Pradesh Panchayat Raj Sarpanch Association and self-immolation for protection of their demands. It has been disallowed.

The fourth notice of adjournment motion was given by Sri P. Janardhan Reddy, Sri Gade Venkat Reddy, Sri J.C. Diwakar Reddy, Sri M. Kodanda Reddy, Sri Kanna Lakshminarayana, Sri K. Rambhupal Reddy, Sri D.S. Redya Naik, Sri K.R. Suresh Reddy, Dr. D.L. Ravindra Reddy, Sri M. Shashidhar Reddy, Sri D. Nagender, Sri T. Jeevan Reddy, Sri R. Varadarajulu Reddy, Dr. P.V. Ranga Rao, Sri R. Venkat Reddy, Sri E. Pratap Reddy, Sri S. Sambaiah, Sri N. Venkata Rama Raju, Sri M. Narayana Reddy, Sri M. Sikhamani, Sri Y.S. Vivekananda Reddy, Smt. K. Jyothi Devi, Sri Gudibandi Venkat Reddy, Sri G. Muddukrishnama Naidu, Sri Devineni Rajasekhar, Sri M. Narasimhulu, Sri Kotha Kota Prakash Reddy, Sri P. Indra Reddy, Sri H. Appaiah Dora, Sri K. Yanadi Reddy with regard to the agitation of Andhra Pradesh Panchayat Raj Sarpanches Association for their protection of demands and their threat of self-immolation on 4th March, 1999 in front of Chief Minister's residence. It has been disallowed.

The last notice of adjournment motion was given by Sri Asaduddin Owaisi and Sri Mumtaz Ahmed Khan with regard to the agitation of Andhra Pradesh Panchayat Raj Sarpanch Association for thieir protection of demands and their threat of self immolation on 4th March, 1999 in front of Chief Minister's residence. It has been disallowed.

Any way, discussion on Budget is going on. Today, you can discuss in it.

శ్రీ పాటూరు రామయ్య (నిడుమోలు):- సర్వంచం అధికారాల గురించి అడుగుతున్నాం సార్.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి (శేరిలింగంపల్లి):- దీని మీద ఓటింగు పెట్టండి సార్.

Mr. Speaker:- According to rules whether to allow notice of adjournment motion or to disallow is left to the Speaker and not to the House. That is the rule position.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- ఇది అన్యాయం సార్.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు:- ఇది చాలా ఇంపార్టెంటు ఇష్యూ సార్.

మిస్టర్ స్పీకర్:- బడ్జెట్ మీద డిస్కషన్ రవీంద్రారెడ్డిగారు మాట్లాడారు. ఇప్పుడు మాట్లాడండి. Allowing the adjournment motion or disallowing is left to the Speaker and not to the House. I have disallowed it.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- ఇది ఇంపార్టెంటు ఇష్యూ సార్. పి.ఎం.ఇండియా మందు ఇత్మామాతికి ప్రయత్నం చేశారు సార్.

మిస్టర్ స్పీకర్:- బడ్జెట్ డిస్కషను జరుగుతోంది. రవీంద్రారెడ్డిగారు మాట్లాడుతున్నారు. షార్ట్ డిస్కషనుకు నోటీసు ఇస్తే అనుమతిస్తాను. The Business Advisory Committee has agreed to takeup the issue under short notice discussion.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- డిస్కషన్ ఎంపీ చేయండి.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు:- డిస్కషన్‌కు అనుమతించండి.

శ్రీ పాటూరు రామయ్య:- ఇది చాలా ముఖ్యమైన సమస్య.

Mr. Speaker:- The B.A.C., has agreed to take up matter under short notice discussion.

శ్రీ . వుప్పాడ వాగేశ్వరరావు:- ఓటింగు పెట్టండి సార్.

మిస్టర్ స్పీకర్:- ఓటింగుకి వెళ్ళవలసి లేదు. I will allow it for discussion but not now. Today, I cannot take it up for discussion. Don't waste the time of the question hour.

శ్రీ వుప్పాడ వాగేశ్వరరావు:- వర్షించుదాం సార్ పోస్టపోన్‌మెంటు ఎందుకు?

మిస్టర్ స్పీకర్:- షార్ట్ డిస్కషన్ కావాలంటే పెడతాను. ఇష్యూ బడ్జెట్ మీద డిస్కషన్ అవుతోంది. ఈరోజు ఎలా వీలుపడుతుంది? బడ్జెట్ మీద మీ మెంబర్స్ మాట్లాడలేదు. అయిన రెండు గంటలు మాట్లాడతానన్నారు. మీతో మాట్లాడేక యిస్తాను.

శ్రీ పి. జగన్నాధరెడ్డి:- ఎప్పుడు పెడతారు సార్?

Mr. Speaker:- I will bring it for short discussion and the date will be decided later.

శ్రీ పి. జగన్నాధరెడ్డి:- రేపు పెట్టండి సార్.

Mr. Speaker:- I will discuss with you about the date and post it. మీరు అడిగినవి చాలా ఉన్నాయి. మీతో మాట్లాడతాను. After this you can come to my chamber, I will discuss with you. I cannot disclose about your ideas because you have also asked about Godavari waters.

శ్రీ పి. జగన్నాధరెడ్డి:- రేపు తీసుకోండి సార్.

మిస్టర్ స్పీకర్:- మీరు గోదావరి జలాల గురించి అడిగారు. డేట్ యిస్తాను. I will post it. I cannot disclose all the secrets. You may disclose it.

శ్రీ పి. జగన్నాధరెడ్డి:- ఎప్పుడు తీసుకుంటారు?

Mr. Speaker:- After one hour we will talk to you. You can discuss. Already, ten minutes are over.

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి (పాతపట్నం):- గోదావరి జలాల గురించి అభిషియల్స్‌తో మీటింగు ఏర్పాటు చేస్తామని అన్నారు.

Mr. Speaker:- The Minister is taking all care. ఫస్ట్‌మీక్‌లో వేయమని చెప్పారు. ఫస్ట్‌మీక్‌లో వేస్తాము.

ప్రశ్నలు – వాయిపు సమాధానములు

బేగంపేట, ప్రకృతి వైద్య చికిత్సాలయం

51-

*8291- శ్రీ సిహెచ్. వెంగయ్య (కంభం):- వైద్య, ఆరోగ్య శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలియజేస్తారా:

(ఎ) హైదరాబాద్, బేగంపేటలోని, ప్రకృతి వైద్య చికిత్సాలయం ప్రభుత్వ ఆసుపత్రినా:

(బి) అయినచో, రాష్ట్రంలోని ఇతర ప్రభుత్వ ఆసుపత్రులలోవలె వసతి, చికిత్స, ఆహార ఖర్చులతోపాటు ఉచిత చికిత్సకు శాసనసభ్యులు పాస్సు కర్సీయివ్వారా?

వైద్య ఆరోగ్యశాఖ మంత్రి (డా. ఎన్. జనార్ధనరెడ్డి):- (ఎ) ప్రకృతి వైద్య చికిత్సాలయం, స్వయం పాలక సంస్థ. ఇది ఆంధ్రప్రదేశ్ యోగాధ్యయన పరిషత్తు పరిపాలనా నియంత్రణలో వున్నది. దీనిని 1950 ఫస్ట్. ఆంధ్రప్రదేశ్ (తెలంగాణా ప్రాంతం) పౌరసంఘాల క్రమబద్ధీకరణ చట్టం క్రింద రిజిస్టరు చేయడం జరిగింది.

(బి) ప్రభుత్వ ఉద్యోగులు/శాసనసభ్యులు/పార్లమెంటు సభ్యులకు చార్జీల వెల్లింపు ప్రాతిపదికపై ప్రస్తుతం చికిత్స ఇవ్వడం జరుగుతున్నది. వారు వారివారి శాఖల ద్వారా చికిత్సా ఛార్జీలను తిరిగి పొందవచ్చును.

9.10 ఉ. శ్రీ గాదె వెంకటరెడ్డి (పర్చూరు):- అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ లెజిస్లేటివ్ అసెంబ్లీ సభ్యులకు అన్ని హాస్పిటల్స్‌లోనూ అన్నిచోట్ల ఉచితంగా ట్రీట్‌మెంట్ ఇస్తున్నారు. ఈ వేచర్ క్యూర్ హాస్పిటలకు కూడా చాలామంది రోగులు వెళతున్నా మంచి ట్రీట్‌మెంట్ ఇవ్వడంలేదని అంటున్నారు. దీనిని మొట్టమొదట క్రింద ఎప్పుడు రిజిస్టర్ చేశారు? ఏ ఉద్దేశ్యంతో ఈ మొట్టమొదని రిజిస్టర్ చేశారో ఆ ఉద్దేశ్యానికి భిన్నంగా అక్కడ పరిపాలన

సక్రమంగా లేదనీ, బిల్డింగులు పడగొట్టి ఇతరులకు అమ్మాలనే ప్రయత్నం చేస్తున్నారనే ఆరోపణ ఉంది. దీనిపై ఎంక్వయిరీ చేశారా? ఆఫీసర్పై విషయంలో కూడా జూనియర్ మోస్ట్ ఆఫీసర్ను సెక్రటరీగా కంట్రోలింగ్కు పెట్టారు. రోగులు ఆ హాస్పిటల్కు వెళ్తే పరిస్థితి లేదని విన్నాము. ఎంక్వయిరీ జరుగుతోందని కూడా విన్నాము. అది ఎప్పుడు పూర్తవుతుంది? ఎం.ఎల్.ఏలకు ఈ హాస్పిటల్లో కూడా ఉపకరంగా ట్రీట్మెంట్ ఇప్పించడం సమంజసం కాబట్టి ఈ విషయాలకు ప్రభుత్వం తప్పకుండా ఒక ఎంక్వయిరీ ఆఫీసరును వేసి విచారించాలని కోరుతున్నాను.

డా. ఎన్. జనార్ధనరెడ్డి:– అధ్యక్షా, ఆ హాస్పిటల్లో ల్యాండ్ గ్రాబింగ్ జరుగుతున్న విషయం వాస్తవం కాదు. దానికి పూర్తిగా చర్యలు తీసుకొన్నాము. మన అధీనంలోనేవుంది. విచారణ ట్రీట్మెంట్ జరుగుతోందో అది ఎంపీలకు గానీ, శాసనసభ్యులకు గానీ, గవర్నమెంట్ ఎంప్లాయీస్కు గానీ వొంది అక్కడ పేమెంట్ చేసిన తరువాత రీఇంబర్స్ చేసుకోవచ్చును. ఆ సౌకర్యం అందరికీ వుంది.

శ్రీ గాదె వెంకటరెడ్డి:– సార్, నిమ్స్ హాస్పిటల్లో చేరితే మా వద్ద సంతకం పెట్టించుకొని డిపార్ట్మెంట్ నుండి గవర్నమెంట్కు కట్టించుకొంటారు. అలా కాకుండా డబ్బు ముందు కట్టి గుమాస్తా దగ్గర సర్టిఫికెట్ తీసుకొని అక్కడనుండి ప్రాసెస్ అయి, పాల్త్ మినిస్టరుగారి దగ్గరకు వచ్చి అక్కడనుండి ఫైనాన్స్ మినిస్టరుగారి దగ్గరకు వెళ్ళి ప్రాసెస్ అయేప్పటికి చాలా సమయం పడుతుంది. దీనిని క్రెడిట్ ఫెసిలిటీ ప్రకారం అమలుచేయండి. మేము కొడిగింది ఆ భూమి కబ్జా చేస్తున్నారా అని కాదు-The Society has decided to sell away lands which belongs to the hospital. Is it a fact or not? Secondly, there is an inquiry which has already been ordered. What happened to that enquiry? I request the Hon'ble Minister to give reply to these two pertinent questions.

డా. ఎన్. జనార్ధనరెడ్డి:– ఈ ప్రశ్న ప్రత్యేకించి వారిల గురించి వేశారు. ఎంక్వయిరీ రిపోర్టు ఉంటే I will get information and submit to the Hon'ble Members. అక్కడ ల్యాండ్ గ్రాబింగ్ మాత్రము జరగడంలేదు. We are not selling the lands.

Sri Gade Venkat Reddy:– Whether the society has decided to sell away the lands by dividing them into plots? I want a specific assurance from the Hon'ble Minister.

Dr. N. Janardhan Reddy:– As far as my knowledge goes, the society is not selling the plots. IN regard to the credit

facility as was done in N.I.M.S., I will examine it because there is an Act. We will examine and facility will be extended to them on par with N.I.M.S.

శ్రీ వంకా సత్యనారాయణ (పెనుగొండ):- అధ్యక్ష, మహాశయా, మన రాష్ట్ర ప్రభుత్వం ఈ సంస్థకు ఆర్థిక సహాయం చేయలేదా? ప్రభుత్వపరంగా ఈ సంస్థ ఎవరి అధీనంలో వుంది? వెంకటరావుగారు బ్రతికివున్న రోజుల్లో ఇక్కడ చాలా అనెస్థీషియా కార్యక్రమాలు జరుగుతుండేవి. అయన పెళ్ళిన తరువాత వైద్యం విషయంలో చాలా డిఫెక్ట్స్ జరుగుతున్నాయి. దానిపై ఎటువంటి కంట్రోల్ లేదు. ఎం.ఎల్.ఏలు అక్కడ జాయిన్ అయితే రీఇంబర్స్ చేసుకొనే పద్ధతి కాకుండా నిమ్స్‌లో మాదిరిగా క్రెడిట్ ఫెసిలిటీగా ఎందుకు చేయకూడదు?

Dr. G. Vijayarama Rao (Gajwel):- Speaker sir, similar autonomous institutions like N.I.M.S., S.V.I.M.S., are extending the concessional medical facilities to the white card holders in the State, where as in this particular hospital only well-to-do people are able to get the treatment and the poor people are not able to get the treatment. Will the Government consider for free treatment to the people living below powerty line in this particular institution?

డా. డి.ఎల్. రవీంద్రారెడ్డి (మెదుకూరు):- అధ్యక్ష, అసలు ఈ హాస్పిటల్‌లో ఎం.ఎల్.ఏలు చేరడానికి సౌకర్యం ఉందా? ఇవిస్థిట్యూట్ ఆఫ్ నేచురోపతీ అండ్ యోగిక్ సైన్సెస్ అనే సంస్థను బెంగుళూరులో మనం చూచాము. మీరు కూడా చూచి వుంటారు. మన హైదరాబాద్‌లోని మన సంస్థలో ప్రపంచంలో లేని రాజకీయాలున్నీ వున్నాయి.Let the Government sack all those employees who are presently working in the institute and try to create an institute like Institute of Naturopathy situated in Bangalore.ప్రస్తుతం నేచురోపతీ అండ్ యోగిక్ సైన్సెస్‌కు మంచి రెప్యూటేషన్ ఉంది. అల్లోపతి కంటే దీనికే ఎక్కువ ఆదరణ వుంది. కానీ అక్కడ వున్న రోగులు సైకాలజీ సంస్థలకు పోవలసి వస్తున్నది. Whether the Government is in a position to take action against those who are involved in politics, irrespective of caste, religohn etc., and try to rectify the defects of the institute? ఈ సంస్థను వెంకటరావుగారు మంచి ఉద్దేశ్యంతో స్థాపించి వేశారు. దీనిని సర్వనాశనం చేస్తున్నారు. ఎవరయితే ఈ సంస్థలో రాజకీయాలు చొప్పిస్తున్నారో వారిని స్యాక్‌చేసి – అక్కడ 5 డైరెక్టరు పోస్టులున్నాయి. వాటి గురించి పోట్లాడుకొంటున్నారు. దయచేసి దానిని రెక్టిఫై చేసి you come out with a proposal where we will also support it.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– ఈ ప్రశ్న గతంలో కూడా ఈ నేచరక్యూర్ హాస్పిటల్‌కు సంబంధించి జీరో అవర్‌లో లేవదీసినపుడు మంత్రిగారు ఎంక్వయిరీ వేసి చెబుతామని గతంలో చెప్పారు. ఈ నేచరక్యూర్ హాస్పిటల్‌కు గవర్నమెంట్ బడ్జెట్ ఎంత వుంది? ఇక్కడ సత్యనారాయణ అనే జూనియర్ ఆఫీసరును సెక్రటరీగా వేసినందున అయన చాలా మిస్‌యూజ్‌కు పాల్పడుతున్నారని గతంలో రెయిజ్ చేశాము. అయన మీద ఎటువంటి చర్య తీసుకొంటున్నారు. ఈ కారణంగా కొంతమంది సీనియర్స్ వెళ్ళిపోవడం జరుగుతోంది. ఆ జూనియర్ ఆఫీసర్‌కు ఎందుకు మద్దతు తెలియజేస్తున్నారో చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీమతి ఎన్. చక్రపాణిదేవి:– అధ్యక్షా, భారతదేశ ఆయుర్వేద వైద్యం ప్రపంచదేశాలలోనే ప్రాముఖ్యం కొందింది. మనదేశంలో ప్రభుత్వపరంగా ఆయుర్వేదిక్ సంస్థలకు నాడు, నేచరక్యూర్ సెంటర్స్‌కు గానీ సరైన గుర్తింపు కానీ కావలసిన వైద్యం చేయడం కానీ జరగడంలేదు. కొంతమంది ముందుకు వచ్చి వీటిని నిర్వహించుతామని అన్నప్పుడు వారికి ప్రభుత్వం చేయూతనిస్తే బాగుంటుంది. ఇది ఎన్.బి.కె.గారి క్వొంలో అభివృద్ధిలో వుంది. ప్రస్తుతం ఇందులో జరుగుతున్న అవకతవకలను నివారించడానికి ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకొంటుంది? ప్రభుత్వపరంగా ఎటువంటి సోత్సాహం ఇస్తున్నారు.

డా. ఎన్. జనార్ధనరెడ్డి:– అధ్యక్షా, ఇక్కడి ఎం ఎల్-ఏలకు గానీ ఎం.పీలకు గానీ నిమ్స్‌లో మాదిరిగా చార్జీలు రీఇంబర్స్ కాకుండా క్రెడిట్ ఇవ్వాలని చెబుతున్నారు. ఈ విషయం పరిశీలించి చర్యలు తీసుకోవడం జరుగుతుంది. అక్కడ ఏవిధమయిన కోలీటిక్స్ జరిగినట్లుగా మొదటినుంచి రాలేదు. ఇన్‌పేషెంట్స్‌కు భోజనంతో సహా జనరల్ వార్డులో అయితే నెలకు రు. 100లు అవుతుంది. కాటేజ్ అయితే నెలకు రు. 3 వేల నుండి 5 వేల వరకు అవుతుంది. కాపున సభ్యులు వేరే విధంగా వసతులు వున్నాయా అని రవీంద్రారెడ్డిగారు అడిగారు. ఉన్నాయి. ఎవరయినా చేరవచ్చు. కావాలంటే వారిని పెంట తీసుకొని వెళ్ళి హాస్పిటల్‌లో చేర్పిస్తాము. This is the question pertaining to collection of fee 9.20 – పరిశీలించి తగిన విధంగా చర్యలు తీసుకుంటాము. ఉ.

యువశక్తి పథకం అమలు

52–

*7996–శ్రీ చింతల రామచంద్రారెడ్డి (వాయల్పాడు), శ్రీమతి కొమ్మారెడ్డి జ్యోతి దేవి (మెదక్‌పల్లి):– పి.ఎం.ఇ.వై., క్రీడల కార్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) వర్తమాన ఆర్థిక సంవత్సరంలో ముఖ్యమంత్రి యువశక్తి పథకాన్ని అమలు చేయడానికి 200 కోట్ల రూపాయల వ్యయం కాగల ఒక కార్యవరణ ప్రణాళికను రూపొందించిన విషయం వాస్తవమేనా;

(ఇ) రాష్ట్రంలో, వర్తమాన సంవత్సరంలో 60,000 సి·ఎం·ఇ·వై· గ్రూపులను ఏర్పాటు చేయాలని నిర్ణయించారా;

(ఇ) వర్తమాన సంవత్సరంలో గ్రామీణ ప్రాంతాలలోని 14,600 గ్రూపులకు, పట్టణ ప్రాంతాలలోని 5,400 గ్రూపులకు · సి·ఎం·ఇ·వై· ద్వారా ఆర్థిక సహాయాన్ని అందించాలను ప్రతిపాదన వున్న విషయం వాస్తవమేనా;

(ఈ) రాష్ట్రంలో యువతకు ప్రత్యేకంగా ఒక బ్యాంకును నెలకొల్పాలను ప్రతిపాదన ఏదైనా కలదా?

యువశక్తి, క్రీడల శాఖామంత్రి (శ్రీ ఎస్· చంద్రమోహన్‌రెడ్డి):– (ఆ) అవునండి

యువజన సేవలశాఖనుండి రూ· 100 కోట్లు డి·ఆర్·డి·ఎ· ఎస్·జె·ఎస్·ఆర్·వై/ఎస్·సి/ఎస్·టి·/బి·సి·/మహిళ అల్పసంఖ్యాక వర్గాల ఆర్థిక సంస్థల వంటి ఆర్థికసహాయ ఏజెన్సీలనుండి టైఅప్ ఏర్పాటు క్రింద రూ· 100 కోట్లు మొత్తాలను మంజూరు చేయడమయింది·

(ఆ) అవునండీ·

(ఇ) అవునండీ·

(ఈ) అవునండీ·

శ్రీమతి కొమ్మారెడ్డి జ్యోతిదేవి:– అధ్యక్షా, రు· 100·00 కోట్లు యూత్ సర్వీసెస్ డిపార్ట్‌మెంట్ నుండి, రు· 100·00 కోట్లు ఎస్·సి·ఫైనాన్స్ కార్పొరేషన్, ఎస్·టి· ఫైనాన్స్ కార్పొరేషన్, బి·సి· ఫైనాన్స్ కార్పొరేషన్, మైనారిటీ/మహిళా ఫైనాన్స్ కార్పొరేషన్ల నుండి – మొత్తం రు· 200·00 కోట్లు యువ శక్తి స్కీమ్ నుండి మంజూరు చేసామని మంత్రిగారు చెప్పడం జరిగింది· ఈ ఫైనాన్షియల్ ఇయర్‌లో 60,000 యువశక్తి గ్రూపులను ఏర్పాటు చేసి 14,600 గ్రూపులకు రూరల్ ఏరియాలలోను 5,400 గ్రూపులకు అర్బన్ ఏరియాలలోను యువశక్తి పథకం ద్వారా సహాయం అందిస్తామని మంత్రిగారు జవాబు చెప్పడం జరిగింది· కరెంట్ ఫైనాన్షియల్ ఇయర్ మార్చి 31కి అయిపోతుంది కాని ఇంతవరకు యువశక్తి స్కీమ్ నుండి కాని, సి·ఎం·ఇ·వై స్కీమునుండి కాని ఏ ఏ గ్రూపులకు ఎంతెంత సహాయాన్ని అందించడం జరిగింది?

రూరల్ ఏరియాలలో 14,600 గ్రూపులకు, అర్బన్ ఏరియాలలో 5,400 గ్రూపులకు – మొత్తం 60,000 గ్రూపులను ఏర్పాటు చేసి వారికి ఆర్థిక సహాయం

చేస్తామని చెప్పారు- ఈ రెండూ కలిపితే 20,000 గృహాలు అవుతున్నాయి- ఇంకా మిగిలిన 40,000 గృహాల సంగతి ఏమిటి? కరీంనగర్ జిల్లాలోని నా నియోజక వర్గమ్మైన మెట్‌పల్లిలో యువతకిస్తా. పి-ఎం-ఇ-వై- ద్వారా ఎస్-సి-లకు కాని, ఎస్-టి-లకు కాని, బి-సి-లకు కాని ఎవరికైనా ఆర్థిక సహాయం చేసారా? ఇంతవరకు వారికి ఎటువంటి లాభం జరగలేదు; ఈ పథకం క్రింద- కరీంనగర్ జిల్లాలోని యువకులను, ఈ ప్రభుత్వం ఈ తెలుగుదేశం ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడంవల్ల నిరుద్యోగ యువత నిరాశానిస్పృహలతో వున్నారు- మేము ఎం-ఎల్-ఎ-గా- ఎలక్ట్ అయి 8 మాసాలు అయింది- మా నియోజక వర్గానికి ఇంతవరకు ఎటువంటి ఆర్థిక సహాయం అందలేదని గౌరవ ముఖ్యమంత్రిగారి దృష్టికి, సంబంధిత మంత్రుల దృష్టికి తీసుకురావడం జరిగింది- కేవలం ఎకవాలెడ్జ్‌మెంటే తప్ప 'ఇస్తాము, చేస్తాము, లేదండి, కాదండి' అనే జవాబు మాకు రాలేదు- ఎస్-సి-/ఎస్-టి-, బి-సి- వుమన్ వర్గాలలో ఎవరికీ ఎటువంటి ఆర్థిక సహాయం అందలేదు- గౌరవ ముఖ్యమంత్రిగారి వేస్తారు జిల్లాకు సి-ఎం-ఇ-వై- పథకం క్రింద ఎన్ని నిధులు కందుతున్నాయి? ముఖ్యమంత్రిగారి నియోజకవర్గమ్మైన కుప్పంకు ఎన్ని ఇచ్చారు, కరీంనగర్ జిల్లాలో నా నియోజక వర్గానికి ఎన్ని నిధులను ఇచ్చారు అనేది చెప్పమనండి- ఇది చాలా అన్యాయం- మెట్‌పల్లి నియోజక వర్గం చాలా నిర్లక్ష్యం చేయబడింది-

శ్రీ ఎన్- చంద్రమోహన్‌రెడ్డి:– సర్, 1998–99 ఆర్థిక సంవత్సరంలో 20,000 గృహాలకు ఆర్థిక సహాయం అందజేయాలమకున్నది వాస్తవం- ఇప్పటివరకు 49,469 గృహాలను ఫార్వర్డ్ చేసాము- వాటిలో 43,350 గృహాలకు జియోటాగింగ్ కూడా ఇచ్చాము- ఇప్పటివరకు అన్ని జిల్లాలలో కలిపి 11,549 గృహాలకు శాంక్షన్ ఇవ్వడం జరిగింది- మిగతా వాటిలో 20,000 గృహాల వరకు బ్యాలెన్స్ ఈ ఫిబ్రవరి మాసాంతంలోపల శాంక్షన్ చేయడం జరుగుతుంది- మార్చి వెలాఖరులోపల 20,000 గృహాలను గ్రౌండ్ చేయడం జరుగుతుంది- దీనికి గాను రు- 200-00 కోట్లు భర్తవుతుంది- దీంట్లో డి-ఆర్-డి-ఎ- ఐ-ఆర్-డి-పి- పద్ధతి రూపంలో -రు- 15-00– కోట్లు ఈ– ప్రోగ్రామ్‌లో ఇవ్వడం జరుగుతుంది- ఎస్-జె-ఎస్-ఆర్-వై- పథకం మండి అర్బన్ ఏరియాలలో రు- 8-00 కోట్లు వాడుకుంటున్నాము- రు- 40-00 కోట్లు సి-ఎం-ఇ-వై- సభ్యుల గ్రూప్ సేవింగ్స్ మండి వస్తుంది- మిగతా రు- 137-00 కోట్లు రాష్ట్ర ప్రభుత్వ నిధుల నుండి ఖర్చు పెడుతున్నాము- మొత్తం మీద రు- 200-00 కోట్ల నిధులతో ఈ ప్రోగ్రామ్‌ను ఇంప్లిమెంట్ చేస్తున్నాము; - ఇప్పటివరకు జిల్లాలో మొత్తం రు- 200-00 కోట్ల నిధులను సమకూర్చడం జరిగింది- బి-సి- కార్పొరేషన్ రు- 10-00 కోట్లు సమకూర్చ వలసి అవసరం వుంది-

శ్రీమతి కొమ్మిరెడ్డి రత్నాకర్ దేవి:– సర్, నాకు జవాబు రాలేదు-

శ్రీ ఆర్- వద్దిరాజేశ్వర్ రెడ్డి:– సర్, క్వశ్చన్ అవర్‌లో సుదీర్ఘ స్పీచ్ తరువాత మాకు అవకాశం వస్తుంది- It is not only a new scheme but also an

unique one. ఇంకా సంపూర్ణమైన అవగాహన రావడానికి క్వెశ్చనింగ్ ఇస్తున్నామని చెప్పారు. దానిమీద ఎంత ఖర్చు పెట్టారు, ఎంతమందికి ట్రైనింగ్ ఇచ్చారు? దీనిమీద వయబిలిటీ గురించి ఇన్ డెప్త్ స్టడీ చేయించారా, ఎటువంటి స్టడీ చేసారు?

లాస్ట్ ఇయర్ మనకు కొన్ని ఇబ్బందులు వచ్చాయి. మనం పత్రికలతో కూడా చూసాము. కొన్ని చోట్ల మిస్-యూజ్ అయ్యాయని కొన్ని చోట్ల ఒక స్కీమ్ చెప్పి ఇంకొక స్కీమ్ తీసుకున్నారని, తరువాత అసలు స్కీమే లేకుండా పోయిందని విన్నాం. మీరు ఏదైనా సర్వే చేయించి యాక్షన్ ఇనీషియేట్ చేసారా? లాస్ట్ ఇయర్ గ్రౌండ్ చేసిన స్కీములు ఎన్ని, ఈనాటికి వున్న స్కీములు ఎన్ని? రికవరీ ప్రతిపాదిస్తున్నారా?

ఈ సంవత్సరం 49,000 గ్రూపులకు సహాయం అందజేస్తున్నామని అన్నారు. గ్రూపుకు 5 నుండి 15 మంది సభ్యులుంటారని అన్నారు. ఎంతమంది యువకులకు ప్రయోజనం కలుగుతుంది? లాస్ట్ ఇయర్ వచ్చిన ఇబ్బందులను ఈ సంవత్సరం అధిగమించడానికి మరింత పగడ్బందీగా ఈ పథకాన్ని అమలు చేయడానికి కొత్తగా నిర్ణయాలు తీసుకుంటున్నారా?

శ్రీ ఎస్. వంగ్రామోహన్‌రెడ్డి:– గౌరవ సభ్యులు చెప్పినట్లుగా ఈ రోజు ఈ పథకం అత్యంత పటిష్టంగా అమలుపరచడం కోసం ఈ సంవత్సరం ఫార్మ్ అయిన అన్ని గ్రూపులకు కూడా మనం శిక్షణనిస్తున్నాము. డీఆర్డీఎస్-ఎస్-ఐ-టీ, ఎ-పి-ఐ-డి-సి-ఐ- సంస్థల ద్వారా 43,350 గ్రూపులకు ట్రైనింగ్ పూర్తి చేయడం జరిగింది. దీనికోసం ఎప్పుడూ లేని విధంగా యువతకు స్వయం ఉపాధిలో శిక్షణను ఇవ్వడం కోసం రు. 2,23,20,000/– ఖర్చు పెట్టడం జరిగింది. ఈ రోజు దాదాపు 20,000 గ్రూపులకు ఆర్థిక సహాయం అందజేస్తూ, ప్రతి గ్రూపులో 5 నుండి 10 మంది సభ్యులను పంచడం జరుగుతోంది. దాదాపు 1.50 లక్షల మందికి, ఈ ఆర్థిక సంవత్సరంలో బోనస్‌గా 20,000 గ్రూపులను గ్రౌండ్ చేసినట్లయితే డైరక్ట్‌గా స్వయం ఉపాధి కల్పించే అవకాశం వుంటుంది. ఇన్‌డైరక్ట్‌గా వారు ఫార్మ్ చేసిన యూనిట్స్‌లో మళ్ళీ కొంతమందికి 70,000 నుంచి లక్ష మందికి స్వయం ఉపాధి కల్పించే అవకాశం వుంది. అటువంటి పథకం

9.30 ఉ. ఇది. 1996-97 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి 7005 గ్రూపులు గ్రౌండ్ చేసాము. కృతం సంవత్సరం 'మెప్మా' (నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫార్ ఇండస్ట్రియల్ ఎక్స్‌టెన్షన్ అండ్ ట్రైనింగ్) అనే సంస్థ ద్వారా ఎవాల్యూయేషన్ చేయించాము. మంచి రిపోర్ట్ ఇచ్చారు. 75 నుండి 80 శాతం సక్సెస్ రేట్ ఉందని అని సూచన వచ్చింది. "Highly innovative scheme with great employment potentiality" Success of the Programme is rated as excellent. More than 75% of the Surveyed units are found successful. Among the ground units it was observed that the industrial activity has attained cent percent success. Recommended for reduction of cadre strength 5 నుండి 10 అన్నారు. గతంలో 5 నుండి 15 మంది సభ్యులను

పెట్టాము. అది తగ్గించమని కోరారు. Women groups are functioning very successful, అని ఇచ్చారు. ఇది గ్రూప్ స్థాపకి. సక్సెస్‌ఫుల్‌గా జరుగుతోంది. ఇండివిడ్యుల్ లోన్‌కన్నా గ్రూప్‌లోనే బాగా ఉంది అని సీసెట్ రిపోర్ట్ ఇచ్చింది. అంతటితో ఈ ప్రభుత్వం ఊరుకోలేదు. ఈ సంవత్సరం ఈ ప్రభుత్వం గ్రౌండ్ లెవెల్‌లో బోటల్‌గా అన్ని గ్రూప్స్‌ని ఏ.పీ.ఐ.పీ.కి, ఏ.పీ.బీ.సీ.కి సర్వేకి ఎన్‌ట్రస్ట్ చేసాము. 7,005 గ్రూపులకుగాను 6,972 గ్రూపులు సర్వేచేసి ఇచ్చారు. అందులో 6,396 గ్రూపులు ఫంక్షన్ చేస్తున్నారు. 576 గ్రూపులు మాత్రం పార్షలీ మిస్‌యుటిలైజ్ అని ఇచ్చారు. ఇవి కేవలం 7000 గ్రూపుల్లో 8 శాతం మాత్రమే. రెండు సంవత్సరాల తరువాత 8 శాతం మిస్ యుటిలైజ్ అంటే అది చేయకుండా ఉండడంకోసం రెవెన్యూ రికవరీ యాక్ట్ క్రింద రెఫర్ చేసాము. ఈనాడు దాదాపు కొన్ని గ్రూపులకు సంబంధించి రికవరీ చేసాము. ఈ 576 కూడా సీజనల్ యూనిట్స్ అయినందున ముఖ్యంగా టెక్నికల్, మార్కెటింగ్, వర్కింగ్ క్యాపిటల్, రామెటీరియల్ ప్రాబ్లమ్స్‌వల్ల అలా జరిగిందని వారు రిపోర్ట్ ఇచ్చారు. వీటిని సెటిల్‌మెంట్ చేయడంకోసం డీల్డా కలెక్టర్లకు వెంటనే ఆదేశాలు జారీ చేసాము. ఇప్పటికి 33 గ్రూపులకు సంబంధించి క్రిమినల్ కేసులు పెట్టి అరెస్ట్ చేసాము. మహబూబ్‌నగర్‌లో 8 గ్రూపులను ఒకేసారి పట్టి అరెస్ట్ చేయించి డీల్డా కలెక్టర్‌గారు సెంట్ పర్సంట్ వసూలు చేసిన సందర్భాలు ఉన్నాయి. ఈ సి.యం.ఇ.వై. పథకాన్ని తప్పుతోవ పట్టించకూడదని ప్రభుత్వం సీరియస్‌గా ఉంది. ఈ పథకం గురించి ప్రొక్వెంట్‌గా మేము మానిటరింగ్ చేస్తున్నాము. గతంలో ఏ పథకం క్రింద ఇంతగా చేయలేదని కూడా చెబుతున్నాను. కొంత మంది సభ్యులు అనవసరంగా రాజకీయ లబ్ధికోసం ఏదేదో ఆరోపణలు చేశారు. టీర్ కవరీలో ఆరోపణలు చేశారు. నోటీసులు ఇవ్వకుండా వ్యక్తిగతంగా ఆరోపణలు చేశారు. ఈనాడు కడప డీల్డా కలెక్టర్ నుండి రిపోర్ట్‌ను తెప్పించాము. అన్నీ పద్ధతిలొక్కా వేసుకున్న తమ్ముళ్లకే ఇస్తున్నారని అన్నారు. మంత్రుల పేర్లు చెప్పి వసూలు చేస్తున్నారని అనాడు చెప్పారు. ఆరోపణలు చేశారు. అందుకే డీల్డా కలెక్టర్ నుండి రిపోర్ట్ తెప్పించాము. కలెక్టర్ నుండి రిపోర్ట్ తెప్పించాము. కలెక్టర్ రిపోర్ట్‌లో కొన్ని అంశాలు చదివి వినిపిస్తాను. "It is Submitted that the Selection Committee consisting of officials as well as Lead Bank District Managers had scrutinised all the proposals in detail. The Committee comprising/Senior District Officers like Project Director, DRDA, ED, SC Corporation etc., has participated in the selection process. There is no scope for any allegation as it was a big Committee of 14 Members eith cross-sectional representation. However, still if any specific case of doubtful selection is found to be made, the same will be again verified to ensure that the only eligible and deserving groups got selected to the maximum extent possible by taking necessary action and giving priority to un-covered villages, women groups, weaker sections groups and minorities." ఈ విధంగా

మొత్తం డిస్ట్రిక్ట్ టీమ్‌ని ప్రతి జిల్లాలో కలెక్టర్ స్పాన్సర్ చేశారు. 10 నుండి 15 మంది అధికారులు స్కూటినీని చేస్తున్నారు. మండలస్థాయిలో స్కూటినీని జరుగుతోంది. ఫైనల్‌గా ఐ.ఏ.ఎస్ అధికారి అయిన జిల్లా కలెక్టర్‌కి శాంక్షనింగ్ పవర్స్ ఇచ్చాము. మొత్తం డి.డి.ఆర్.సి. సమావేశంలో ఈ సి.ఎం.ఇ.వై. సబ్మిట్ చేస్తే పార్లమెంట్ సభ్యులు శాసనసభ్యులతో రెవ్యూ జరిపేందుకు అవకాశం ఇచ్చాము. డిస్ట్రిక్ట్ కన్సల్టేటివ్ కమిటీలో మూడు మాసాలకొకసారి ఈ సి.ఎం.ఇ.వై. గురించి పార్లమెంట్ సభ్యులు, శాసనసభ్యులతో సమావేశాలు ఏర్పాటు చేయమని చెప్పాము. ఈ విధంగా ఎక్కడా మిస్‌యూజ్ జరగరాదని ఇలా చేసాము. ఇక్కడ కొంత మంది తెలుగుదేశం తమ్ముళ్లకే ఇచ్చారు, తెలుగుదేశం పార్టీవారి పేర్ల సంఘాలకే ఇచ్చారని అన్నారు. మొత్తం లిస్ట్ తెప్పించాను. ఒక్కో జిల్లాలో ఎవరివరి పేర్లతో ఇచ్చిందీ చదువుతాను. ఉదాహరణకి శ్రీకాకుళం జిల్లాలో మూసినట్లయితే అంబేద్కర్ ఎస్.సి. వెల్ఫేర్ అసోసియేషన్స్ 3, బాబూజీ యువజన సేవా సంఘాలు 2, బారతీగారు యువజన సంఘాలు రండి, గాంధీ యూత్ అసోసియేషన్స్ రెండు, నేతాజీ మహిళా యూత్ అసోసియేషన్స్ మూడు, రాజీవ్ యువజన సంఘాలు రెండు, శ్రీపార్వతి ఎక్స్‌టెన్షన్ సొసైటీలు మూడు, శ్రీ నేతాజీ యువజన సంఘం ఒకటి, తారకరామ యువజన సంఘం ఉన్నాయి. అన్నింటిని మెరిట్ మీద సెలెక్ట్ చేస్తున్నాము తప్ప పేర్ల మీద సెలెక్ట్ చేయడం లేదు. సోనియాగాంధీ పేరు మీద ఉన్న అసోసియేషన్‌ని సెలెక్ట్ చేసాము. రాజీవ్‌గాంధీ పేరుతో ఉన్న అసోసియేషన్‌ని సెలెక్ట్ చేసాము. ఆఖరుకి ఇందిరాగాంధీ పేరు నుండి ప్రియాంక పేరుతో ఉన్న అసోసియేషన్‌ని కూడా సెలెక్ట్ చేసాము. ఈనాడు నేను వారి లీడర్‌ని, వారి నాయకుణ్ణి ఫ్యాక్షనిస్ట్‌అని అన్నాననే ఉద్దేశ్యంతో అది ఓర్చుకోలేక...

(అంతరాయం)

వారి పార్టీలో కొంత మంది సీనియర్ మాజీ మంత్రులే వారి నాయకుణ్ణి ఫ్యాక్షనిస్ట్‌అని అన్నారు. డి.ఎల్. రవీంద్రారెడ్డిగారు జీరో అవర్‌లో నోటీస్ ఇవ్వకుండా ఆరోపణలు చేశారు. మంత్రులు రు. 10,000/– చొప్పున వసూలు చేస్తున్నారని అన్నారు. నేను ఒక్కటే తెలియచేస్తున్నాను. ఇక్కడ, సి.పి.ఐ. సి.పి.ఐ.(యం), బి.జె.పి. మజ్లీస్, ఎన్.టి.ఆర్, తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులంతా ఉన్నారు. ఏ జిల్లాలో అయినా ఈ సి.యం.ఇ.వై. పథకం క్రింద సెలెక్షన్ విషయంలో మంత్రులు డబ్బులు తీసుకున్నారనిగాని, డబ్బులు తీసుకుంటేనే శాంక్షన్ చేస్తారని ఎవరినయినా చెప్పమనండి. ఈ పథకంలో ఎక్కడా అవకతవకలు లేవు. చిన్న అవకతవకలు ఉంటే ఇద్దరు, ముగ్గురు జిల్లా అధికారులను సస్పెండ్ కూడా చేశాము. ఈ అవకతవకల్లో అనేక మంది అధికారులను రిపాట్రియేట్ చేశాము. ఈనాడు ఎక్కడా లోపాలు జరగరాదనే ఉద్దేశ్యంతో జిల్లా కలెక్టర్లకే శాంక్షనింగ్ పవర్స్ ఇచ్చాము. ఇవన్నీ తెలుసు. కేవలం వారి నాయకుణ్ణి వారి బాస్‌ని అంటే డి.ఎల్. రవీంద్రారెడ్డిగారు రెవెన్యూ మినిస్టర్ కావడానికి ఎవరయితే కారకుడో అయనను ఫ్యాక్షనిస్ట్ అని అన్నాననీ ఈ రోజు కడప జిల్లాలో తెలుగు తమ్ముళ్లకు ఈ పథకాన్ని ఇచ్చి మంత్రులు డబ్బులు తీసుకుని చేశారని ఆరోపిస్తున్నారు. అన్ని పార్టీల గౌరవశాసనసభ్యులందరికి తెలుసు. ఎక్కడయినా ఏదయినా అయి ఉంటే

చెప్పమనండి. ఎక్కడయినా స్పెసిఫిక్‌గా డబ్బులు వసూలు చేసినట్లు ఉంటే చెప్పమనండి. అటువంటి వారిపై ఎటువంటి చర్యలయినా గైకొనడానికి మేము సిద్ధంగా ఉన్నాము.

డా. డి.ఎల్. రవీంద్రారెడ్డి:– చంద్రమోహనరెడ్డిగారు తన తప్పులను, అవినీతిని కప్పిపుచ్చుకోవడానికి హాస్యాలను ప్రక్కన పెడుతున్నారు. పాపం అయనకు నా రాజకీయ చరిత్ర తెలియదేమో? నేను 1978లో ఇండిపెండెంట్‌గా ఎవరి దయాదాక్షిణ్యాల మీద కాకుండా గెలిచాను. వారెవరయినా దయాదాక్షిణ్యాలమీద గెలిచి ఆ మంత్రిపదవి...

(అంతరాయం)

నువ్వేమీ ఇవ్వలేదు. నీ బ్రతుకేదో నాకు తెలుసు.

మిస్టర్ స్పీకర్:– డి.ఎల్. రవీంద్రారెడ్డిగారూ, మీరు ఛైర్‌ని సంబోధించి మాట్లాడండి.

డా. డి.ఎల్. రవీంద్రారెడ్డి:– నేను జీరో అవర్‌లో స్పెసిఫిక్‌గా ఒక అలిగేషన్ చేసాను. వారికి ధైర్యం లేక ఆ రోజు జవాబు చెప్పలేక ఈ శాసనసభ ప్రాంగణంలో ప్రెస్ కాన్ఫరెన్స్ పెట్టుకొని చెప్పడం జరిగింది. Today also, I am reiterating my allegations.

9.40 మ.

Mr. Speaker:- Allegations cannot be made without giving notice.

డా. డి.ఎల్. రవీంద్రారెడ్డి:– అధ్యక్షా, ఇది నేను చెప్పిన మాట కాదు. జీరో అవర్‌లో చెప్పడం జరిగింది. ఆయన (మంత్రి) శాఖకు చెందిన రామాంజనేయరెడ్డి అనే అధికారి మంత్రిగారి పేరు చెప్పుకొని ఒక్కో యూనిట్‌కి గాను పది వేల రూపాయల చొప్పున వసూలు చేస్తున్నారు. అది మంత్రిగార్కి ఇచ్చారో లేదో అన్నది విచారణ జేయించండని చెప్పడం జరిగింది. తన అవినీతిని కప్పిపుచ్చుకొనేందుకు ఆయన (అధికారి) అవిధంగా చెప్పాడేమోనని చెప్పాను. మా నాయకుడు ఫ్యాక్షనిస్టనని ఏదో వేరు అంటున్నారు.

మిస్టర్ స్పీకర్:– ఇప్పుడు అనలేదు.

డా. డి.ఎల్. రవీంద్రారెడ్డి:– అధ్యక్షా, Probably, Chandra Mohan Reddy may not know that I won as an Independent in the year 1978. I was not affiliated to any political party in 1978. చంద్రమోహన్ రెడ్డిగారు వెట్టిపేరు చెప్పుకొని కాయలమ్ముకొని బ్రతికే వ్యక్తి. ఆయనేమిటి మా నాయకుడిపై కామెంట్ చేసేదని అడుగుతున్నాను. That is absurd.

మీ దగ్గర ప్రభుత్వం ఉంది. అయినే కనుక ఫ్యాక్షనిస్ట్ అయితే మీరు యింక్వయిరీ చేయండి. హోం శాఖమంత్రి ఉన్నారు. కేసులు అనల్మెట్ చేయండి. దమ్ము, ధైర్యం ఉంటే ఈ శాసనసభలో చర్చకు పెట్టండని తెలియజేస్తున్నాను. మేము డిస్కస్ చేయడానికి సిద్ధంగా ఉన్నాము. ఈ రోజే చర్చకు పెట్టండి. వారి నాయకుడి అస్త్రాలు వివరాలను ఆధారాలతో, లెక్కలతో సహా ఇస్తే వారి నాయకుణ్ణి వ్లీడ్ చేయాలన్న ఉద్దేశ్యంతో ఇతను (మంత్రి) ఈ రోజు ఇట్లా మాట్లాడుతున్నాడు. చంద్రబాబునాయుడు అస్త్రాల గురించి...

(మైక్ కట్ చేయడం జరిగింది)

Mr. Speaker:- Come to the point. In what way that is concerned. You are a senior Legislator. I am sorry.

(Interruptions)

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- వారు మాట్లాడుతూ ఇందిరాగాంధీ నుంచి ప్రియాంకా గాంధీ వరకు చెప్పారు.

(అంతరాయం)

Mr. Speaker:- I think you are not following the proceedings.

డా. డి.ఎల్. రవీంద్రారెడ్డి:- ఈ పథకం పేరు గొప్ప ఊరు దిబ్బలాగా ఉంది. యూకే సర్వీసెస్ నుండి వంద కోట్ల రూపాయలు మిగతా వంద కోట్ల రూపాయలు by way of tied up arrangements from financial agencies. ఇవన్నీ ఫైనాన్స్ కార్పొరేషన్ నుంచి తీసుకొన్న వంద కోట్లు, మరో వంద కోట్లు ప్లాన్‌లో పెట్టి వారేదో గ్నాలు చెప్పుకొంటున్నారు. ఇవన్నీ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా డబ్బులు. డి.ఆర్.డి.ఎ. ఎస్.జె.ఎస్.ఆర్.వై., ఎస్.సి కార్పొరేషన్స్‌కి గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఇచ్చినవి. రయచేసి మంత్రిగారు వారిపై వచ్చిన ఆరోపణలకు స్పందించి సి.బి.ఐ. వే విచారణకి ఒప్పుకొంటారా? చంద్రబాబునాయుడు అస్త్రాలు విషయమై ఈ సభలో చర్చ పెడదాము.

(అంతరాయం)

Mr. Speaker:- I am sorry. Confine to the question.

డా॰ డి॰ఎల్॰ రవీంద్రారెడ్డి:– మేము స్పెసిఫిక్‌గా అలగేషన్ చేశాము॰ మంత్రిగారు స్పెసిఫిక్‌గా సి॰బి॰ఐ॰ చే యింక్వయిరీ చేయించాలి॰ ఆయన ఫ్యాక్షనిస్ట్ అని మా నాయకుడ్ని అన్నాడు॰ ప్రభుత్వం మీ చేతుల్లో ఉంది॰ దీని విషయమ్మై కూడా చర్చకు పెట్టండి॰ చంద్రబాబునాయుడు అస్థుల విషయమ్మై కూడా చర్చకు అనుమతి ఇవ్వండి॰

శ్రీ ఎస్॰ చంద్రమోహన్‌రెడ్డి:– అధ్యక్షా, రవీంద్రారెడ్డిగార్కి కడప జిల్లాలో ఉన్న అసోసియేషన్స్ గురించి చెపుతాను॰ ఇందిరాగాంధీ యువశక్తి సంఘాలు మూడు, గాంధీ యువజన సంఘాలు 3, నెహ్రూ యువజన సంఘాలు 7, రాజీవ్ యువజన సంఘం ఒకటి, ప్రియాంక యువజన సంఘాలు 2, నేతాజీ యువజన సంఘాలు 6, బాపూజీ సంఘాలు 3, అంబేద్కర్ సంఘాలు 10కి సాంక్షన్ ఇవ్వడం జరిగింది॰ రెండొందల కోట్ల రూపాయల ఈ ప్రోగ్రాంలో 40 కోట్ల రూపాయలు గ్రూప్ సేవింగ్స్, 15 కోట్ల రూపాయలు ఐ॰ఆర్॰డి॰పి సబ్సిడీ క్రింద మేము వాడుతున్నాము॰ ఎస్॰జేఎస్॰ఆర్వై॰ క్రింద 8 కోట్ల రూపాయలు వాడుతున్నాము॰ 23 కోట్ల రూపాయలు గవర్నమెంట్ ఆఫ్ ఇండియా గ్రూప్ లోన్ పరిధిలో వాడుతున్నాము॰ మిగతా 137 కోట్ల రూపాయలు ప్రభుత్వ ఖజానా నుండి ఖర్చు చేస్తున్నాము॰ మ్యునారిటీ కార్పొరేషన్‌కి ఇచ్చిన మార్జిను మన మా డబ్బు, టి॰సి॰ కార్పొరేషన్‌కి 10 కోట్ల రూపాయలు మేము విడుదల చేస్తున్నాము॰ ఎస్॰సి॰ ఎస్॰టి॰ ఉమెన్స్ ఫైనాన్స్ కార్పొరేషన్స్‌కి కూడా మేము ఇస్తున్నాము॰ ఇన్‌స్టిట్యూషనల్ ఫైనాన్స్ అప్కాబ్ ద్వారా 20 కోట్ల రూపాయలు, గ్రూప్‌కి 10 వేల చొప్పున మేము అపెక్స్ బ్యాంకులో డిపాజిట్ చేసి ఇన్ బ్లాక్ ఆ 20 కోట్ల రూపాయలు గ్రూప్ సభ్యులకు లోన్స్‌గా ఇస్తున్నాము॰ రెండు వందల కోట్ల రూపాయల్లో 137 కోట్ల రూపాయలు మావి, 23 కోట్ల రూపాయలు గవర్నమెంట్ ఆఫ్ ఇండియావి॰ భారత ప్రభుత్వం గవర్నమెంట్ ఆఫ్ ఇండియా॰ బడ్జెట్‌లో యూత్ సర్వీసెస్‌కి అలకేట్ చేసింది 97 కోట్ల రూపాయలు॰ ఆంధ్రరాష్ట్ర ప్రభుత్వం యువజన సర్వీసుల కోసం 121 కోట్ల రూపాయలు కేటాయించింది॰ ఈ రోజు దేశంలో యూత్ సర్వీసెస్ కోసం, యూత్ వెల్ఫేర్ కోసం స్కీమ్స్ అమలు చేయడానికి 120 కోట్ల రూపాయలు కేటాయించింది॰ ఇంత సొమ్ము ఏ ప్రభుత్వాలు కేటాయించలేదని తెలియజేస్తున్నాను॰ ప్రాజక్ట్ డైరెక్టర్, డి॰ఆర్॰డి॰ఎ॰ కి 15 కోట్ల రూపాయలు పంపించాము॰ ఎస్॰కె॰ఎస్॰ ఆర్॰వై॰కి 8 కోట్ల రూపాయలు, ఎస్॰సి॰ కార్పొరేషన్‌కి 8 కోట్లు, ఎస్॰టి॰ కార్పొరేషన్‌కి 2 కోట్ల రూపాయలు, బి॰సి॰ కార్పొరేషన్‌కి 10 కోట్ల రూపాయలు, మ్యునారిటీస్ కార్పొరేషన్‌కి కోటి, 40 లక్షల రూపాయలు, ఉమెన్స్ఫైనాన్స్ కార్పొరేషన్‌కి కోటి 88 లక్షల రూపాయలు గ్రూప్ సేవింగ్స్‌కి 40 కోట్ల రూపాయలు అప్‌కాబ్‌కి 20 కోట్ల రూపాయలు, యూత్ సర్వీసెస్ నుంచి 95 కోట్ల రూపాయలు ఈ రోజు జిల్లాలో పెట్టాము॰ ఇంకా విడుదల చేయబోతున్నాము॰ మొత్తం ఈ పథకం అమలు చేయడానికి గాను రూ॰ 201॰28 లక్షలు ఖర్చు చేశాము॰ వీరి గురించి కొన్ని విషయాలు గుర్తుకి వస్తున్నాయి॰ అసెంబ్లీకి నేను మొదటిసారిగా ఎన్నికైనాను॰ నిద్ర లేచి అసెంబ్లీకి వస్తే ఏవైనా కొత్త విషయాలు తెలుసుకోవాలని నేను అనుకొంటే ప్రతి పథకానికి వీరుపెట్టే పథకం అనే, పథకాలకు సంబంధించిన డబ్బు తిన్నారనే రోజు వీరు మాట్లాడుతుంటారు॰

ఇది ఎట్లా ఉందంటే – ఒక పెద్దాయన ధర్మరాజుని పిలిచి ఒక చెడ్డవాడు ఉంటే అతనిని తీసుకురమ్మని చెప్పాడు. ధర్మరాజు దేశం మొత్తం తిరిగి ఒక్క చెడ్డవారు లభించలేదని ఆ పెద్దాయనకి తెలిపాడు. ఆ పెద్దాయనే దుర్యోధనుడ్ని పిలిచి ఒక చెడ్డవాడిని తీసుకురమ్మన్నాడు. దుర్యోధనుడు దేశంలో మొత్తం చెడ్డవారే ఉన్నారని అన్నాడు. దుర్యోధనుడికి ఏ విధంగా చెడుబుద్ధి ఉండి అందరూ ఎట్లా చెడ్డవారుగా కనిపించారో అదే విధంగా కాంగ్రెస్ వారికే దేశం మొత్తం తిరిగినా ఒక మంచి వాడు కనిపించడు. ఆంధ్రరాష్ట్రం చేపడుతున్న కార్యక్రమాలను దేశం లోనూ, విదేశాలలోనూ ప్రశంసించ బడుతున్నాయి.

శ్రీ ఎస్. వెంకటవీరయ్య (వేలేరు):– అధ్యక్షా, 1997–98వ సంవత్సరానికి 150 కోట్ల రూపాయలు ఈ పథకానికి ఖర్చు చేస్తామని చెప్పారు. ఎంత కేటాయించారు? గత సంవత్సరం 22 జిల్లాలో 1095 మండలాలలో 23,600 గ్రూప్స్ ఏర్పాటు చేశారు. ఇప్పటి వరకు 7 వేల గ్రూప్స్‌కి మాత్రమే ఫైనాన్షియల్ కిక్కరెన్స్ ఇవ్వడం జరిగింది. మిగతా గ్రూప్స్‌కి ఎప్పటిలోపు మంజూరు చేస్తారు. గత సంవత్సరం మంజూరైన గ్రూప్స్ సంగతేమిటి? గత సంవత్సరం ప్రకటించిన 150 కోట్ల రూపాయలలో వివిధ ఫైనాన్స్ కార్పొరేషన్స్ క్రింద ఎంత ఇచ్చారు? రాష్ట్ర ప్రభుత్వం యువజన శాఖ నుండి ఎంత కేటాయించింది? జిల్లాలలో ఎం.ఎల్.ఎ.లను డి.డి.ఆర్.సి.లో డిస్కస్ చేయమని చెప్పారు. ఖమ్మం జిల్లాలో డిస్కషన్స్ ఇంత వరకు జరుగలేదు. జిల్లా కలెక్టరు గ్రూప్ డిస్కషన్ చేయడానికి వెంటనే మీరు డైరెక్షన్స్ ఇస్తారా? వెయ్యి, పన్నెండు వందల గ్రూప్స్ అవకతవకలకు పాల్పడినట్లు తెలిసింది. వీటి విషయంలో ఏమి చర్యలు తీసుకొంటున్నారు. ఖమ్మంజిల్లాలో చిత్తగుర్తి అనే గ్రామంలో 5 గ్రూప్స్ మంజూరుకాయినాయి. ఆ 5 గ్రూప్స్ ఒకే వ్యక్తి తీసుకోవడం జరిగింది. ఇంతవరకు చర్యలు గ్రహించలేదు. మీరేమి చర్యలు తీసుకొంటున్నారు. 1997–98లో ఏర్పాటు చేసిన గ్రూప్స్‌కి ఎప్పటిలోపు కిక్కరెన్స్ ఇస్తారు? సమాధానం చెప్పాల్సినదిగా కోరుతున్నాను.

శ్రీ కె. రామకృష్ణ (అనంతపూర్):– అధ్యక్షా, ఈ పథకానికి చాలా పబ్లిసిటీ ఇచ్చారు మాకు బాధ లేదు. గత సంవత్సరం చేసిన గ్రూప్స్ కాక, ఇప్పుడు కూడా అదనంగా గ్రూప్స్ చేయాలని అనుకొంటున్నారు. సంతోషం. వారి యాక్టివిటీ గురించి మీరేమైనా రెవ్యూ చేశారా అంటే బ్రహ్మాండమైన రిపోర్ట్ ఇచ్చారని చెపుతున్నారు. అది వాస్తవం కాదు. ఎం.ఎల్.ఎ. లందరూ ఏ ఏ సియోజక వర్గాలలో ఏ ఏ యూనిట్స్ చేశారు. వారు చేస్తున్న యాక్టివిటీల గురించి ఈ సమావేశాల్లో మొత్తం సమాచారం ఇస్తారా? మహిళా బ్యాంకు, యూత్‌కి గాను మరో బ్యాంకు ఏర్పాటు చేస్తామని అన్నారు. వీటి విషయమై ప్రభుత్వం తీసుకొన్న చర్యలు ఏమిటి? ఎప్పటిలోపు యూత్ బ్యాంక్ ఏర్పాటు చేస్తారు? సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

9-50 ఉ. డి. వాగేందర్ (అసిఫ్‌నగర్):– అధ్యక్షా, మంత్రిగారు సి.ఎం.ఇ.వై. గురించి చాలా చక్కగా చెప్పారు. నేను తమరి ద్వారా వారిని అడుగుతున్నది ఏమంటే ఇతర జిల్లాలగురించి, నెల్లూరు జిల్లా గురించి వారు మీ ముందు పెట్టారు. అయితే హైదరాబాదు సిటీలో ఎన్ని గ్రూప్స్‌కు మీరు సెలక్ట్ చేశారు? ఈ సి.ఎం.ఇ.వై. పథకం గూర్చి ఎన్ని గ్రూప్స్‌ను గుర్తించారు? ఎంతమందికి యివ్వడం జరిగింది? అందులో ఎన్ని జెన్యుయిన్ అని తేలింది? మరి జెన్యుయిన్‌గా వుంటే ఎందుకు యివ్వలేదో తెలుపవలసిందిగా కోరుతున్నాను. అధ్యక్షా, మీరు యిచ్చిన ప్రశ్నలో ఇలా వుంది. నేను కాంట్రవర్సీకి పోవడం లేదు. పద్ధతికి సంబంధించిన విషయాలనే చెపుతున్నాను. మీరు ఆరోపణలు వచ్చినప్పుడు వాటిని సమర్థవంతంగా ఎదుర్కొని వాటిలో నిజాలు లేకపోతే నిజం కాదని చెప్పాలి. అలాకాకుండా కాంట్రవర్సీగా తీసుకుని మాట్లాడటం పద్ధతికాదు. మంత్రిగారు రాజీవ్‌గాంధీ, ప్రియాంకగాంధీ తదితర వాయకుల పేరుమీద చెపుతున్నారు. వారు దేశం గురించి త్యాగాలు చేశారు. అవునండీ ఇంచక వారు మెంక్షన్ చేశారు. రాజీవ్‌గాంధీ, ఇందిరాగాంధీ తమ ప్రాణాలనే త్యాగం చేశారు. మరి మీరు ఏమి సేవ చేశారు? మీ చంద్రబాబునాయుడు ఏమి సేవచేశారు? ఈ దేశానికి ఏమి చేశారో చెప్పండి?

(అంతరాయం)

నేను కాంట్రవర్సీలోకి పోను. జంటనగరాలలో సి.ఎం.ఇ.వై. క్రింద ఎంతమంది పేద ప్రజలకు డబ్బు అప్పు యివ్వడం జరిగింది? పేద ప్రజలు అప్పు తీసుకుని బిజినెస్ చేసుకోవాలన్న ఉద్దేశ్యంతో 3, 4 నెలల క్రితం వడ్డీలకు వేరే చోట్ల నుంచి తెచ్చుకునే జీవనోపాధిని మొదలు పెట్టారు. అయితే ఇంతవరకు ఈ సి.ఎం.ఇ.వై. లోన్స్ రాకపోవడంతో వారు వడ్డీలు కట్టుకోలేక యిబ్బందులు పడుతున్నారు. కనుక అలాంటి వారికి త్వరలో ఈ లోన్స్ యిప్పించాలని కోరుతున్నాను. సీటీలో ఈ పథకాన్ని ఎప్పుడు పెట్టబోతున్నారో తెలుపవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– అధ్యక్షా, నేను మీ ద్వారా మనవి చేసేది ఏమంటే యువజన సేవల శాఖ నుండి రూ. 100 కోట్లు డి.ఆర్.డి.ఏ., ఎస్.జె.ఎస్.ఆర్.వై.ఎస్.సి/ఎస్.జి./బి.సి./మహిళ/ ఆర్థిక, అల్ప సంఖ్యాక వర్గాల నుండి ఆర్థిక సహాయ ఏజెన్సీల నుండి బ్యాంక్ ఫైనాన్స్ క్రింద రు. 100 కోట్ల రూపాయల మొత్తాలను మంజూరు చేశామన్నారు. ఈ రాష్ట్రంలో 7 కోట్ల జనాభా వుంది. అందులో 18 సంవత్సరాల మంచి 35 సంవత్సరాల లోపు వారు 35 శాతం వున్నారు. దాదాపు రెండు కోట్ల 40 లక్షల యువకులు నిరుద్యోగులు వున్నారు. సుమారు 40 లక్షల మంది ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్చేంజ్‌లో రిజిస్ట్రేషన్ చేసుకుని వున్నారు. ఈ సి.ఎం.ఇ.వై.లో సుమారు లక్ష రూపాయలు యువకులకు యిస్తున్నారు. ఈ స్వయం ఉపాధి నిమిత్తం యిచ్చే దానిలో 50 వేల రూపాయలు సబ్సిడీగానూ, 20 వేల రూపాయలు మార్జిన్ మనీ యిస్తున్నారు. అలాగే సిటీలో 20 వేల గ్రూపులు చేయాలని అన్నారు. చాలా మంది యువకులు ఈ లోన్స్ కావాలని ముందుకు వస్తున్నారు. ఇక్కడ మంత్రిగారు ప్రియాంక గాంధీ, రాజీవ్‌గాంధీ, ఇందిరాగాంధీ పేర్లు చెప్పి ఆ గ్రూపులకు లోన్స్ యిచ్చినట్లుగా

చెప్పారు. అసలు అవన్నీ కూడా బోగస్ అని మా వుద్దేశం. వారు ఆ పేర్లతో గ్రూపులను ఏర్పాటు చేసినట్లుగా టేబుల్ మీద పెట్టారు. అసెంబ్లీలో అడిగితే చెప్పాలన్న వుద్దేశ్యంతో వారు చేసినట్లుగా తెలుస్తున్నది. వీరు చెప్పిన వారికి ఎవరికీ కూడా తోన్నీ యివ్వలేదు. అన్నీ బోగస్ గ్రూపులు. ఆ విషయం పేపర్లో కూడా వచ్చింది. మరి ఈ విషయమ్మీ ఎంతమంది మీద కేసులు పెట్టారు? యూనిట్‌కు 10 వేల రూపాయల వంతున వసూలు చేసి తోన్నీ శాంక్షన్ చేసినట్లుగా మాకు సమాచారం వుంది. మంత్రిగారికి ముడుపులు చెల్లిస్తేనే ఈ స్కీముకు శాంక్షను యిస్తున్నారు. మీకు చిత్తశుద్ధి వుంటే ఫ్రూవ్ చేయండి. మేము ఈ విషయాన్ని ఫ్రూవ్ చేస్తాము. మీరు కాదంటే సి-బి-ఐ ఎంక్వయిరీ వేయండి. మేము దేనికంటే దానికి సిద్ధంగా వున్నాము. మేముఫ్రూవ్ చేయలేక పోతే రాజీనామా చేస్తాము. నిజంగా ఈ విషయమ్మీ అనేక అవకతవకలు జరుగుతున్నాయి. అమాయకులైన నిరుద్యోగ యువకులకు మోసం జరుగుతోంది.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి (కార్వాన్):– అధ్యక్షా, ఈ సి-ఎం-ఇ-వై- మంచి పథకమే. దీనిని మేము తప్పు పట్టడం లేదు. కానీ మీ దృష్టికి ఒక విషయం తెస్తున్నాను. చంద్రమోహన్‌గారు యువకుల గూర్చి తగు శ్రద్ధ తీసుకుని ఈ స్కీమును చేస్తున్నారని అంటున్నారు. అమలు మాత్రం జరగలేదని పత్రికల వారు చెపుతున్నారు. అవకతవకలు జరుగుతున్నాయని అందరూ అంటున్నారు. మీరు ఎంక్వయిరీ చేస్తామన్నారు. మొత్తం 7 వేల గ్రూపులలో 576 యూనిట్స్ బోగస్‌వని లెక్కలు యిచ్చారు. అయితే అసలు గ్రూపులు ఒక్కొక్కరికే 5, 10 గ్రూపులు యిచ్చినట్లుగా వుంది. మరి యిలాంటి వారి మీద మీరు ఏమి చర్య తీసుకుంటున్నారు? నిరుద్యోగులైన యువత కోసం ఏర్పాటు చేయబడిన ఈ పథకంలో నిజంగా లబ్ధి పొందుతున్నది యువత అయినట్లయితే ఎవరికీ బాధ వుండేది కాదు. అలా కాకుండా కొందరు వ్యక్తులకు లాభం చేకూర్చే విధిత్తం చేయడం గూర్చి ప్రశ్నించవలసి వస్తున్నది.

మిస్టర్ స్పీకర్:– సబ్జెక్ట్‌మెంటరీలో దీనిని అడగ కూడదు. బడ్జెట్‌లో మాట్లాడండి.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– నిరుద్యోగులైన యువకులు లబ్ధి పొందవలసిన చోట అలా జరుగక పోగా 576 బోగస్ యూనిట్స్ వున్నాయని మీరు నిర్ధారణ చేయడం జరిగిందని మంత్రిగారన్నారు. మరి అలాంటి వారి మీద ఎలాంటి చర్యలు తీసుకున్నారు? ఏమి చర్యలు తీసుకోబోతున్నారు? ఇతర జిల్లాలలో, మండల, జిల్లాల వారీగా ఎన్ని గ్రూపులను పెడుతున్నారని మీ ద్వారా అడుగుతున్నాను. బోగసు వాటిపై ఏమి నిర్ణయం తీసుకోబోతున్నారని మీ ద్వారా అడుగుతున్నాను.

శ్రీ ఎ-జి-వి- బుచ్చి మహేశ్వరరావు (అల్లవరం):– అధ్యక్షా, గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల యువత పరిస్థితి అగమ్యగోచరంగా వుండటంతో మన ముఖ్యమంత్రిగారు చంద్రబాబు నాయుడుగారు యువత కోసం ఈ సి-ఎం-ఇ-వై- పథకం ఏర్పాటు చేయడం

జరిగిందని, వంద్రమోహన్‌రెడ్డిగారు చెప్పారు. ఆ పథకం చక్కగా అమలుపరచే తీరును గూర్చి చాలా స్పష్టంగా చెప్పారు. అయితే ఈ స్కీములో లంచాలు తీసుకుని చేస్తున్నారని పేపర్లలో యిచ్చారు. యువత లబ్ధిని పొందే ఈ స్కీము మండలంలో ఒకటి పొమ్మనే కాకుండా గ్రామానికి ఒకటి పొమ్మన యిస్తామని అన్నారు. అయితే ఇంతవరకు యివ్వలేదు. ట్రైనింగ్ పొందిన వృత్తివిద్య తెలిసిన యువకులకు స్వయం ఉపాధికోసం ఈ లోను యివ్వాల్సి వుంది. అయితే చాలా మంది యువకులు తగు అర్హతలు కలిగి వున్నప్పటికీ ఈ గ్రూపులో లోన్స్ పొందలేక పోతున్నారు. వారందరికీ లోన్స్ మంజూరు చేయవలసిందిగా తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీమతి కొమ్మిరెడ్డి ద్యోతకేవి:– అధ్యక్షా, కరీంనగర్ జిల్లా, మెట్‌పల్లి నియోజక వర్గంలో ఈ పథకానికి సంబంధించి ఎన్ని గ్రూపులకు శాంక్షను యిచ్చారని ప్రశ్నిస్తే మంత్రిగారు తగువిధంగా సమాధానం చెప్పడంలేదు. శ్రీకాకుళం, కడప జిల్లాల గూర్చి, విశాఖ జిల్లా గూర్చి చెపుతున్నారు. వాటికి ఎన్ని యిచ్చారు? కరీంనగరుకు ఎన్ని యిచ్చారు గమనించవలసి వుంది. కరీంనగర్ జిల్లాలోని నా నియోజక వర్గంలో మాకు న్యాయం జరగడం లేదు. నేను ఎం.ఎల్.ఏ.ను అయిన 8 నెలల నుంచి పదే పదే ఈ విషయం గూర్చి తమ దృష్టికి ముఖ్యమంత్రిగారి దృష్టికి తెస్తున్నాప్పటికి నాకు న్యాయం జరగడంలేదు. సంబం[illegible] మంత్రిగారి దృష్టికి కూడా ఈ విషయం తీసుకు పోవడం జరిగింది. నా ప్రశ్నకు సరైన సమాధానం వారు చెప్పడంలేదు.

మిస్టర్ స్పీకర్:– మీరడిగిన దానికి సమాధానం చెపుతారు, మీరు కూర్చోండి.

10.00 ఉ. శ్రీ గాదె వెంకటరెడ్డి:– అధ్యక్షా, సి.ఎం.ఇ.వై. పథకానికి సంబంధించినంత వరకు కొన్ని నిబంధనలు ఉన్నాయి. ప్రతి మండలంలోను రెండు గ్రామాలను సెలక్ట్ చేయాలి. ఒకటి మండల హెడ్ క్వార్టర్సులోను రెండవది ఇంకో గ్రామంలోను సెలక్ట్ చేయడం జరుగుతోంది. మండల హెడ్ క్వార్టర్సులో 5 యూనిట్స్, గ్రామంలో 5 యునిట్స్ ఇచ్చారు. ఈ రెండు గ్రామాలను తప్పించి తక్కిన అన్ని గ్రామాల్లో సమతుల్యాన్ని పాటించి అన్నీ గ్రామాల్లో సి.ఎం.ఇ.వై. అమలు జరపాలని డైరక్షన్ ఇచ్చింది. దానికి తిలోదకాలు ఇచ్చారు. నిబంధనలు ప్రకారం నడవలేదని నేను మీకు మనవిచేస్తున్నాను. ఎస్.సి., ఎస్.టి. బి.సి.లకు ఆ ప్రపోర్షన్‌లో మీరు ఇవ్వే కోటాను ఖచ్చితంగా అమలు జరుపుతున్నారా లేదా? ఇది వరకు ఎస్.సి. కార్పొరేషన్, బి.సి. కార్పొరేషన్ అమలు జరుపుతున్న స్కీమ్స్‌ను ప్రక్కన పెట్టి ఫండ్స్‌ను డైవర్ట్ చేసి ఈ స్కీమ్స్‌ను ద్వారాన్ చేసిన మాట వాస్తవమా కాదా? అందువల్ల కృష్ణార్ ఐ.ఆర్.డి.పి. స్కీమ్ వుంది ఆ స్కీమ్‌కు తిలోదకాలు ఇచ్చారు? ఆ డబ్బును డైవర్ట్ చేసారా ఎస్.సి. కార్పొరేషన్, బి.సి. కార్పొరేషన్, ఎస్.టి. కార్పొరేషన్ ఫండ్స్ డైవర్ట్ చేసి సి.ఎం.ఇ.వై. పేరు పెట్టినారా? లేదా చంద్రబాబునాయుడుగారి పేరుతోటి సంఘాలు, రాజీవ్‌గాంధీ పేరుతోటి సంఘాలు ఆఖరికి మామ్మ పోటీసిన తిథ్యర్ధుల పేరుతోటి సంఘాలు పెట్టుకొన్నారు. అవి వేరే విషయం. ఒక పద్ధతి ప్రకారం పోయిన సంవత్సరం ఇచ్చిన గ్రామానికి సి.ఎం.ఇ.వై.

పథకం ఇవ్వకుండా వేరేగ్రామానికి, వీళ్ళెనంతవరకు ఒక్క గ్రామానికి ఒక యూనిట్, ఇవ్వండి. ఇచ్చిన గ్రామంలోనే 5, 10 యునిట్స్ ఇస్తే ఇది న్యాయంగా లేదు ధర్మంగా లేదు. మా కలక్టరుగారు దీని పైన ఎంక్వైరీ చేశారు. ఇండివిడ్యువల్ పర్సన్సు వచ్చారు. ఉద్యోగాలు చేస్తున్నట్లువంటి వారు బినామీ పేర్లతో సంఘాలు పెట్టుకొన్నారు. మంత్రిగారు తీసుకొన్నారో లేదో అది వేరే విషయం. దీంట్లో ఆపినేతి జరిగిన మాట వాస్తవం. మా లీడరు ఆడిగినట్లు దీని పైన విచారణ జరిపించండి ఇండివిడ్యువల్ పర్సన్సును తొలగించండి. ఎక్కడైతే బోగస్ గ్రూపులు ఉన్నాయో దానిని రికవరీ చేయడానికి ప్రయత్నం చేయండని మనవిచేస్తున్నాను. ఈ నిబంధనలు ఖచ్చితంగా అమలు జరుపుతున్నారా లేదా అని మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ ఎస్. చంద్రమోహన్‌రెడ్డి:– అధ్యక్షా, వెంకటవీరయ్యగారు 1996–97లో కొన్ని ఎలిజిబుల్ గ్రూపు మిగిలిపోయి, వాటికి శాశ్వత సహాయం ఇస్తున్నారా అని అడిగారు. వాటిలో కొన్ని గ్రూపుకి ఈ సంవత్సరం శాంక్షన్ ఇవ్వడం జరిగింది. తూర్పు గోదావరి జిల్లాలో పోయిన సంవత్సరం 38 గ్రూపు పెండింగ్‌లో ఉన్నాయి వాటికి శాంక్షన్ ఇచ్చాము. అర్హత ఉన్నప్పుడు ఇవ్వమని చెప్పి జిల్లా కలక్టర్‌కు డైరక్షన్ ఇవ్వడం జరిగింది. రామకృష్ణగారు శాంక్షన్ ఎన్ని అయినాయో వివరాలు కావాలని అడిగారు. మొత్తం డి.డి.ఆర్.సి మీటింగ్‌లో కన్సల్‌టేటివ్ కమిటీ మీటింగ్‌లో లోకల్ ఎం.ఎల్.ఎలకు ఎం.పి.లకు అందరికి ఇవ్వమని జిల్లా కలక్టర్లుకు ఆదేశాలు ఇచ్చాము. సి.ఎం.ఇ.వై. పోగ్రాముకి కన్సల్‌టేటివ్ మీటింగ్ పిలిచిన కొంతమంది ఎం.ఎల్.ఎలు రాలేదని కలక్టర్లు చెప్పారు. సి.ఎం.ఇ.వై. పథకం మీద మూడు నెలలకు ఒకసారి కన్సల్‌టేటివ్ కమిటీ మీటింగ్ పెట్టమని జిల్లా కలక్టర్లుకు ఆదేశాలు ఇచ్చాము. ఒక వేళ జిల్లాలో మీటింగ్ ఏర్పాటు చేయకపోతే జిల్లా కలక్టర్లును అడిగి మీటింగ్ ఏర్పాటు చేసుకోవమ్మ. డి.డి.ఆర్‌సి మీటింగ్‌లో సి.ఎం.ఇ.వై. పోగ్రాము గురించి వివరంగా చర్చించుకోవమ్మ. డి.డి.ఆర్.సి. మీటింగ్‌లో వివరాలు అన్నీ శాసన సభ్యులందరికి సర్కులేటు చేయించే ఏర్పాటు చేశాము. బ్యాంకుల విషయం అడిగారు. మహిళా బ్యాంక్సు స్టార్టు అయినాయి. అదే తరహాలో యూత్ బ్యాంక్సును కూడా స్టార్టు చేసేదానికి మేము ఎగ్జామిన్ చేసి త్వరలోనే నిర్ణయం తీసుకొంటాము. నాగేందర్‌గారు ఇంటినగరాలలో ఎన్నో గ్రూపులకు శాంక్షన్ ఇచ్చారు అని అడిగారు. 1,112 గ్రూపు టార్గెటు వుంటే 1241 గ్రూపులకు శాంక్షన్ ఇచ్చాము. అర్బన్ ఏరియాలో ఈ సంవత్సరమే శాంక్షన్ చేశాము. మొదటి వారంలో గ్రౌండింగ్ విషయంలో లాంచింగ్ ముఖ్యమంత్రిగారు చేయబోతున్నారు. ఈ విషయం నాగేందర్‌గారికి కూడా తెలుసు. జనార్ధన్‌రెడ్డిగారు సి.బి.ఐ. ఎంక్వైరీ అంటున్నారు. చిన్న దానికి పెద్ద దానికి ఇంకో పదం చెప్పరు. ప్రకాశం జిల్లాలో ఎక్కడైనా సరే మిస్‌యూజ్ జరిగివుంటే, బోగస్‌వాటికి ఇచ్చివుంటే వెంటనే కలక్టరుగారికి కంప్లైంటు చేయమన్నాము. పోయిన సంవత్సరం సి.ఎం.ఇ.వై. పథకం లిస్టు కూడా వెంకట రెడ్డిగారి నియోజకవర్గంలో వారి మనుష్యులకే ఇచ్చారని తెలుగుదేశం పార్టీ వారు నాకు కంప్లయింటు చేశారు. వాటిని మేము కాన్సిల్ చేయలేదు. ఈ సంవత్సరం పరిపక్వంగా జరుగుతున్నాయి. అటువంటివి ఏమైనా వుంటే డి.డి.ఆర్.సి. మీటింగ్‌లో వెంకటిరెడ్డిగారిని రైజ్ చేయమనండి. కాంగ్రెస్ వారు ఎలిగేషన్ చేస్తే మేము ఎంక్వైరీ

చేయించలేదు. సూమోటుగా సర్వే చేయించాము. ఈ పథకం ప్రక్క దోవ పట్టకూడదు అనే ఉద్దేశ్యంతోనే సక్రమంగా జెరగాలనే ఉద్దేశ్యంతోనే కొన్ని లక్షల రూపాయలు ఖర్చు పెట్టి APITCO APP's ద్వారా సర్వే రిపోర్టు తెప్పించాము. మేము తెప్పించిన రిపోర్టు మీదనే వాళ్ళు మాట్లాడుతున్నారు. కాంగ్రేసి వారు సభ దృష్టికి కాని నా దృష్టికి కాని ఫలానాది జరిగిందని చెప్పి ఇప్పటివరకు చెప్పలేదు. మేము ఎంక్వైరీ చేయించి రిపోర్టు తెప్పించి వాటి మీద ఆర్ ఆర్ క్రింద వసూలు చేస్తున్నాము. కేసులు కూడా పెడుతున్నాము. జ్యోతక్కగారు కరీంనగర్ జిల్లాలో ఎన్ని ఇచ్చారు? చిత్తూరు జిల్లాలో ఎన్ని ఇచ్చారు? అని అడిగారు. కరీంనగరీ జిల్లాలో 731 టార్గెటు వుంటే దాంట్లో 555 శాంక్షన్ చేశాము. చిత్తూరు జిల్లాలో 968 టార్గెటు వుంటే 644 గ్రూపుకు శాంక్షన్ ఇచ్చాము. 1991 సెన్సస్ ప్రకారం పాపులేషన్ బేసిస్‌లో శాంక్షన్లు ఇస్తున్నాము. వెంకటరెడ్డిగారు మాట్లాడుతూ కులాలవారిగా అబ్యర్థు చేస్తున్నారా? లేదా? అని అడిగారు. ఇప్పటివరకు 11వేల 500 పిల్లర శాంక్షన్ చేశాము. అందులో ఎస్.సి.లకు 1840, ఎస్.టి.లకు 617, బి.సి.లకు 547, మైనారిటీస్‌కు 570, మిక్స్‌డ్ గ్రూపులక 2,622, అదర్సుకు 1481 గ్రూపులకు ఇవ్వడం జరిగింది. దాంట్లో మహిళా గ్రూపు కూడా వున్నాయి. ఐ.ఆర్.డి.పి. క్రిష్ణరీ క్రింద లోను డైవర్టు చేస్తున్నారు అన్నారు. ఐ.ఆర్.డి.పి సబ్సిడీ క్రింద 85 కోట్ల రూపాయల మొత్తంలో 50 శాతం గ్రూపులకి లోనింగ్ ఖర్చు పెట్టుకొనే అవకాశంవుంది. సి.ఎం.ఇ.వై.లో స్కాలర్‌షిప్ గ్రూపులోను ఇస్తున్నాము కాబట్టి 15 కోట్ల రూపాయలు మాత్రమే కేటాయించడం జరిగింది. 15 కోట్ల రూపాయలు మాత్రమే ఐ.ఆర్.డి.పి. సబ్సిడి క్రింద మనం వాడుకుంటున్నామని మీ ద్వారా మనవిచేస్తున్నాను.

Mr. Speaker:- Question No. 53 (8499) is postponed at the request of the Member. Hereafter single supplementaries.

శ్రీ కె. సుబ్బరాజు (విజయవాడ – పడమర):- అధ్యక్షా, మంత్రిగారు సభకు సత్యదూరమైన సమాచారం ఇచ్చారు. విజయవాడ నగరంలో సి.ఎం.ఇ.వై.కి సంబంధించి డి.డి.ఆర్.సి. మీటింగ్‌లో తప్ప స్పెసిఫిక్‌గా ఎం.ఎల్.ఎను కన్సల్టు చేయమని చెప్పామని చెప్పారు. అది జరగలేదు. అలాగే స్వర్ణాంధ్రప్రదేశ్ ఉత్సవం సందర్భంగా ఎస్.ఆర్.వై స్కీమును ఎస్.ఎ.ఎస్.ఆర్.వై. క్రింద మార్చారు. ఎస్.ఎ.ఎస్.ఆర్.వై. క్రింద సంవత్సరం ఆరు నెలల నుంచి ఈ రోజు వరకు సెంట్రల్ గవర్నమెంటు నుంచి ఫండ్సు వచ్చినా రాష్ట్ర ప్రభుత్వం దగ్గర పెట్టుకొన్నారు; ఫండ్సు విడుదల చేయడం లేదు. విజయవాడ నగరానికి సంబంధించి 75 లక్షల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం దగ్గర పెట్టుకొన్నారు. అందువల్ల ఎస్.ఎ.ఎస్.ఆర్.వై. సంబంధించి సంవత్సరం ఆరు నెలల నుంచి దాచుకోవానికి కావలసిన పరిస్థితి ఏమిటి? వెంటనే అమలు జరపడానికి కావలసినటువంటి చర్యలు తీసుకొంటారా? డబ్బు విడుదల చేస్తారా అని తమరి ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

(అంతరాయం)

10.10 Mr. Speaker:- This is not correct. You have to follow time. Otherwise, I will say that all questions are deemed to have been answered. I cannot prolong. Ravindra Reddy wanted two hours time to speak on the budget. How can I provide? As the question is important, I permitted so many Members. Janardhan Reddy Garu, I am sorry.

శ్రీ డి. నాగేందర్:- సర్, సర్, ఇక్కడ కాంట్రవర్సీ ఏమీలేదు.

శ్రీమతి కోమ్మిరెడ్డి జ్యోతిదేవి:- మెట్‌పల్లి ఏరియాగురించి చెప్పలేదు అధ్యక్షా.

శ్రీ డి. నాగేందర్:- వేరే జిల్లాల గురించి ఆయన స్పెసిఫిక్‌గా చెప్పారు. హైదరాబాదు సిటి గురించి చెప్పలేదు.

మిస్టర్ స్పీకర్:- హైదరాబాదు సిటి గురించి చెప్పారు. I heard the answer. Then I have to say that all questions are deemed to have been answered. I will come to matter under Rule 304.

శ్రీ ఎస్. చంద్రమోహన్‌రెడ్డి:- డి.డి.ఆర్.సి., మీటింగ్‌లే కాదు, కన్‌సల్టేటివ్ కమిటీలు కూడా ఏర్పాటుచేయమని అడుగుతున్నాను.

మిస్టర్ స్పీకర్:- నాగేందర్ ప్రశ్నకు కూడా మరలా సమాధానం చెప్పండి.

శ్రీ ఎస్. చంద్రమోహన్‌రెడ్డి:- హైదరాబాదు సిటిలో 1112 గ్రూప్స్‌కు గాను...

(అంతరాయం)

Mr. Speaker:- Janardhan Reddy Garu, I seek your co-operation. You are also encouraging them to speak. What is this? You have to control your Members.

(Interruptions)

Then I will say that all questions are deemed to have been answered. This is not correct. You want single supplementaries. How can you prolong like this? I am sorry.

శ్రీ ఎస్. చంద్రమోహన్‌రెడ్డి:– ఆయనకు ముందే సమాధానం చెప్పాను. హైదరాబాద్ సిటీలో 1112 గ్రూప్స్‌కుగాను 1241 గ్రూప్స్‌కు శాంక్షన్ ఇచ్చాము. త్వరలో అవి గ్రౌండ్ చేయబోతున్నాము, ఫండ్స్ రెడీగా ఉన్నాయి, ఫస్ట్ వీక్‌లో ప్రారంభించబోతున్నాము. కన్‌సల్టేటివ్ కమిటీలు కూడా ఏర్పాటుచేయమని చెప్పాము. డి.డి.ఆర్.సి. సమావేశాల్లో వారు దానిని గురించి డిస్కస్ చేసే అవకాశం ఉన్నది. ఎస్.ఎ.ఎస్.ఆర్.వై. క్రింద ఉన్న ఫండ్స్ వాడుకోలేకుండా ఉన్నారు.

(అంతరాయం)

శ్రీమతి పి. భారతి:– సర్, ఒక్క నిమిషం ఇవ్వండి సర్.

Mr. Speaker:– I am seeking the advice of Floor Leaders. You are not a Floor Leader. Please take your seat. Ravindra Reddy wanted two hours' time to speak on the Budget. How can I give time?

(Interruptions)

Otherwise, I will simply say that all questions are deemed to have been answered for which you don't agree. We do not have much time. Since the question is important, I permitted so many Members.

శ్రీమతి పి. భారతి:– ఏమీటీ సర్, ఇది.

Mr. Speaker:– Please take your seat. I am seeking the advice of the Floor Leaders, whehter we can go in accordance with time or not.

You are not a Floor Leader. Please take your seat. Otherwise, I will say that all questions are deemed to have been answered.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు:– అట్లా వద్దు సర్. ఇటువంటి క్లిష్టమైన ప్రశ్నలకు వెంటవెంటనే సమాధానం ఇవ్వటం కష్టమే. ఒక అరగంట డిస్కషన్‌కు మీరు పర్మిట్ చేయండి, మేము నోటీస్ ఇస్తాము. వారు కూడా సరైన సమాధానం చెప్పవచ్చు.

మిస్టర్ స్పీకర్:– ఇవ్వండి, నాకేమీ అబ్జక్షన్ లేదు.

శ్రీమతి పి. భారతి (సత్తెనపల్లి):– సర్, సర్,...

(అంతరాయం)

శ్రీ ఎస్. చంద్రమోహనరెడ్డి:– ఎస్.ఎ.ఎస్.ఆర్.వై. పథకం క్రింద గవర్నమెంట్ ఆఫ్ ఇండియావారు అర్బన్ ఏరియాస్‌లో బోటల్‌గా 15 శాతం సబ్సిడీ, పర్ ఇండివిడ్యువల్‌కు రూ. 7,500 మించకుండా సబ్సిడీ ఇవ్వాలని నిర్ణయించినది. ఎవరికైతే బ్యాంక్‌లోన్ ఇస్తున్నారో వారికే ఈ పథకం క్రింద రూ. 7,500 మించకుండా సబ్సిడీ ఇచ్చే అవకాశం ఉన్నది. కాని ఎస్.ఎ.ఎస్.ఆర్.వై. పథకానికి బ్యాంకర్స్‌లోన్ ఇవ్వటానికి ముందుకు రానందున ఆ డబ్బు యుటిలూటేషన్ లేకుండాపోయింది. సి.ఎమ్.ఇ.వై. క్రింద మిగిలిన బోటల్ ఎమౌంట్ అంతా ప్రభుత్వమే భరాయించుకుంటుంది కాబట్టి, లోన్ కాంపొనెంట్ లేకుండా సబ్సిడిగాని, ఇన్‌స్టిట్యూషన్స్ ద్వారా ఫైనాన్స్‌గాని మేమే ఇస్తున్నాము కాబట్టి ఆ రూ. 8 కోట్లు యుటిలైజేషన్ చేయబడింది తప్ప ఎప్పుడూ ఈ డబ్బు వేరే కార్పొరేషన్లకుగాని ఇవ్వలేదని వేరేవారికి గాని ఇబ్బంది కలిగేవిధంగా మేము వాడుకోలేదని మనవిచేస్తున్నాను.

శ్రీమతి పి. భారతి:– మినిష్టర్‌గారు డి.డి.ఆర్.సి. మీటింగ్‌లో అన్ని వివరాలు ఇచ్చామని చెబుతున్నారు. డి.డి.ఆర్.సి.లోనే మా ఇన్‌ఛార్జ్ మినిష్టర్, మా జిల్లా మినిష్టరే ఉండగానే అడిగాము, మీటింగ్ ఎప్పుడూ మమ్మల్ని కూడా పిలవండని అడిగాము. అయినప్పటికీ ఎమ్.ఎల్.ఎ.లు ఎవరికీ చెప్పలేదు. అధికారపక్షానికి చెందినటువంటి ఎమ్.పి.టి.సి.లు, జడ్.పి.టి.సి.లకు ప్రాధాన్యం ఇచ్చి బోగస్ గ్రూప్స్ తయారుచేసి వారు సగం, వీరు సగం పంచుకున్నారు. అక్కడ ఎటువంటి యాక్టివిటీస్ లేవు. ఈ వివరాలను నేను ఇవ్వగలను.

శ్రీమతి కొమ్మారెడ్డి జ్యోతిదేవి:– గత నాలుగు సంవత్సరాలనుండి నా నియోజకవర్గానికి అన్యాయం జరుగుతోంది. ఈ పథకం ద్వారా నా యువతకు ఎలాంటి న్యాయం జరగలేదు. నా నియోజకవర్గమైన మెట్‌పల్లి గురించి మంత్రిగారు చెప్పలేదు. ఎస్.బి.కి ఎంత ఇచ్చారు, ఎస్.సి.కి ఎంత ఇచ్చారు, బి.సి.కి ఎంత ఇచ్చారో చెప్పమనండి అధ్యక్షా.

శ్రీ ఎస్. చంద్రమోహన్‌రెడ్డి:– కరీంనగర్‌లో 530 గ్రూపులకు శాంక్షన్ ఇచ్చాము.

మిస్టర్ స్పీకర్:– వారి కాన్‌స్టిట్యుయెన్సీలో ఎన్ని ఇచ్చారో చెప్పండి.

శ్రీ ఎస్. చంద్రమోహన్‌రెడ్డి:– ఆపిడ కాన్‌స్టిట్యుయెన్సీకి రూ. 550 కోట్లు కావాలని అంటున్నారు. ఏదడిగినా ద్యోతక్కగారు పెద్ద మొత్తమే అడుగుతారు. లాస్ట్

ఇయర్ ఆవిడ కాన్‌స్టిట్యుయెన్సీలో ఎన్ని గ్రూప్స్ ఇచ్చామో వివరాలు ఆమెకు అందచేస్తాను. ఈ సంవత్సరం కూడా పాప్యులేషన్ బేసిస్ మీద కుప్పంలో ఎన్ని గ్రూప్స్‌కైతే ఇస్తామో అన్ని గ్రూప్స్ ఆమె కాన్‌స్టిట్యుయెన్సీలో కూడా ఇస్తాము. గౌరవసభ్యురాలు భారతిగారు మాట్లాడుతూ శాసనసభ్యులు లేకుండా కన్‌సల్టేటివ్ కమిటీ మీటింగ్‌ను పెట్టారన్నారు. నేను ఈ విషయం చెక్‌ప్ చేస్తాను. శాసనసభ్యులతో కలిసి మీటింగ్ పెట్టవలసిన అవసరం ఉన్నది. వారు మాట్లాడుతూ జడ్.పి.టి.సి లు, ఎమ్.పి.గ్.ను బోగస్ పేర్లు పెట్టి తీసుకున్నారన్నారు. స్థానికసంస్థలకు అధికారములు ఇవ్వాలని అంటూనే బోగస్ సంస్థలు వచ్చాయని అనటం సరికాదు. ఒకవేళ అటువంటివి ఏమైనా ఉంటే కలెక్టరుగారి దృష్టికి తీసుకువస్తే ఇమ్మీడియట్‌గా వారి మీద యాక్షన్ తీసుకుంటారు.

డా: ఆర్: రవీంద్రనాథ్ (తెనాలి):– చాలామంది మహిళలు సున రాష్ట్రంలో ఉన్నారు. సి.ఎం.ఆర్.ఎఫ్ గ్రూప్స్ కింద వారికి రిజర్వేషన్ ఉంటే బాగుంటుంది. అటువంటి ఆలోచన ఏమైనా ప్రభుత్వానికి ఉందా? ఒక జిల్లానిగాని, మండలాన్నిగాని ఒక యూనిట్‌గా పెట్టి ఎంపిక చేసిన మహిళలకు రిజర్వేషన్ పెడితే బాగుంటుంది

శ్రీ డి. నాగేందర్:– స్పీకర్ సర్, నేను మంత్రిగారినీ స్పెసిఫిక్‌గా అడుగుచున్నాను. హైదరాబాద్ సిటీలో ఎన్ని గ్రూప్స్ ఐడెంటిఫై చేశారు? వేరే జిల్లాల్లో ఎస్.సి.లకు ఎన్ని ఇచ్చారో, బి.సి.లకు ఎన్ని ఇచ్చారో, మైనారిటీలకు ఎన్ని ఇచ్చారో చెప్పారు. హైదరాబాదు సిటీలో కూడా ఆవిధంగా బ్రేకప్ ఫిగర్స్ మెన్షన్ చేయండి. మేమేమి కాంట్రవర్సీలోకి పోవటంలేదు.

శ్రీ ఎస్. చంద్రమోహన్‌రెడ్డి:– హైదరాబాద్‌లో 1241 గ్రూప్స్‌కు శాంక్షన్ ఇచ్చాము. అందులో ఎస్.సి.లకు 111, ఎస్.టి.లకు 16, బి.సి.లకు 251, మైనారిటీలకు 265, ఓ.సి.లకు 32, మిక్స్‌డ్ గ్రూపులకు 566, మొత్తం కలిపి 1241 శాంక్షన్ చేశాము. ఈ మిక్స్‌డ్ గ్రూప్స్‌లో అన్ని కాస్ట్‌లవారు, అనగా మైనారిటీలు, ఎస్.సి., ఎస్.టి., బి.సి.లు. అందరూ ఉన్నారు. రవీంద్రనాథ్‌గారు మాట్లాడుతూ మహిళలకు రిజర్వేషన్ ఉండాలన్నారు. 30 శాతానికి తక్కువ కాకుండా మహిళా గ్రూప్స్ ఎన్ని ఫామ్ చేస్తే అన్నింటికి ప్రయారిటీ మీద శాంక్షన్స్ ఇవ్వాలని మేము నిర్ణయించాము.

10.20 ఉ. Mr. Speaker:– You will get reply. I will ask the Minister to send reply.

Smt. Komireddy Jyothi Devi:– Sir,

Mr. Speaker:– I will ask the Minister to send the details. Please take your seat.

Smt. Komireddy Jyothi Devi:– Sir,

Mr. Speaker:- Janardhan Reddy, this is not correct. Here after single supplementary.

(Interruptions)

Mr. Speaker:- Janardhan Reddy, this is not correct. No, I am sorry. I cannot help. If you do not co-operate I am sorry. Let her do whatever she wants to do. If you do not control I cannot help. Minister for Sports, you please send her the details of her Constituency

Smt. Komireddy Jyothi Devi: Sir,

Mr. Speaker:- I do not permit. please take you seat. Jyothi Devi, please take your seat. Mr. Kanna Lakshminarayana, you are Whip for your party. You have to take care. Jyothi Devi, take your seat. This is not correct way of behaving. I see that the details of your Constituency will reach you. Please take your seat.

కాగజ్‌నగర్‌లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం స్థాయి పెంపు

54-

*7794- శ్రీ పి. పురుషోత్తమరావు (సిర్పూర్):- ఆరోగ్య, వైద్య శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(ఆ) ఆదిలాబాద్ జిల్లా, కాగజ్‌నగర్‌లో ఇప్పుడున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ముప్పది పడకల ఆస్పత్రి స్థాయికి పెంచవలసిందిగా ఏమైనా విజ్ఞప్తులు ప్రభుత్వానికి అందినవా;

(ఇ) అయినచో, దానిని ముప్పది పడకల ఆస్పత్రిగా మార్చుటక్కై ప్రభుత్వం తీసుకున్న చర్యలెవ్వి;

(ఈ) దానిని ఎప్పటిలోగా ముప్పది పడకల ఆస్పత్రిగా మార్చెదరు?

ఆరోగ్య, వైద్య శాఖమంత్రి (శ్రీ ఎస్ జనార్ధనరెడ్డి):- (ఆ) లేదండీ.

(ఇ) ఈ ప్రశ్నకు తావులేదు.

(ఇ) ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ పి. పురుషోత్తమ రావు:– అధ్యక్షా, మొదటి ప్రశ్నకు మంత్రిగారు లేదండీ అని సమాధానం చెప్పడం జరిగింది. కాగజ్‌నగర్‌లోని ప్రయిమరీ హెల్త్ సెంటర్‌ను 30 పడకల హాస్పిటల్‌గా మార్చడానికి గత రెండేళ్ళ సంవత్సరాల నుండి నేను దాదాపు 30, 40 డి.ఓ. లెటర్లు ముఖ్యమంత్రిగారికి, మంత్రిగారికి సంబంధిత అధికారులకు రాయడం జరిగింది. ప్రజల నుండి లోకల్ బాడీస్ నుండి కూడా వచ్చాయి. కాని ఈరోజు మంత్రిగారు లేదండి అని చెబుతున్నారు. రెండేళ్ళ సంవత్సరాల నుండి నేను ఇచ్చిన రెప్రజెంటేషన్స్ మీద పరిశీలిస్తాము, చూస్తాము అని అక్నాలెడ్జ్‌మెంట్స్ కూడా ఇవ్వడం జరిగింది. ప్రజల దగ్గర నుండి, రెప్రజెంటేషన్స్ రాలేదంటే నేను రిజెక్ట్ చేస్తాను. రెండేళ్ళ సంవత్సరాల నుండి అక్కడ 30 పడకల ఆసుపత్రికి డిమాండ్ ఉంటే మంత్రిగారు ఈవిధంగా సమాధానం చెప్పడం సమంజసం కాదు. మంత్రిగారు ఒప్పుకోకుంటే నా రెప్రజెంటేషన్స్ మీద ముఖ్యమంత్రిగారి నుండి పరిశీలిస్తాము, చూస్తాము అని పది అక్నాలెడ్జ్‌మెంట్స్ వచ్చాయి. అవి మాపిస్తాను. ఇటువంటి పరిస్థితిలో ఈ ప్రశ్నకు తావు లేదని వారు చెప్పడం జరిగింది. ఇది దాదాపు లక్షా 20 వేల మంది ప్రజలకు సంబంధించిన రూరల్ మరియు టౌన్ ఏరియాకు చెందిన ప్రయిమరీ హెల్త్ సెంటర్ ఇది ఒక్కటే ఉంది. దాదాపు పది లక్షల రూపాయలతో లోకల్ ఫండ్ రెండు ఎకరాల స్థలం ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారు. అవసరమయితే 50 పడకల ఆసుపత్రి కూడా ఏర్పాటు చేయడానికి స్థలముంది. కాబట్టి 30 పడకల ఆసుపత్రిని వెంటనే ఏర్పాటు చేయాలని మంత్రిగారిని కోరుతున్నాను.

డా. ఎన్. జనార్ధనరెడ్డి:– అధ్యక్షా, నాకు ఈ అంశానికి సంబంధించిన సమాచారం అందలేదు. ఈ విషయంలో గౌరవ సభ్యులకు బాధ కలిగించినట్టయితే దానికి విచారం వ్యక్తం చేస్తున్నాను. అక్కడ 30 పడకల ఆసుపత్రి ఆవశ్యకత ఎంతయినా ఉంది. పింపళ్ళిటిక్‌గా ఈ అంశాన్ని కనీసిడర్ చేయడం జరుగుతుందని గౌ. సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ పి. పురుషోత్తమ రావు:– థ్యాంక్యూ సార్.

ఉపాధి హామీ పథకాల అమలు

55–

*7680– శ్రీ పి. వీరభద్రారెడ్డి (కమలాపురం):– పంచాయతీరాజ్ శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) జిల్లాస్థాయిలో ఉపాధి హామీ పథకాల అమలును పర్యవేక్షించడానికి జిల్లా కలెక్టర్ల అధ్వర్యంలో కమిటీని ఏర్పాటు చేసి, ప్రతినెలా సమావేశాలను నిర్వహించమని కేంద్రప్రభుత్వం నుండి ఏవైనా ఆదేశాలు అందినవా;

(ఆ) అయినచో, జిల్లాస్థాయి కమిటీలను ఏర్పాటు చేయడం జరిగినదా;

(ఇ) ఆ కమిటీల సభ్యులెవ్వరు; ఏ ఏ జిల్లాలలో ఈ కమిటీలను ఏర్పాటు చేశారు; ఏ ఏ జిల్లాలలో ఈ కమిటీలు సమావేశమై ఉపాధి హామీ పథకాలను పర్యవేక్షిస్తున్నాయి?

పంచాయతీరాజ్ శాఖమంత్రి (డా॰ కొడెల శివప్రసాదరావు):– (అ) లేదండీ, ఎంప్లాయిమెంటు గ్యారంటీ పథకాలనే పేరుగల పథకాలేమి అమలులోలేవు.

(ఆ) ఈ ప్రశ్నకు తావులేదు.

(ఇ) ఈ ప్రశ్నకు తావులేదు.

డా॰ కోడెల శివప్రసాదరావు:– అధ్యక్షా, దీనికి సంబంధించి ఒక విషయం మనవి చేయాలి. ఎంప్లాయ్‌మెంట్ అస్యూరెన్స్ స్కీమ్, ఎంప్లాయ్‌మెంట్ గ్యారంటీ స్కీమ్ అనేవి రెండు రకాలైన స్కీములు. ఎంప్లాయ్‌మెంట్ అస్యూరెన్స్ స్కీమ్ అనేది గవర్నమెంట్ ఆఫ్ ఇండియా స్కీమ్. ఎంప్లాయ్‌మెంట్ గ్యారంటీ స్కీమ్ అనేది 1994లో స్టేట్ గవర్నమెంట్ ప్రవేశపెట్టిన స్కీము. అది తాత్కాలిక స్కీమ్. కొంతకాలం మాత్రమే అమలులో ఉంది. ఆ తరువాత దానిని స్టాప్ చేయడం జరిగింది. ఎంప్లాయ్‌మెంట్ గ్యారంటీ స్కీముకు గవర్నమెంటాఫ్ ఇండియా నుండి వచ్చే సూచనలు వర్తించవు కాబట్టి దాని మానిటరింగ్, సమీక్ష కొరకు స్టేట్ గవర్నమెంట్ స్థాయిలో కమిటీ ఏర్పాటు చయడం జరిగింది. ఎంప్లాయ్‌మెంట్ అస్యూరెన్స్ స్కీమ్‌కు గవర్నమెంటాఫ్ ఇండియా గైడ్‌లైన్స్ ప్రకారం జిల్లా, బ్లాకు స్థాయిల్లో కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందని మనవి చేస్తున్నాను.

శ్రీ జి. వీర శివారెడ్డి:– అధ్యక్షా, కడప జిల్లాలో ఎంప్లాయ్‌మెంట్ అస్యూరెన్స్ స్కీమ్, ఎంప్లాయ్‌మెంట్ గ్యారంటీ స్కీమ్ అనే రెండు పథకాలు అమలు జరిగినవి. ఎంప్లాయ్‌మెంట్ గ్యారంటీ స్కీమ్ క్రింద కొన్ని మండలాలలో పనులు జరిగాయి. దాని క్రింద రు. 34 లక్షల బకాయిలున్నాయి. ఈ బకాయిలు ఎదేళ్ల నుండి పెండింగ్‌లో ఉన్నాయి. ఇంతకుముందు అసెంబ్లీ సమావేశాలలో కూడా ఈ బకాయిల విషయం ప్రస్తావించి వెంటనే బకాయిలు చెల్లించాలని రిక్వెస్ట్ చేయడం జరిగింది. కాని ఇంతవరకు ఈ బకాయిలు చెల్లించలేదు. ఉపాధి గ్యారంటీ పథకం క్రింద కూలీలకు ఐదేళ్ల నుండి బిల్లులు చెల్లించకుండా ఉండడం చాల దారుణమైన పరిస్థితి. వెంటనే ఆ డబ్బు రిలీజ్ చేసి ఇవ్వాలని కోరుతున్నాను. అటువంటి పథకంలోని పనులన్నీ ఎంప్లాయ్‌మెంట్ అస్యూరెన్స్ స్కీమ్ క్రింద డైవర్ట్ చేసి ఆ పథకం క్రిందనయినా డబ్బు చెల్లించాలి. ఎంప్లాయ్‌మెంట్ అస్యూరెన్స్ స్కీమ్ క్రింద కేంద్ర ప్రభుత్వ ఆదేశాలకమగుణంగా ఒక కమిటీని ఏర్పాటు చేశారు. దానిలో ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్, ఇతర సభ్యులున్నారు. కడప జిల్లాలో ఈ కమిటీ సమావేశం ఒకసారి మాత్రమే జరిగింది. ప్రతి నెలా జరగాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశాలిచ్చింది. ఇంతవరకు ఒక్కసారి తప్ప ఇ-ఎ-ఎస్ పనులను సమీక్షించి,

పర్యవేక్షించే కమిటీ సమావేశం జరగలేదు. అదేవిధంగా ఇ.జి.ఎస్. క్రింద డబ్బు లేకపోతే వెంటనే ఇ.ఎ.ఎస్. క్రింద డైవర్ట్ చేసి ఇస్తారా? చిన్న పొరుపు పథకాలలో ఈ డబ్బును పెట్టివుంటే ఈ ఐదేళ్లకు రెట్టింపయ్యేది. కాబట్టి వెంటనే డబ్బు వెల్లించడానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

డా. కోడెల శివప్రసాద రావు:- అధ్యక్షా, కడప జిల్లాలోని 22 మండలాలలో రు. 8.50 కోట్ల రూపాయల విలువగల 796 పనులను మంజూరు చేయడం జరిగింది. దానికి గాను రు. 1.65 కోట్లను మండలానికి రు. 7.50 లక్షల చొప్పున మొత్తం 22 మండలాలకు చేయడం జరిగింది. దానిలో 136 పూర్తయిన, గ్రౌండ్ అయిన పనులకు గాను ఇంకా రు. 34 లక్షలు వెల్లించవలసివుంది. ఎంప్లాయీమెంట్ గ్యారంటీ స్కీమ్ జనవరి, 1993లో ముగింపు అయినాది. వివిధ జిల్లాలలో ఈ పథకం క్రింద పూర్తయిన పనులకు వెల్లించవలసిన బకాయిల వివరాలు పంపించమని జిల్లా కలెక్టర్లను కోరడం జరిగింది. ఆ వివరాలు రాగానే పేమెంట్ చేస్తామని మనవిచేస్తున్నాను. కడప జిల్లాలో ఇ.ఎ.ఎస్.కు సంబంధించి కమిటీ సమావేశం ఒక సారి జరిగిందని, అందులో గా.సభ్యులు పాల్గొనడం జరిగిందని చెప్పారు. ఆ సమావేశాల యొక్క సమీక్ష, పర్యవేక్షణ వారు చేసిన సూచనల ప్రకారం చేయడం జరుగుతుందని మనవిచేస్తున్నాను.

శ్రీకాకుళం, జిల్లా విద్యాధికారి చేసిన కొనుగోళ్లలో అవకతవకలు

56-

*7751- శ్రీ బి. లక్ష్మణరావు (నరసన్నపేట):- పాఠశాల విద్యా శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) 1997-98 సంవత్సరంలో శ్రీకాకుళం జిల్లా, జిల్లా విద్యాధికారి చేసిన విజ్ఞాన పరికరాల కొనుగోళ్లలో అవకతవకలు జరిగిన విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్యలేమి?

పాఠశాల విద్యా శాఖమంత్రి (శ్రీ డి. వెంకటరమణ):- (అ) లేదండి.

(ఆ) ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ బి. లక్ష్మణరావు:- అధ్యక్షా, ఈ కొనుగోలులో అక్రమాలు జరగలేదని, ఈ ప్రశ్న ఉత్పన్నం కాదని మంత్రిగారు తెలియజేశారు. అయితే 1997-98లో ఈ సైన్స్ పరికరాల కొనుగోలు కోసం శ్రీకాకుళం జిల్లాకు శాంక్షన్ చేసిన మొత్తంలో ఎంత మొత్తానికి కొనుగోలు చేయడం జరిగింది, పరికరాలు ఎవరి ద్వారా కొనుగోలు చేశారన్నది

కూడా ప్రశ్న. అట్లాగే ఈ పరికరాల కొనుగోలు కోసం మొదటి శ్రీకాకుళం డి.సి.ఎం.ఎస్ వారికి టెండర్స్ ఇచ్చి తరువాత క్యాన్సిల్ చేసి ప్రయివేటు వ్యక్తుల ద్వారా కొనడం జరిగింది. ఇలా క్యాన్సిల్ చేసి ప్రయివేటు వ్యక్తులకు టెండర్స్ ఇప్పించడానికి గల కారణాలు చెప్పగలరా? ఈ అంశాన్ని శ్రీకాకుళం డి.డి.ఆర్.సి.లో కూడా చెప్పడం జరిగింది. కొనుగోలులో అవకతవకలు జరిగాయని ఆరోపించి సంవత్సరం అయినప్పటికీ ఇంతవరకు సమాధానం రాలేదు. అవకతవకలు జరిగాయని సభ్యులు ఆరోపణ చేశారు కాబట్టి ఒక ఉన్నత స్థాయి విచారణ చేయించడానికి చర్యలు తీసుకోవాలని మంత్రిగారికి విన్నవిస్తున్నాను.

10.30 ము. శ్రీ డి. వెంకటరమణ:– అధ్యక్షా, ఇది ఎడ్యుకేషన్ క్రింద సెంట్రల్లీ స్పాన్సర్డ్ స్కీము. ఈస్కీము క్రింద 1993–94 సంవత్సరంలో సుమారు రూ. 5 కోట్లను కరీంనగర్, నిజామాబాదు, మెదక్, విజయనగరం, నల్గొండ, శ్రీకాకుళం వంటి ఆరు జిల్లాలకు కేటాయించడం జరిగింది. ఇందులో స్టేట్ గవర్నమెంట్ షేర్ రూ. 4 కోట్లు ఉంది. శ్రీకాకుళం జిల్లాకు మొత్తం రూ. 1.27 కోట్లు కేటాయించడం జరిగింది. 181 అప్పర్ ప్రైమరీ స్కూల్స్‌కు సంబంధించి ఒక్కొక్క స్కెన్స్ కిట్ రూ. 2400 చొప్పున రూ. 4.34 లక్షలతో స్కెన్స్ కిట్స్‌ను కొనుగోలు చేయడం జరిగింది. అలాగే స్కెన్స్ ఈక్విప్‌మెంట్ క్రింద 136 హైస్కూల్స్‌కు సంబంధించి రూ. 93 లక్షలు ఖర్చు చేయడం జరిగింది. ఈ 136 స్కూల్స్‌లో స్కెన్స్ ఈక్విప్‌మెంట్ కోసం రూ. 30 వేలు, ల్యాబ్ సదుపాయం లేని స్కూల్స్‌కు రూ. 90 వేల చొప్పున కేటాయించడం జరిగింది. లైబ్రరీ బుక్స్ కోసం 136 హైస్కూల్స్‌లో ప్రతి స్కూల్‌కు రూ. 18 వేల చొప్పున కేటాయించి రూ. 24 లక్షలు ఖర్చు చేయడం జరిగింది. స్కెన్స్ మరియు మేథ్స్ టీచర్స్ ట్రైనింగ్ ప్రోగ్రాము కోసం రూ. 1.34 లక్షలు ఖర్చు చేయడం జరిగింది. అప్పర్ ప్రైమరీ మరియు హైస్కూల్ టీచర్స్‌కు సంబంధించి ట్రైనింగ్ ప్రోగ్రాములను నిర్వహించాం. స్కెన్స్ మరియు మేథ్స్ టీచర్స్‌కు పది ప్రోగ్రాములను నిర్వహించాం. ఆరు ప్రోగ్రాములను అప్పర్ ప్రైమరీ స్కూల్స్‌కు సంబంధించి కూడా ఏర్పాటు చేశాం. దీనికిగాను శ్రీకాకుళం జిల్లాలో రూ. 976 లక్షలు కేటాయిస్తే, రూ. 50 లక్షలు ఖర్చు అయింది. యింకా సుమారు రూ. 46 లక్షలు యిందులో బ్యాలెన్స్ ఉంది.

గౌరవసభ్యులు మాట్లాడుతూ, ఇందులో అవకతవకలు జరిగాయి, డిస్ట్రిక్ట్ పర్చేజింగ్ కమిటీ కాకుండా ప్రైవేటు వ్యక్తులు కొనుగోలు చేశారని ఆరోపించడం జరిగింది. అది వాస్తవం కాదు. డిస్ట్రిక్ట్ కలెక్టర్ అధ్యక్షతలో ఒక డిస్ట్రిక్ట్ పర్చేజింగ్ కమిటీ ఉంది, అందులో లోకల్‌గా ఉండే డిగ్రీ కాలేజీ లేక జూనియర్ కాలేజీకి చెందిన సంబంధిత సబ్జెక్ట్/హెడ్ ఆఫ్ ది డిపార్ట్‌మెంట్ కలెక్టర్‌చే అపాయింట్ చేయబడి మెంబర్‌గా ఉంటారు. ఒక హైస్కూలు హెడ్‌మాస్టర్ ఉంటారు, ప్రైమరీ స్కూలు నుంచి కూడా ఒక హెడ్ మాస్టరుంటారు, బయటి కాలేజీ నుంచి ఒక ప్రిన్సిపాల్ మెంబర్‌గా ఉంటారు, డిస్ట్రిక్ట్ యిండస్ట్రీస్ సెంటర్ నుంచి జనరల్ మేనేజర్ మెంబర్‌గా ఉంటారు, అలాగే డి.ఇ.ఓ.గారు సభ్యులుగా ఉంటారు. 22–3–97నాడు టెండర్స్‌ను కాల్‌ఫర్ చేయడం జరిగింది. డిస్ట్రిక్ట్ పర్చేజింగ్ కమిటీ సభ్యుల సమక్షంలో 5–4–97 నాడు సీల్డ్

టెండర్సును ఓపెన్ చేయడం జరిగింది. లోయెస్ట్ రేట్సును ఎవరైతే కోట్ చేశారో వారికి మాత్రమే వర్క్సును కేటాయించడం జరిగింది. డిస్ట్రిక్ట్ క్వాలిటీ వెరిఫికేషన్ కమిటీ వెరిఫై చేసి స్పేర్స్ ఈక్విప్‌మెంట్‌ను ఒరిజినల్ శ్యాంపిల్స్‌ను అన్నింటినీ కూడా 9-3-98 నాడు సబ్మిట్ చేసిన తర్వాతే వాళ్ళకు వర్క్ ఎలాట్ చేయడం జరిగింది. ఆతర్వాత డిస్ట్రిక్ట్ కలెక్టర్‌గారు 4-5-98 నాడు పేమెంట్ చేశారు. షాపిమార్ స్పెంటిఫిక్ ఈక్విప్‌మెంట్స్, హైదరాబాదు వారికి రూ. 34 లక్షల వర్క్‌ను ఎలాట్ చేశారు. బీటెక్ మేనేజరు, కోఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ వారికి రూ. 25 లక్షల వర్క్‌ను కేటాయించడం జరిగింది. ఇవన్నీ టెండర్స్ ప్రొసిజర్ ప్రకారమే. జిల్లాకలెక్టర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేయబడిన పర్చేజింగ్ కమిటీ వారి టెండరీ విధానానికి లోబడి చేయడం జరిగింది. ఎలాంటి అవకతవకలు జరుగలేదు. కాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో జనరల్ మేనేజర్, డిస్ట్రిక్ట్ యిండస్ట్రీస్ సెంటర్, ప్రొజెక్ట్ డైరెక్టర్, డి-ఆర్-డి-ఎ- ప్రిన్సిపాల్, గవర్నమెంట్ పాలిటెక్నికల్ కాలేజి మొదలైన వారు సభ్యులుగా, ఏర్పాటు చేయబడిన స్క్రీనింగ్ కమిటి కూడా వెరిఫికేషన్ చేయడం జరిగింది. రూ. 50 లక్షల మేరకు కొనుగోలు చేసిన స్పేర్స్ ఎక్విప్‌మెంట్ విషయంలో, ల్యాబ్ ఎక్విప్‌మెంట్ విషయంలో శ్రీకాకుళం జిల్లాలో అవకతవకలకు సంబంధించి డి-ఇ-ఓ-గారు ఎటువంటి కాంపెన్సేంట్స్ రిసీవ్ చేసుకోవడం జరుగులేదు. డి-డి-ఆర్-సి- మీటింగ్‌లో ఈ విషయం మాట్లాడామని గౌరవసభ్యులు చెబుతున్నారు. మాట్లాడితే మాట్లాడి ఉండవచ్చుగాని మాకు ఎటువంటి కాంపెన్సేంట్స్ రాలేదు. ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ ఎటువంటి కాంపెన్సేంట్స్ రిసీవ్ చేసుకోవడం జరుగలేదు. ఫలానా స్కూల్‌లో అవకతవకలు జరిగాయని స్పెసిఫిక్‌గా చెబితే పర్యటన చేసుకోవడానికి, విచారణ చేయడానికి మేము రెడీగా ఉన్నామని మీద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ బి. లక్ష్మణరావు:- టెండర్సును క్యాన్సిల్ చేసిన మాట వాస్తవమా, కాదా?

శ్రీ డి. వెంకటరమణ:- టెండర్స్ ప్రొసిజర్ కూడా యింతకుముందే తెలియజేశాను. డిస్ట్రిక్ట్ కలెక్టర్ ఆధ్వర్యంలో టెండర్సును పిలిచినప్పుడు, షాపిమార్ స్పెంటిఫిక్ ఎక్విప్‌మెంట్, హైదరాబాదువారు పార్టిసిపేట్ చేశారు. బీటెక్ మేనేజరు, డిసిఓ, మార్కెటింగ్ సొసైటీ వాళ్ళు పాల్గొన్నారు. ఎ-పి-ఎస్-టి-సి- లిమిటెడ్, హైదరాబాదు వాళ్ళు 15 లక్షలకు సంబంధించి టెండర్స్‌లో పార్టిసిపేట్ చేసినప్పటికీ, మెటీరియల్ సప్లై చేయలేదు కాబట్టి వారికి పేమెంట్ యివ్వలేదు. ముగ్గురు మాత్రమే టెండర్‌లో పాల్గొన్నారు. టెండర్సును తీసుకొని వాటిని క్యాన్సిల్ చేసి వర్క్సును వేరేవారికి కేటాయించడం జరుగలేదు. ఇది యాక్చువల్‌గా 1994లో గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నుంచి శాంక్షన్ అయితే విజయవాడకు చెందిన స్పెషాలిటు వ్యక్తులు కోర్టుకెళ్ళి స్టే తీసుకొచ్చారు. రెండు సంవత్సరాల పాటు అమౌంట్ హెల్డప్ అయిపోయింది. రెండు సంవత్సరాల తర్వాత కోర్టు స్టేను వెకేట్ చేయించి కొనుగోలు చేయడం జరిగింది. ఖర్చు పెట్టిన అమౌంట్ యింకా రూ. 46 లక్షలు ఉందని మీద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

Mr. Speaker:- Q.No. 57 (7041) is postponed at the request of the Members.

సంప్రదాయ చేపల వేటకు అడ్డంకి

58~

*7864~ సర్వశ్రీ బి.ఎస్.ఎల్. నాయకర్ (సంవర), వి. సుబ్బారావు (ప్రతిపాడు) పశుసంవర్ధక, మత్స్యగారాల శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(ఎ) తూర్పు గోదావారి జిల్లా, కాకినాడ మండలం, పల్లం, వీర్రాయావం గ్రామంలోని సర్వే నెం. 611లో గల పర్రి భూమిలో సంప్రదాయక పద్ధతిలో చేపల వేటను సాగిస్తూ మత్స్యకారులు తరతరాలుగా జీవిస్తున్న విషయం వాస్తవమేనా;

(ఆ) మత్స్యగారాల శాఖ అధికారుల అనుమతి లేకుండా ఆ గ్రామంలో పట్టాల నివ్వరాదను నిషేధపుటుత్తర్వులు వున్నప్పటికీ రెవిన్యూ శాఖ అధికారులు పట్టాలను జారీ చేసిన విషయం వాస్తవమేనా;

(ఇ) ఆ భూమిలో రొయ్యల చెరువులను త్రవ్వడం వల్ల చేపల, రొయ్యల సంపద తగ్గిపోయిన కారణంగా సంప్రదాయక పద్ధతిలో చేపల వేటను సాగిస్తున్న మత్స్యకారులు నష్టపోతున్న విషయం వాస్తవమేనా;

(ఈ) అయినచో, దానిని నివారించుటకు ప్రభుత్వం తీసుకున్న చర్యలేవి?

మత్స్య శాఖమంత్రి (శ్రీ ఎ. చంద్రశేఖర్):- (ఎ) అవునండీ.

(ఆ) 1978 సంవత్సరంలో పట్టాలను జారీ చేయడమయింది. 1978 తరువాత పట్టాలను వేటిని జారీ చేయలేదు. పట్టాల జారీని నిషేధించే ఉత్తరువులను 1984 సంవత్సరంలో జారీ చేయడం జరిగింది. కాకినాడలోని జిల్లాకలెక్టరుగారి 7-11-1984 తేదీగల నెం. డి3/16341/84 జ్ఞాపకాల ప్రకారంగా, 1984లోని నిషేధపు ఉత్తరువుల పుస్తకంలో పల్లం, చిత్తడి భూమిని చేర్చడమయింది.

శ్రీ బి.ఎస్.ఎల్. నాయకర్:- అధ్యక్షా,---

శ్రీ ఆర్. చంద్రశేఖర్‌రెడ్డి:- స్పీకర్ సార్, నాయకర్‌గారు అక్కడి నుంచి (కాంగ్రెస్ పార్టీ సభ్యుల సీట్లలోంచి) మాట్లాడకుండా ఇవకు కేటాయించబడిన/ఎలాట్ చేయబడిన సీట్లో నుంచి మాట్లాడాలని మీరు డైరెక్షన్ ఇవ్వండి.

Mr. Speaker:- It is only a question that he is asking.

Sri D. Nagender:- Thankyou, Sir.

శ్రీ టి.ఎస్.ఎల్. నాయకర్:- అధ్యక్షా, మూడవ క్వశ్చన్‌లో Whether it is a fact that the fishermen carrying out the traditional fishing are sustaining losess as the fish and prawn wealth as decreased due to the digging of prawn tanks in the said land. చాలా యిచ్చిన రిలిన్ పేటీమెంట్‌లో 'అవును' అని అన్నారు, ప్రొహిబిటెడ్ ఆర్మర్ ఉండగా ప్రాన్ కల్చర్ ట్యాంక్స్‌ను తవ్వినా మాట వాస్తవమేనని అన్నారు, వాటిని ఎందుకు రిమూవ్ చేయలేదు, సహజసిద్ధంగా వేపలుపట్టుకొని కొన్నివేల మంది బ్రతుకుతున్న ఆ ఏరియాలో ప్రాన్ చెరువులను రిమూవ్ చేయడానికి మీరు ఎందుకు ప్రయత్నం చేయలేదు, రెండవది ఏమంటే ప్రాన్ కల్చర్‌ని హౌస్ కమిటీ వేశారు, ఆ ఇసుక ప్రాంతంలో, ఈస్ట్ గోదావరిలోని పల్లం, పీర్యాయనం గ్రామాల్లో.....

Mr. Speaker:- You put the supplementary.

శ్రీ టి.ఎస్.ఎల్. నాయకర్:- సార్, నేను క్వశ్చన్ వేస్తున్నాను, ప్రాన్ కల్చర్‌ని ఏర్పాటుచేయబడిన హౌస్‌కమిటీ నేమరీగా వేపలు పట్టుకునే ఆ ఇసుక ప్రాంతంలో ఎటువంటి మార్పులు చేయకుండా దాన్ని యాజ్ యిటీజ్‌గా ఉంచాలని రికమెండ్ చేసిన విషయం వాస్తవమా, కాదా?

మూడవది ఏమంటే ఎ.పి. స్టేట్ ప్రాన్ కల్చర్ యాక్ట్‌ను తయారు చేసి దాన్ని ప్రభుత్వానికి సబ్‌మిట్ చేసిన మాట వాస్తవమా? పరిశీలించి దాన్ని ఎన్ని రోజుల లోపు సభలో ప్రవేశపెడతారు?

10.40 మ. శ్రీ ఎ. చంద్రశేఖర్:- అధ్యక్షా, ఇంతకుముందు ప్రాన్‌కల్చర్ జరిగిన ప్రాంతాలలో ఫిషింగ్ వున్నవారికి అన్యాయం జరుగుతోందన్న ఉద్దేశంతో హౌస్ కమిటీ వెళ్ళి వచ్చిన తరువాత వారికి న్యాయం జరగడానికి ప్రాన్‌కల్చర్‌ను కొంత స్కోప్ చేయడం జరిగింది. మేము తరువాత కలక్టరుగారికి కూడా చెప్పడం జరిగింది. ఒకవేళ ఫారిన్‌లో జరుగుతున్నట్లయితే వెంటనే యాక్షన్ తీసుకోవాలని చెప్పడం జరిగింది. ఇప్పుడు అలాంటి ఇష్యూస్ ఏమీ లేవు.

పత్తిండ జిల్లాలో మిగులు భూముల రిడిస్ట్రిబ్యూషను

59-

* 830:- సర్వశ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి, (నర్సాపూర్), సిహెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల), కె. యాదగిరిరెడ్డి (రామన్నపేట), వంక సత్యనారాయణ, పి. సారయ్య (వార్ధల్):- రెవిన్యూ శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(ఆ) నల్గొండ జిల్లా, దామర చెరువు మండలం, కొత్తపల్లి శివార్లలోని సర్వే నెం. 54/84లో గల 554 ఎకరాల భూమిని శ్రీమతి తిమ్మరాజు రుక్మమ్మ మిగులు భూమిగా ప్రకటించి, భూసంస్కరణల చట్టం క్రింద ఆ భూమిని స్వాధీనమొనర్చిన విషయం వాస్తవమేనా; అయినచో, ఆ భూములు ఎవరి స్వాధీనములో వున్నాయి;

(ఇ) స్వాధీనమొనర్చిన ఆ భూమిని రాశి సిమెంట్ ఇండస్ట్రీస్ వారి పేరన తిరిగి రిజిస్ట్రేషన్ చేసిన విషయం వాస్తవమేనా; అయినచో, సంబంధిత అధికారులపై తీసుకున్న చర్యలేమి;

(ఈ) ఈ విషయమై ప్రభుత్వమునకు ఆర్జీలు అందిన విషయం వాస్తవమేనా; అందుపై తీసుకున్న చర్యలేమి?

రెవెన్యూ శాఖామంత్రి (శ్రీ టి. దేవేందర్‌గౌడ్):– (ఆ, ఆ) లేదండీ.

1973, ఆంధ్రప్రదేశ్ భూ సంస్కరణల (వ్యవసాయ కమతాలపై గరిష్ఠ పరిమితి) చట్టం క్రింద ప్రకటించిన తేదీ నాటికి దామర చెరువు మండలం, కొత్తపల్లి గ్రామం సర్వే నెం. 54లో శ్రీమతి తిమ్మరాజు రుక్మమ్మ ఇప్పటికే ఇతరుల పేరిట భూములను బదిలీ చేసినందున ఆమె పట్టాదారు కాదు. అందువేత, శ్రీమతి తిమ్మరాజు రుక్మమ్మ మిగులు భూములను అప్పగించే ప్రశ్న ఉత్పన్నం కాదు.

మెసర్సు రాశి సిమెంటు లిమిటెడ్, మైనింగు కార్యకలాపాల కోసం దామరచెర్ల మండలం, కొత్తపల్లి గ్రామం సర్వే నెం. 54లో నుండి 662 ఎకరాల 22 సెంట్ల క్విన్వర్ధం గల భూమిని పట్టాదార్లనుండి కొనుగోలు చేసింది.

(ఇ) అవునండి.

సర్వే నెం. 54లోగల భూమిని కేటాయించే నిమిత్తం దామరచెర్ల మండలం, వాడపల్లి గ్రామానికి చెందిన శ్రీ తుమ్మలకాశయ్య గారిమండి ఒక ధరఖాస్తు అందింది. ఆయన అభ్యర్థనను పరిశీలించలేదు.

శ్రీ సిహెచ్. విద్యాసాగర్‌రెడ్డి:– భూసంస్కరణ చట్టం అమలుకి రాకముందు ఆర్డినెన్సులు ఇష్యూ చేశారు. 25 ఎకరాల భూమి మెట్ట, 10 ఎకరాల మాగాణి భూమి రిజిస్టర్ చెయ్యడానికి వీలు లేదు, పేర్లు మార్చడానికి లేదు. ఇతరులకు అమ్మే వీలు లేదు. స్పష్టంగా ఆర్డినెన్సులున్నాయి. వాటిని పరిశీలించండి. సక్రమంగా రావాలంటే ఈ ప్రశ్న వాయిదా వెయ్యాలని కోరుతున్నాను. ఆర్డినెన్సులను చూడండి. అవి ఇష్యూ చేసిన తరువాత మార్చారు. సీలింగ్ ల్యాండ్ క్రిందకు ఈ భూమి వస్తుంది. కనుక కన్ఫిడర్ చెయ్యండి. ప్రశ్న వాయిదా వెయ్యండి.

మిస్టర్ స్పీకర్:- పోస్ట్‌పోన్.

శ్రీ బి. దేవేంద్రగౌడ్:- పోస్ట్‌పోన్‌మెంట్ ఎందుకు? 1954-55లో కాస్ట్రో వారి పేర్లు ఉన్నాయి. వారిని రమ్మనండి. సమాచారం ఇస్తాను.

మిస్టర్ స్పీకర్:- నేను చెప్పడం ఎందుకు? మీరే వారికి చెప్పండి. విఠల్‌రెడ్డిగారూ వారు చెబుతారు. వెళ్లండి.

Q.No. 60 (7344) is postponed at the request of the Members.

జీరో అవర్

శ్రీ ఇ. పుణ్యపరెడ్డి (ఆత్మకూరు):- అధ్యక్షా, ఇది హోం మినిస్టరుగారికి సంబంధించిన విషయం. హోం మినిస్టరుగారు ఉంటే బాగుంటుంది.

Mr. Speaker:- Collective responsibility is there.

Sri P. Ashok Gajapathi Raju:- We are here, Sir.

శ్రీ ఇ. పుణ్యపరెడ్డి:- అధ్యక్షా, రాయలసీమలో, ముఖ్యంగా కర్నూలు జిల్లాలో అసలు లా అండ్ ఆర్డర్ ఉందో లేదో మాకు అర్థం కావడం లేదు. కందువల్ల హోం మినిస్టరుగారు వుంటే బాగుండేది. ముఖ్యమంత్రిగారు వున్నారు. ముఖ్యంగా ఫ్యాక్షనిస్టుల విషయం వచ్చినప్పుడల్లా ముఖ్యమంత్రిగారు తీవ్రంగా స్పందిస్తారు తప్ప పేలు మాత్రం శూన్యం. స్పందించడం మాత్రం తీవ్రంగా స్పందిస్తారు కాని మూడవ కన్ను ఎప్పుడు తెరుస్తారో మాత్రం మాకు అర్థం కావడంలేదు. వారు తొందరగా మూడవ కన్ను తెరిచి ఫ్యాక్షనిస్టులను అంతంచేస్తే బాగుంటుంది. ఎందుకంటే ఈరోజున అక్కడ ఫ్యాక్షనిస్టులు మూడు హత్యలు, ఆరు కాయలుగా దినదినం వర్ధిల్లుతున్నారు.

Mr. Speaker:- You come to the point. It is Zero Hour. Bomb attacks etc., need not be mentioned.

శ్రీ ఇ. పుణ్యపరెడ్డి:- అధ్యక్షా, జీరో అవర్ కాబట్టి చెపుతున్నాను. ఆరు నెలలో కర్నూలు జిల్లాలోనే 150 మంది వంచబడడం జరిగింది. ఈ రోజున తెలుగుదేశం ప్రభుత్వంలో పరిస్థితి ఎట్లా ఉంది అంటే కాంగ్రెస్ పార్టీకి ఒక న్యాయం, తెలుగుదేశం వారికి ఒక న్యాయం జరుగుతోంది. ఈరోజు ప్రాణ హాని వుందని చెపుతున్నా మాకు గన్‌మెన్‌లను ఇవ్వడం లేదు. అవతలి వారికి మాత్రం ఏరకంగా పడితే అరకంగా పోలీస్

ప్రొటక్షన్ ఇస్తున్నారు. ఈరోజు పరిస్థితి ఎంత దిగజారిపోయిందంటే వేలాది మంది యాత్రికులు వచ్చే శ్రీశైలం పుణ్యక్షేత్రంలో సాక్షాత్ ఎం.పి. అయిన భూమా నాగిరెడ్డి గారి అనుచరులు, ఇ.పి. సుబ్బారెడ్డిగారి అనుచరులు గంగుల సుధాకర్‌రెడ్డిగారి మీద ఒకటి కాదు, రెండు కాదు, 20 బాంబులతో దాడిచేసారు. అదృష్టవశాత్తూ మల్లిఖార్జునుడి దయవల్ల అయన బయటపడడం జరిగింది. అయన మీద బాంబులతో దాడిచేయడం ఇది మొదటిసారి కాదు, ఇప్పటివరకు అయనపై నాలుగుసార్లు బాంబు దాడులు జరగడం జరిగింది. ప్రతిసారీ వారికి పోలీస్ ప్రొటక్షన్ ఇవ్వమని గవర్నరుగారికి, ప్రతి ఒక్కరికీ అర్జీ పెట్టుకోవడం జరిగింది. కాని వారికి మాత్రం ప్రొటక్షన్ ఇవ్వలేదు. వారికి ప్రొటక్షన్ ఇవ్వకపోగా అవతలివారికి మాత్రం నలుగురు, నలుగురు, ఎన్నెదు మంది గన్‌మెన్లను ఇవ్వడం జరిగింది. 1986లో ఒకసారి, 1987 లో ఒకసారి వారిపై బాంబులతో ఎటాక్ చేయడం జరిగింది.

Mr. Speaker:- You give notice with regard to certain incidents.

శ్రీ ఇ. ప్రతాపరెడ్డి:- బాంబుల దాడి జరిగింది. లా అండ్ ఆర్డర్ లేదు. మీరు ఈరోజు వరకూ వారికి గన్‌మెన్‌లను ఇవ్వలేదు.

శ్రీ డి. నాగేందర్:- లా అండ్ ఆర్డర్ ఎక్కడ వుంది?

Mr. Speaker:- What is this? What do you want, Mr. Nagender? This is very bad. You cannot react on the Spekaer's words. I am saying that he has mentioned a specific issue. He can speak that issue. But he wants to discuss the issue. That is a different matter.

Sri Gade Venkat Reddy:- He has told about only a specific issue.

Mr. Speaker:- I don't know why Mr. Nagender came in the way.

శ్రీ వి. జనార్ధన్‌రెడ్డి:- ఆవేశంతో లేచారు....

మిస్టర్ స్పీకర్:- ఆవేశం మాకూ ఉంటుంది, That is not correct. You have to follow certain rules.

శ్రీ ఇ. ప్రతాపరెడ్డి:- అధ్యక్షా, ఈరోజున జనియన్‌గా ఎవరికైతే ప్రాణహాని వుందో వారికి గన్‌మెన్లను ఇవ్వడంలేదు కాని రౌడీ షీటర్లకు, తెలుగుదేశం కార్యకర్తలకు, నాయకులకు ఒక్కొక్కరికి ముగ్గురేసి, నలుగురేసి చొప్పున గన్‌మెన్లను ఇస్తున్నారు. మేము చెప్పేది ఏమిటంటే ఎవరికైతే ప్రాణహాని వుందో వారికి పోలీస్ ప్రొటక్షన్ ఇవ్వాలని హైకోర్టు క్లియర్‌గా చెప్పింది. వారు కంప్లెయింట్ చేస్తే అవతలి వారి బెయిల్‌ను కేన్సిల్ చేయాలని కూడా చెప్పింది. కాని అది అమలుజరగడం లేదు...

Mr. Speaker:- Confine to the issue, please.

శ్రీ ఇ. ప్రతాపరెడ్డి:- సుభాష్‌రెడ్డిగారి మీద బాంబుల దాడి జరిగిందని చెపుతున్నాను, లా అండ్ ఆర్డర్ లేదని చెపుతున్నాను. ఈరోజున పోలీస్ ప్రొటక్షన్ కావాలని చెప్పిన తరువాత కూడా ప్రొటక్షన్ ఇవ్వడంలేదు. కాని అవతలివారికి మాత్రం నలుగుర్నైదుగురి చొప్పున గన్‌మెన్లను ఇస్తున్నారు. దాడికి పాల్పడిన వారిపై గతంలో కూడా రెండు, మూడు కేసులు ఉన్నాయి. ఇప్పుడు జరిగిన కేసులో కూడా ఎఫ్.ఐ.ఆర్‌లో వారి పేరు క్లియర్‌గా ఉంది. కాని వారిని ఇంతవరకూ అరెస్టు చేయలేదు. మేము ప్రొటక్షన్ అడిగినప్పుడు మాత్రం ఇవ్వడంలేదు. ఈనాడు కర్నూలు టిల్లాలో 150 మంది చనిపోతే నా ఆత్మకూరు నియోజకవర్గంలోనే 45 మంది చనిపోవడం జరిగింది. అవతలి వారు ఒక్కొక్కరికి ఎనిమిదేసి, తొమ్మిదేసి మంది చొప్పున గన్‌మేన్లను ఇస్తుంటే వారు సారా వ్యాపారం చేస్తున్నారు, ఫారెస్టు ప్రొడ్యూస్‌ను దోచుకొంటున్నారు. ముఖ్యమంత్రి గారు ఎప్పుడు స్పందిస్తారో, ఎప్పుడు ఆక్షన్ తీసుకొంటారో అర్థం కావడంలేదు...

మిస్టర్ స్పీకర్:- ఎనీథింగ్ ఫ్రం ది గవర్నమెంట్?

(ఇంటరప్షన్స్)

శ్రీ ఇ. ప్రతాపరెడ్డి:- మేము అడిగేది ఒక్కటే. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఒక మంచి ఆఫీసర్‌ను పోస్టింగ్ చెయ్యండి. డైరెక్ట్‌గా మాకు ఒక ఐ.పి.ఎస్. ఆఫీసర్‌ను పెయ్యండి. సీనియర్ ఆఫీసర్స్‌కి కొదవ లేదు. ట్రాన్స్‌ఫర్ చేస్తారు. ముగ్గురు ఎస్.పిలు మారారు. కన్‌ఫర్మ్ ఎస్.పి. కావాలి. వారు ఎప్పుడు ఎక్కడ ఉంటారో తెలియదు. ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా వెంటనే మంచి ఎస్.పి.ని పోస్టు చెయ్యండి. కంప్లయింట్ ఇచ్చిన వెంటనే బెయిల్ క్యాన్సిల్ చెయ్యాలని ఉంది. ఇచ్చిన తరువాత కూడా బెయిల్ క్యాన్సిల్ చెయ్యడం లేదు. ప్రొటక్షన్ ఇవ్వడం లేదు. అంతే కాదు. ముగా నాయకులను అంతం చెయ్యాలనే చిత్తశుద్ధి ఉంటే సెపరేట్‌గా కోర్టులు పెట్టండి. స్పీడీ డిస్పోజల్ చెయ్యండి. బెయిల్ మీద 10, 12 సంవత్సరాలయినా ఒక్కొక్కరు ఉండి ట్రయల్ కాకపోతే, విట్‌నెస్‌లు పోబయిల్ అవుతున్నారు. సరెండర్ అయిపోతున్నారు. ఎన్ని రోజులు ఈ రకంగా తప్పించుకొని తిరగాలి?

Mr. Speaker:- It relates to judiciary. Anything from the Government?

(ఇంటరప్షన్స్)

10.50 శ్రీ ఇ. ప్రతాపరెడ్డి:- అధ్యక్షా, ఎం.ఎల్.ఏ. ప్రాపర్టీ పోతే రికవరీ చేసే గతి ఉ. లేదు. రికవరీ చేయడం లేదు. ఈరోజు ఇన్సాల్వెన్సీకి బలికాయిపోతున్నారు. సి.ఎం. రియాక్ట్ అయితే బాగావుంటుంది....

Mr. Speaker:- You gave one topic. Please confine to that.

శ్రీ ఇ. ప్రతాపరెడ్డి:- ముఠా నాయకులతో ఫ్యాక్షనిజంతో జనం వస్తుంటే, అది అంధ్రాలకు స్వరాంధ్రప్రదేశ్ మాత్రం కాదు...

(కాంగ్రెసు పార్టీ సభ్యులంతా సి.ఎం.గారు సమాధానం చెప్పాలని డిమాండు చేశారు.)

(ఇంటరప్షన్స్)

Mr. Speaker:- No, it is left to the Government. I cannot insist any particular Minister to answer. Let the Minister say.

Sri P. Ashok Gajapathi Raju:- Sir, if the Hon'ble Members sit down, I can say what I want to say...

(Interruptions)

Mr. Speaker:- It is left to the Government. I cannot compel. You have raised the issue. It is left to the Government.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- కాంగ్రెసు కార్యకర్తలకు రక్షణ లేదు. జవాబు చెప్పమనండి?...

Mr. Speaker:- I cannot insist; you cannot insist. It is left to the Government. కావాలంటే 304 నోటీసు ఇవ్వండి?Puvvada-Nageswr Rao Garu...

Sri J.C. Diwakar Reddy (Tadipathri):- The Chief Minister is present. Let him answer.

Mr. Speaker:- This is Zero Hour. You raised one particular issue to which he replied. You cannot get answer during Zero Hour. Everyday this is not correct, Janardhan Reddy Garu. Why do you stall the business? You raised the issue. If you want to discuss you give notice. You cannot demand. It is left to the Government whether to answer or not. It is left to the Government as to who has to answer from the Government.

(ఇంటరప్షన్స్)

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- మొన్నవే రమేష్ అనే కార్యకర్తను చంపడం జరిగింది సార్. ఆ అండ్ కర్నూల్ ఎక్కడ వుంది సార్....

Mr. Speaker:- Everyday this should not be the activity. Every day you cannot kill the time of the House. This is Zero Hour.

శ్రీ జె.సి. దివాకర్‌రెడ్డి:- ముఖ్యమంత్రిగారు చెప్పాలి?...

(ఇంటరప్షన్స్)

శ్రీ ఇ. ప్రతాపరెడ్డి:- సుధాకర్‌రెడ్డికి రక్షణ కల్పిస్తారా లేదా?...

Mr. Speaker:- This is Zero Hour. You cannot do like that.

శ్రీ ఇ. ప్రతాపరెడ్డి:- రోజూ ఎలాగో చేస్తూవోతే ఎట్లా సార్..

మిస్టర్ స్పీకర్:- ఇదే యూజీ నాథ్ కరెక్ట్. నాగేశ్వరరావుగారు మీరు మాట్లాడండి.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- మా ఇష్యూ మీద జవాబు చెప్పమనండి సార్...

(ఇంటరప్షన్స్)

Mr. Speaker:- Please give notice under rule 304 or under rule whichever you want. If you want to discuss, please give notice. You cannot prolong the issue like this. This is not correct. Already we are going to approach 11^{o} clock. Please co-operate with the Chair. Government is not inclined to answer during Zero Hour.

శ్రీ కె. ప్రకాష్‌రెడ్డి (అలంపూర్):- 5 లక్షల పాపర్లు వోటే ఇప్పటివరకు రేకవరి లేదు. రక్షణ లేదు.

శ్రీమతి కొమిరెడ్డి జ్యోతిదేవి:- లా అండ్ ఆర్డర్ లేదు అధ్యక్షా.

శ్రీ కె. ప్రకాష్‌రెడ్డి:- 120 మంది పనిచేయారు సార్.

Mr. Speaker:- It is left to the Government. I cannot compel during Zero Hour. You discuss under different head. Answer cannot be given during Zero Hour. They have noted the point. If you want to discuss, you give notice. You cannot shall the proceedings of the House. It is not correct. Let the people see what you are doing here. You give notice under different head. We will admit.

(ఇంటరప్షన్స్)

శ్రీ జె.సి. దివాకర్‌రెడ్డి:- జీరో అవర్ అయితే ఏమిటండి? రక్షణ లేదు.

Mr. Speaker:- For Zero Hour mention there would not be any advance notice. You discuss law and order problem separately, not now.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- వీముషానికి ఒక మర్డర్ అవుతోంది..

Mr. Speaker:- Every day this is not correct. In the initial stage, by giving adjournment notion you wasted 15 minutes. Now you wasted 15 minutes.

Sri Puvvada Nageswara Rao:- Sir, you must give protection to me. You are calling me again and again...

(ఇంటరప్షన్స్)

శ్రీ కె. ప్రకాశ్‌రెడ్డి:- 120 మంది చనిపోయారు సార్...

మిస్టర్ స్పీకర్:- పి. నాగేశ్వరరావుగారు....

Sri Puvvada Nageswara Rao:- I am standing. You must give me protection. How can I go on record? The House is not in order. You have to put the House in order. How many times I have to rise?

(Interruptions)

Mr. Speaker:- I am not permitting you. Please take your seats. Even if you waste one hour, I don't permit. It is not correct. Everyday you cannot do like this. I am sorry. I don't allow the Government to answer if you do like this. Other members are forgoing their right. You are not only the members in the House. Other members are there. Whenever law and order subject comes, you discuss, and demand.

శ్రీ ఇ. ప్రకాశ్‌రెడ్డి:- ఎంతోమంది అమాయకులు చనిపోతున్నారు.

Mr. Speaker:- This is Zero Hour. What is this? Several times you take 10 minutes and 20 minutes. We have got only five hours. How can you save the time of the members?

Sri Gade Venkat Reddy:- Sir, I am not going into any controversy...

(Interruptions)

Mr. Speaker:- That is a different issue. What he has raised is a different issue. You cannot divert the issue and

you want to speak on law and order. Law and order is not a small issue to discuss in the Zero Hour. Every time you stall the proceedings for 15 minutes. Protection is a different thing. Leaders are expected to solve the problem.

(Interruptions)

11.00 I am very sorry. That is a different issue.
ఉ.

Sri Gade Venkata Reddy:- Sir, I want to make a submission. It is true that this issue would not have been raised in the Zero Hour. It is also true that the Government, in the Zero Hour, is not bound to answer such issues. I entirely agree with that. But my submission here is, this case is different. Law and order is not there in Kurnool Dist. Bomb attacks are freely being carried out. ఆ అంశం చర్చకు సంబంధించి ముఖ్యమంత్రిగారు ఉన్నారు. గలాటా చెయ్యాలని కాదు. పశ్నం లేకుండా పోయింది. రేపయినా స్టేట్‌మెంట్ ఇవ్వండి.

We expect the Government to take some constructive action. They are not expected to be in a position to say that we will answer it tomorrow. Sir, Security is required and we are demanding it.

Mr. Speaker:- You know that issues raised in the Zero Hour would be answered by the Government within 7 days. So, the answer will be given within 7 days. For that you are not supposed to make any allegation. If you do not receive the same within 7 days, then let me know the same. I will ask the concerned Minister.

Sri Gade Venkata Reddy:- Sir, particularly an issue with regard to security has been raised, the Government should be in a position to answer that. They have to react on that. Instead of that, they are telling that we have noted it down and we will look into that. Sir, then what is the use of Zero Hour. Therefore, let us scrap the Zero Hour and do away with it. Sir, you have to come to our rescue.

Mr. Speaker:- If you fell like scrapping the Zero Hour, I have no objection for that.

శ్రీ గాది వెంకట రెడ్డి:- సి.ఎం.గారు రియాక్ట్ కావట్లు. అయన రియాక్ట్ అయితే కావట్లనే కాదు. ఇది రా అండ్ ఆర్డర్‌కు వెంబడిది. నేను ఇన్‌సిస్ట్ చెయ్యడం లేదు.

Mr. Speaker:- That is why, what I am telling is, if you do not get the answer within 7 days, then bring the same to my notice. I will ask the concerned Minister.

Sri Gade Venkata Reddy:- Sir, it is matter of serious concern. Law and order is under the control Chief Minister, So, he can understand our anxiety and answer the issue in the interest of security and justice.

Mr. Speaker:- It is left to the Government.

Sri P. Ashoka Gajapathi Raju:- Sir, you were kind enough to call me five times. During those five times, each time, more Members raised from the other side and made noises adding to the confusion. Sir, Parliamentary Democracy itself was made a mockery. That is why sir, my submission is, you have already given a ruling. Not only Government but all the Members of the House have to abide themselves by that ruling. Sir, when an issue was raised in Zero Hour, it has to be answered within 7 days. But pre-supposing something and protesting against that is uncalled for in a parliamentary Democracy and should be totally condemned.

(Interruptions)

Mr. Speaker:- Have you noted down the issue?

Sri P. Ashoka Gajapathi Raju:- Yes Sir, I had noted it down. The issue is that there is a faction violence going on

in this place. There are some apprehensions that security is not provided to some persons. Sir, all this has been noted down.

(Interruptions from Congress Party Benches)

Mr. Speaker:- You can raise the issue on different occasions.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- మేము ప్రొటెస్ట్ చేస్తాము ఇట్లా అయితే.

మిస్టర్ స్పీకర్:- ఏం ప్రొటెస్ట్?

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- రాయలసీమలో రోజూ మర్డర్స్ జరుగుతున్నాయి.

Mr. Speaker:- What is your protest?

(Interruptions)

Let your Leader protest on your behalf.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, రాయలసీమలో రోజూ పది మర్డర్స్ జరుగుతున్నాయి. మొన్ననే పుట్టపర్తిలో శర్మ అనే యువజన కాంగ్రెస్ నాయకుడిని...

మిస్టర్ స్పీకర్:- డిఫరెంట్ ఇష్యూకి ఎందుకు వెడుతున్నారు?

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- శాంతి భద్రతలు అసలే లేవు. దీనికంటే అన్యాయంగా ఉంది. ముఖ్యమంత్రిగారు ఇక్కడ కూర్చుని కూడా జవాబు ఇవ్వలేకపోతున్నారంటే, అసమర్థత అర్థం అవుతోంది. సుభాష్ రెడ్డి అనే అతను శ్రీశైలం భ్రమరాంబ మల్లికార్జున స్వామి వద్దకు వెడుతుంటే బాంబులు వేశారు. భూమా నాగిరెడ్డి, ఎం.పి. ఫాలోయర్స్ అని పేర్లు చెప్పినా, ఇప్పటి వరకూ అరెస్టు చెయ్యలేదు. సుభాష్ రెడ్డికి ప్రొటెక్షన్ ఇవ్వడం లేదు. ఈ విధంగా కాంగ్రెస్ కార్యకర్తలను చంపుతూ పోతుంటే, నోటికి వచ్చినట్టు మాట్లాడితే ఎట్లా? అసెంబ్లీలో అడిగినా, రక్షణ కల్పించలేని పరిస్థితి అయితే ఎట్లా? ఏ రియాక్షన్ లేదు. ఈమధ్యకూడా 8 మందిని దారుణంగా హత్య చేశారు. హత్య చేసిన వారికి 8 మంది గన్‌మెన్‌ను ఇచ్చారు. ప్రభుత్వానికి చలనం లేదు. స్పందన లేదు. కాళ్ళు, చేతులు కట్టుకుని ప్రభుత్వం కూర్చుని ఉంది. ప్రభుత్వ వైఖరికి, మంత్రుల వైఖరికి నిరసనగా వాకవుట్ చేస్తున్నాము.

(కాంగ్రెస్ పార్టీకి చెందిన సభ్యులు వాకవుట్ చేశారు.

శ్రీ పి. అశోకగజపతి రాజు:– నేను ఎవరి మీద ప్రివిలేజ్ మోషన్ ఇవ్వాలి అధ్యక్షా? జీరో అవర్ మెన్షన్ అంటే అర్థం ఏమిటి? మేటర్స్ ఫర్ గవర్నమెంట్ దృష్టికి తేవాలి. But this provision cannot be utilised to glorify factionalists. Factionalists are condemned everywhere. There are not two things about it. Sir, what is this? They are demanding an answer pre-supposing something and protesting against it. Sir, is this democracy? Sir, this is nothing but violation of your ruling Sir.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు:– అధ్యక్షా, నేను నా పాయింటు మూడు నిమిషాలలో చెబుతాను. క్లుప్తం చెయ్యమని చెప్పాను. ముఖ్యమంత్రిగారు సభలో ఉన్నారు. వారు కూడా వినాలి. రియాక్ట్ కాకపోయినా, ఫరవాలేదు. ముఖ్యమంత్రిగారు అన్నారు. నేను నిర్ఘాంతపోను, ఇతరులను నిద్రపోనివ్వను. 'అంటారు. వర్క్ కల్చర్ కలగడానికి పదే పదే 'నా బాధ్యత' అని చెబుతున్నారు. పాల్వంచలో 1250 మెగావాట్ల కె-బి-పి-ఎస్ ముఖ్యమంత్రిగారి చొరవ వల్ల కానే. అక్కడి ఇంజినీర్ల పనితనం వల్ల కానీ, కార్మికుల నిబద్ధత వల్ల కానే అనుకున్న దానికంటే ఎర్లీగా కంప్లీట్ చేశారు. 500 మెగావాట్ల ఈ కష్ట కాలంలో మన రాష్ట్రంలోని ఎ-పి-ఎస్ ఇ-బికి దత్తత చేశారు. అందులో పని చేసే కార్మికులు సహజంగా ఎక్స్‌పెక్ట్ చేసేది సి-ఎం-గారు రివార్డ్‌ను ఇస్తారని మూడు నెలల ముందు 5 వందల మెగావాట్ల విద్యుత్ ప్రొడ్యూస్ చేసినందుకు రివార్డ్‌ను ఇవ్వకపోగా....

(ఇంటరప్షన్స్)

అధ్యక్షా, హౌస్ అర్డర్‌లో లేదు.

(బెల్)

(ఇంటరప్షన్స్)

హౌస్ అర్డర్‌లో లేదని మళ్ళీ చెబుతున్నాను.

మిస్టర్ స్పీకర్:– (అధికార పక్ష సభ్యులను కొందరిని ఉద్దేశించి) దయచేసి కూర్చోండి.

Sri P. Ashoka Gajapathi Raju:– Sir, the same advice should be given to all Party Members.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు:– మేము ఎప్పుడూ జాగ్రత్తగానే ఉంటాము.

మిస్టర్ స్పీకర్:– రామకృష్ణగారు ఇప్పుడే వచ్చారు. అందుచేతనే చెబుతున్నారు. ప్రివిలేజ్‌లో ఉంటే చెప్పవచ్చు కానీ మామూలుగానే...

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు:– కె·టి·పి·ఎస్‌లో అదనపు ఉత్పత్తి కోసం ముఖ్య మంత్రిగారు ప్రత్యేక శ్రద్ధ పట్టి, చేసిన కారణంగా, అక్కడి కార్మికులు ఉత్పత్తిలో భాగస్వాములయి, శ్రమ చేసి, చాలా మంది చనిపోయినా, ప్రమాదాలు జరిగినా సరే ఎర్లీ కమెన్స్‌మెంట్‌కు బాధ్యత వహించారు· 5వ స్టేజీలో పని ఇంకా ఉంది· పనికి అవకాశం ఉన్న బోట కార్మికులకు వీలయితే బృతి కల్పించే అవకాశం ఇవ్వాలని, ప్రభుత్వం, ఎ·సి·ఎల్ అర్డర్ ఇచ్చారు· ముద్దనూరులో సేం యార్డ్‌స్టిక్ మీద 900 మందిని రెగ్యులరైజ్ చేశారు· దాని గురించి ఇప్పుడు నేను అడగడం లేదు· అక్కడ పని చేసే వారికి, పని ఉన్నప్పుడు , పని కల్పించడానికి ఇష్టపడని ప్రత్యేక పరిస్థితి ఉంటే, 17వ తేదీ నుంచి 20 మంది ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్నారు· కె·టి·పి·ఎస్·లోని 5వ స్టేజీలో డి–స్టేషన్ 11·10 కాలిపోయింది· అయితే దానిని పెంటనే ఉత్పత్తిలోకి తీసుకొని వచ్చిన కార్మికులకు ఉ· నివారు ఇవ్వకపోగా, నేను నిద్రపోను, అధికారులను నిద్రపోనివ్వను అనే సి·ఎం·ను ఆదర్శంగా తీసుకొని వాళ్లు నిద్రాహారాలు లేకుండా··· సార్, సి·ఎం·గార్లు ఏదో కామెంట్ చేస్తున్నారు, వారు పాకిటిపిగా స్పందిస్తే, నాకేమి అభ్యంతరం లేదండి: జీరో అవర్ కాబట్టి నోట్ చేసుకున్నా పరవాలేదు· I am not going into that. మీరు నోట్ చేసుకొంటే మంచిదే· మీ ప్రభుత్వాన్ని కలెక్టివ్‌గా నోట్ చేసుకొంటే మంచిదని కోరుతున్నాను· 8 రోజుల నుండి కార్మికులు నిరాహారదీక్ష చేస్తున్నారు·There is the Court Order. ఎ·సి·ఎల్· అర్డర్ ఉంది· మీరు మీ బాధ్యతలు నిర్వర్తించకపోవడం వల్ల కార్మికులు ఇబ్బంది పడే పరిస్థితి వచ్చింది· కాలిపోయిన స్టేషన్‌ను పునరుద్ధరించడానికి శ్రమపడిన కార్మికుల్లో అర్హత కల్గిన వారికి, ఐ·టి·ఐ· పాలిటెక్నిక్ ఎవరయితే పాస్ అయ్యారో, కోర్టు అర్డర్ మేరకు ఇంప్లిమెంట్ చేయడానికి మీరు ప్రయత్నం చేయకపోతే, ఆమరణ నిరాహార దీక్షలో కుర్చొన్న వాళ్లు వచ్చిపోతారు· మొత్తం కె·టి·పి ఎస్· బంద్ అయిపోయి పరిస్థితి వస్తుంది· నేను ఆందోళనతో చెపుతున్నాను· అది రాక ముందే మీరు పాపర్ స్టెప్ప తీసుకొని, వారి సమస్యల్ని పరిష్కరించమని కోరుతున్నాను· వారిని డిస్టర్బ్ చేయడం నాకు కూడ ఇష్టం లేదు· మరీ మరీ నేను కోరేది ఆ కార్మికులకు ప్రాణ్యామ్నాయం చూపించాలని, కోర్టు ఆర్డర్ ప్రకారం· ఈ ప్రభుత్వం తన విధి నిర్వహణలో బాధ్యతగా వ్యవహరించమని మీ ద్వారా ఈ ప్రభుత్వాన్ని కోరుతున్నాను· ఆ కార్మికులు తమ దీక్షను ఉపసంహరించుకొనేందుకు దయచేసి సహకరించమని మీ ద్వారా కోరుతున్నాను· వారి యాక్షన్, రీయాక్షన్ ఏమిటో చెప్పమనండి· నాకేమి అభ్యంతరం లేదు· But proper answer should be there.

శ్రీ కె· రామచంద్రరాజు:– గౌరవ సభ్యులు చెప్పిన వివరాలను నోట్ చేసుకొన్నాను· తప్పనిసరిగా వారి చెప్పిన విషయాల్ని పరిశీలిస్తాను·

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు:– సార్, నేను ఏమి చెప్పానండి· నేను పలాన విషయం చెప్పానని, దాని మీద చర్య తీసుకొంటామని చెప్పండి· పరవాలేదు· వారు నోట్ చేసుకొన్నామని అంటున్నారు· Can he repeat what I had actually asked for. Does he know that?

శ్రీ కె. రామచంద్రరాజు:– సార్, వారు చెప్పిన ప్రతి అక్షరాన్ని కూడ నోట్ చేసుకొన్నాను

శ్రీ ఫువ్వాడ నాగేశ్వరరావు:– ఇలా సింపుల్‌గా నోట్ చేసుకొన్నానని చెపితే, ఆ విధంగా జీరో అవర్ మూకరీ కయితే బాగాలేదండి. I am very sorry to say like that. I do not want any reaction.

శ్రీ ఎస్. పంచ్రిబాబునాయుడు:– జీరో అవర్‌లో రేయిజ్ చేసిన అంశం మీద వారం రోజుల్లో రిప్లయి వస్తుందని గౌ. స్పీకరుగారు, లెజిస్లేటివ్ అఫేర్స్ మినిస్టర్. అందరూ మినిస్టర్స్ చెప్పారు. ఏదయితే నోట్ చేసుకొన్నారో, దాని గురించి వారం రోజుల్లో రిప్లయి పంపించడానికి మినిస్టర్స్ నిర్ణంగా ఉన్నారు. అంతేగాని, ఏమీ నోట్ చేసుకొన్నారు, ఏమి వ్రాసుకొన్నారో చెప్పండి అని అడిగే పరిస్థితి రావడం దురదృష్టకరం. రామచంద్రరాజుగారినే సందేహించే పరిస్థితి వస్తే, ఇక మేరు ఎవరిని సందేహించకుండా ఉంటారు. వారి యొక్క సిన్సియారీ్టని క్వశ్చన్ చేయవలసినవసరం లేదు. ఏమి వ్రాసుకున్నారు, ఎట్లా వ్రాసుకున్నారు, సాగా ఫాలో అయ్యారా లేదా అవన్నీ అడిగితే చాల కష్టాలు వస్తాయి.

శ్రీ ఫువ్వాడ నాగేశ్వరరావు:– నేను ముందే చెప్పాండి. వారు రియాక్ట్ అయినా, కాకపోయినా చెప్పవలసిన బాధ్యత నా మీద ఉంది. ఒక ఫ్లోర్ లీడరుగా అడిగాను. లీడర్ ఆఫ్ ది హౌజ్ రియాక్ట్ అయినా పరవాలేదు, కాకపోయినా పరవాలేదు. వారు ఇచ్చిన వ్యేరణ, వారి స్ఫూర్తితోనే అక్కడి కార్మికులు రాత్రింబగళ్ళు పనిచేసి రివ్వే చేశారు. నోట్ చేసుకొన్నాననే చెప్పకపోతే, కె.టి.పి.ఎస్. గురించి వ్రాసుకొన్నాను, వీ విల్ అటెండ్ టు దట్ వర్క్ అని చెప్పవమ్ము కదండి. మీరు నోట్ చేసుకోవడానికి మాలాంటి వాళ్ళు చెప్పనవసరం లేదు.

Sri N. Chandra Babu Naidu:– This is a responsive Government. మీరు చెప్పిన వివరాలన్నింటిని పరిశీలించడం జరుగుతుంది. మీరు చెప్పినవే కాకుండా, ప్రజలు చెప్పినవి, పేపర్స్‌లో వచ్చినవి కూడ నోట్ చేసుకొంటున్నాం. ప్రజా ప్రతినిధులు చెపితే ఇంకా ఎక్కువగా నోట్ చేసుకోవడం, ఫ్లోర్ లీడర్స్ అయితే ఇంకా కొద్దిగా వేయిట్ ఇచ్చి ఎట్లా పరిష్కారం చేయాలో చేస్తాం. ఏమి వ్రాసుకొన్నారని మీరు క్వశ్చన్ చేస్తే మాత్రం బాధాకరం. ఈ అసెంబ్లీని ఏ విధంగా ఉపయోగించుకొంటున్నారో మీకు తెలుసు. ప్రతి రోజు రావడం, జీరో అవర్ తీసుకొని, ముడేసి గంటలు డిస్టర్బ్ చేయడం, అక్కడి నుండి వాకౌట్ చేయడం వంటి చర్యలను పాల్పడే పార్టీలు కూడ ఉన్నాయి. ఇక్కడ ఎక్కువుగా మాట్లాడి, వాకౌట్ చేస్తే ప్రజలు మెచ్చుకొంటారని అనుకొంటున్నారు. అది కరెక్టు కాదు. మీరు ప్రజా సమస్యలు రేయిజ్ చేస్తే డెఫినెట్‌గా మేము వ్రాసుకొని, డెఫినెట్‌గా దానిపై చర్య తీసుకొంటాం. అయితే కొద్ది మంది దానిని కూడ రాజకీయం చేసే విషయంలో మేము కూడ ఆలోచిస్తున్నాం. సభా సమయాన్ని పద్ధినియోగం చేసుకోవడానికే సిన్సియర్‌గా వ్రాసుకొని రిప్లయి పంపిస్తున్నాం. కాబట్టి మీకు కూడ మళ్ళీ ఇన్‌ఫర్మేషన్ ఇస్తాం.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు:– అధ్యక్షా, మేము సభా సమయాన్ని దుర్వినియోగం చేశామంటున్నారు. ఇ యామ్ సారీ. మేము సద్వినియోగం చేశామో, దుర్వినియోగం చేశామో ప్రజలే చూస్తున్నారండి. వారి ఇష్టానికే వదిలిపెడుతున్నాం. బాధ్యత కల్గిన ప్రజాస్వామ్య వ్యవస్థలో ఒక ప్రతిపక్షంగా మా బాధ్యతలను నిర్వర్తిస్తున్నామే తప్ప, దుర్వినియోగం చేయడం లేదు. ప్రభుత్వానికి తెలుపవలసిన విషయాన్ని తెలియచేస్తున్నాం, ఒకవేళ మీరు ప్రత్యేకంగా ఒక పార్టీ పేరు పెట్టి వారు జీరో అవర్‌ను దుర్వినియోగం చేస్తున్నారు అనాలంటే, We are happy Sir.

శ్రీ ఎస్. వంద్రబాబునాయుడు:– నాగేశ్వరరావుగారు బాల కమీష్యనీలో ఉన్నారు.

Sri Puvvada Nageswara Rao:– Sir, I am totally in senses. What I mean to say is CPI is not misutilising the Zero Hour. I am going on record and telling this.

శ్రీ ఎస్. వంద్రబాబునాయుడు:– నేను స్పష్టంగా చెప్పాను. మేము మిమ్మల్ని అనలేదు. వేరే పార్టీకి చెందిన కొందిమంది అని చెప్పాము. నిన్న, ఈ రోజు మాస్ మీకే అర్థం అవుతుంది. జీరో అవర్‌లో లా అండ్ కర్ర్. లేకపోతే ఇంకొక విషయాన్ని, తీసుకోవడం, మూడేని గంటలు గొడవ చేయడం, అక్కడ నుండి పోడియం దగ్గరకు రావడం, అక్కడ నుండి లేని పోని ఇష్యూస్‌కి పోవడం, వాకౌట్ మేసే సంప్రదాయాలు తీసుకొని వస్తున్నారనే ఉద్దేశ్యంతో చెప్పాము. కాబట్టి మేరు చెప్పిన అంశం మీద ఏమి యాక్షన్ తీసుకొన్నామో మళ్ళీ మీకు రిప్లయ్ పంపిస్తాం. పెద్ద వాళ్ళందరూ ఇక్కడ ఉన్నారు. మీకు తెలుసు ఇంతకుముందు సెషన్ ఎట్లా ఉండేదో, ఇప్పుడు ఏ మాదిరిగా ఉందో తెలుసు. సభా సమయం దుర్వినియోగం కాకుండా, ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రయత్నం చేద్దామని చెప్పి, సిన్సియర్‌గా రిప్లయ్ ఇస్తున్నాం. I am also telling the same to my cabinet colleagues. కాబట్టి, జీరో అవర్‌లో ఎవరయితే రేయిజ్ చేస్తారో వాటి మీద తప్పకుండా రిప్లయ్ పంపడానికి వర్యలు తీసుకొంటాం.

శ్రీ సిహెచ్. రాజారెడ్డి (జమగామ):– అధ్యక్షా, ఇది పంచాయితీరాజ్ శాఖ అధీనంలో ఉన్నటువంటి జిల్లా పరిషత్, మండల పరిషత్‌ల హైస్కూల్స్‌లో పనిచేస్తున్న స్వీపర్ల సమస్య. రాష్ట్ర వ్యాప్తంగా వీళ్ళు ఏడెనిమిది వేల మంది ఉంటారు. వీరంతా దీర్ఘకాలంగా 10, 15 సంవత్సరాలుగా పనిచేస్తున్నారు. వీరిని ప్రభుత్వం పార్ట్ టైమ్ స్వీపర్స్‌గా గుర్తిస్తూ అనేక జీ.ఓ.లున్నాయి. వాళ్ళు వాస్తవానికి పార్ట్ టైమ్‌గా చేయడం లేదు. ఫుల్ టైమ్‌గానే చేస్తున్నారు. మూడు సంవత్సరాల క్రితం హైస్కూల్స్‌లో పనిచేసే స్వీపర్స్‌కు నెలకు 500 రూ.లు, ప్రైమరీ స్కూల్స్‌లో పనిచేస్తున్న స్వీపర్స్‌కు 600 రూ.లుగా వేతనం నిర్ణయించారు. అయితే వారు ఎంత కాలంగా పనిచేస్తున్నా, వారికి ప్రమోషన్స్ లేవు. కనీసం అటెండర్స్‌గా అయినా ప్రమోషన్ ఇవ్వాలని వెళ్ళి వారు కోరుతున్నారు. ఇటీవలనే వాళ్ళు వరంగల్‌లో సమావేశం అయ్యారు. రెండు

సంవత్సరాలుగా జీతాలు ఇవ్వని మండలాలు కూడ కొన్ని మా జిల్లాలో ఉన్నాయి. అందుచేత వారికి పే స్కేల్స్ ఇస్తే, నెలకు కనీసం 1500 రూ.ల వేతనం చెల్లించాలి. ఆ జీతాలను కూడ కంటింజెంట్ ఫండ్ నుండి తప్పకుండా ప్రతి నెల చెల్లించే విధంగా చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది. 1997 సం.లో. జి.ఓ. 112 రిలీజ్ చేశారు. అందులో 10 సంవత్సరాలుగా పనిచేస్తున్న వారిని రెగ్యులర్ పోస్టుల్లో అబ్జార్వ్ చేయాలని ఆదేశించినా, అది ఇంప్లిమెంట్ చేయడం లేదు. అదే విధంగా జి.ఓ.నెం. 433 నాలుగు సంవత్సరాల క్రితమే రిలీజ్ చేసినా, దానిని కూడ అమలుచేయడం లేదు. దాని ప్రకారం ఒక ఉద్యోగి చనిపోతే, అతని కుటుంబ సభ్యుల్లో ఒకరికి ఉద్యోగావకాశం కల్పించాలి. అది జరగడం లేదు. ఈ రోజున అటువంటి కుటుంబాలు చాలా ఉన్నాయి. ఒక్కపూట కూడ తిండి తినే పరిస్థితి లేదు. అదే విధంగా ట్రాన్స్‌ఫర్స్ విషయానికి వస్తే, ఏ మండలంలో వారిని ఆ మండలంలో వేయకుండా, అట్లాగే జిల్లా పరిషత్ హైస్కూల్స్ అయితే ఆ జిల్లాలో కాకుండా వేరే జిల్లాలకు ట్రాన్స్‌ఫర్ చేస్తున్నారు. అట్లా కాకుండా ఏ మండలంలో వారికి ఆ మండలంలోనే ఏ జిల్లాలో వారికి అదే జిల్లాకు ట్రాన్స్‌ఫర్ చేస్తూ, కర్నర్స్ ఇవ్వవలసిన అవసరం ఉంది. ఆ విధంగా కుటుంబాన్ని కాపాడాలని వారిని ప్రత్యేకంగా కోరుతున్నాను.

11-20 మ. త్వరలోనే పోస్టులు ఫిల్ చేయాలని కోరుతున్నాను. వారిలోనే ప్రమోషన్ వేసి కమీషన్ అపాయింట్‌మెంట్ పోస్టులు ఇవ్వాలని, ప్రభుత్వం మానవతా దృక్పథంతో వారిని గుర్తించి, వారి కుటుంబాలను ఆదుకోవాలని తమ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాను.

డా. కోడెల శివప్రసాదరావు:– అధ్యక్షా, గౌరవ సభ్యులు ప్రస్తావించిన అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. దాని మీద పరిశీలన చేసి చర్య తీసుకుంటామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ బర్కం చాల్రెడ్డి:– అధ్యక్షా, ఇది హోమ్ శాఖామాత్యులకు సంబంధించిన విషయం. పి. రత్నాత్రేయరావు, సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కంట్రోల్ రూం, హైదరాబాదు, అతని భార్య అయిన అభాగ్యురాలు లలితగారి బాధ వివరించే ఆమె భర్తకు రావలసిన యూనిఫారము డబ్బు రు. 7,800 లు, 1995వ సంవత్సరంలో సస్పెండ్ అయి తిరిగి ఉద్యోగములో చేరిన తరువాత రావలసిన రు. 13,000 లు మరియు 1992వ సంవత్సరంలో రివర్షన్ అయినప్పుడు నాలుగు నెలల పాటు పని చేసిన జీతం రు.16,000లు ఈ రకంగా అతనికి మొత్తం రు. 36,800లు రావలసివుండగా 1995వ సంవత్సరం నుంచే పాపం, పదే పదే డి.జి.పి.గారికి మరియు కమీషనర్‌గారికి మొరపెట్టుకున్నప్పటికి కూడా డబ్బు ఇవ్వడం లేదు. అందుచేత ట్రిబ్యునల్‌కు వెళితే వారు క్లియర్‌గా ఆర్డర్ కూడా యివ్వడం జరిగింది. The A.P.A.T., ordered in O.A. No. 58100/92 dated 15.04.93 against the reversion and for payment of full pay in the cadre of Sub-Inspector from 21.12.92 to 15.04.93. The Lokayuktha also in its order vide O.A.No. 1949/98 dated 20th March, 1998 advised the Commissioner of Police, Hyderabad to pursue personally and settle the salary claim as per the order of the A.P. Administrative Tribunal.

Mr. Speaker:- Nobody is interested in the Time Management. Why do you prolong the issue? Please forget about the individual issues and think about the community issues. We have got very important State issues. Please discuss those issues.

శ్రీ బద్దం భాస్కరెడ్డి:- లోకాయుక్త ఆర్డరు ఇచ్చి. ఆవిడ డి.జి.పి.కి మరియు కమీషనరికు ఇచ్చింది. పోలీసులు ఇరుంకు రక్షణ కల్పించాల్సి ఉండగా కారి డిపార్ట్‌మెంట్‌లోనే ఎస్.ఐ. భార్యకు రక్షణ లేకుండా పోయింది. కూతురు పెళ్ళాము వున్నదని ఆ రు. 36,000 లు యివ్వమని మోర పెడుతున్నాడి.జి.పి.గారు కానీ, ముఖ్యమంత్రిగారు కానీ, హోమ్ మినిస్టర్ కానీ యివ్వడం లేదు. ఒకరికొక్క ముఖ్యమంత్రిగారు ఫుల్ స్టాప్ కిందుర్ వేయమని పెబుతున్నాయి. ఆవిడ బాధింతా ఏమిటంటే నిజంగా డి.జి.పి. దొరగారు, దొర లాంటి వ్యక్తే. చాలా మంచి వారు. కానీ ఎవ్వరు ఏమీ చేయలేదు. వారం రోజుల లోపల యివ్వకపోయినట్లయితే ఆత్మహత్య చేసుకుంటానని ఆవిడ అంటున్నది. కిరోసినీ పోసుకుని ఆత్మహత్య చేసుకునే ముందే డి.జి.పి.గారినే అరెస్టు చేయడం కోసం బుక్ చేయమని వస్తుంది. ఈ రకంగా పౌరుగాడిని ఇబ్బందిపెట్టడం మంచిది కాదు

(పెర్)

మిస్టర్ స్పీకర్:- ఇప్పటికే గం. 11.30 కావస్తున్నది. బాలిరెడ్డిగారు రయుపేి కూర్చోండి. అమనుల్లాఖాన్‌గారు మాట్లాడండి.

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్ (బాంచారుగుట్ట):- స్పీకర్ సర్, ఈ ఇష్యూ మెడికల్ అండ్ హెల్త్ మినిస్టర్‌గారికి సంబంధించినది. కానీ ఇప్పుడు వారు సభలో లేరు. కనీసం ఈ ఇష్యూ పీర సి.ఎం.గారు అయినా శ్రద్ధ తీసుకోవాలని అనుకుంటున్నాము.

మిస్టర్ స్పీకర్:- సి.ఎం.గారే మాట్లాడాలంటే మరి మీగతా మినిస్టర్స్ ఎందుకు?

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:- లేదు సర్. అయన కనీసం వున్నారి. ఇ.ఇ. ఇష్యూ అయింది కానీ, అది అమలు కావడం లేదు. హార్మోన్ యునానీ హాస్పిటల్‌లోనే అయుర్వేదికి హాస్పిటల్‌ను విస్తరించడానికి మేము రిక్వెస్ట్ చేస్తే దాని మీద ఒక సంవత్సరం క్రిందటే జి.ఓ. ఇష్యూ అయింది. కానీ ఇప్పటివరకు షిఫ్ట్ కాలేదు.

Sri T. Ashok Gajapathi Raju:- His suggestion has been noted down. I will bring it to the notice of the concerned Minister, and request him to examine it.

Sri Mohd. Amanullah Khan:- This is with regard to the implementation of the G.O.

Mr. Speaker:- Your point has been noted down.

Sri Asaduddin Owaisi (Charminar):- Speaker Sir, I would like to bring one important genuine case to the notice of the Government. On 6th December, 1997 one Mr. Shafiuddin was murdered and the Hon'ble Minister for Home had gone to his house and said that the Government will give a job to the deceased brother. since. 1997 I have been raising this issue in every Assembly session. I would like to quote the file No. Home 14174/M, dated 16-01-98. In the first week of this month we had a file clearance week but unfortunately due attention was not given to this file. I request the Government to immediately provide the job to the deceased brother viz., Syed Simiuddin on humanitarian grounds. The file is pending in the Home Department and G.A.D. kindly look into it and provide appointment to the deceased brother.

Sri P. Ashok Gajapathi Raju:- I will bring the matter to the notice of the Minister for Home.

Mr. Speaker:- (Addressing Sri Asaduddin Owaisi) He will convey the matter to the concerned Minister and you will get reply.

11.30 శ్రీమతి యస్. లక్ష్మిపార్వతి:- అధ్యక్షా, క్వశ్చన్ అవర్ ఎందుకు పెట్టారో తెలియడం లేదు. శాసనసభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు లేకుండా క్వశ్చన్ అవర్ మాత్రమే మిగులుతోంది. సంబంధిత మంత్రులు సభలో వుండడం లేదు. సమస్యల తీవ్రతను బట్టి క్వశ్చన్ అవర్ అయిపోయినప్పటికీ మంత్రులు స్పందించవలసిన అవసరం వుంది కదండీ. రానురాను క్వశ్చన్ అవర్‌కు విలువ తగ్గుతున్నట్లుగా కనబడుతోంది.

మిస్టర్ స్పీకర్:- క్వశ్చన్ అవర్‌లో సమాధానాలు రావు.

శ్రీమతి యస్. లక్ష్మిపార్వతి:- విశాఖపట్నం జిల్లాలోని నర్సీపట్నం డివిజన్‌లో అతిసార వ్యాధి తీవ్రంగా వుండడం వల్ల వందలాదిమంది పనిచేస్తున్నారు. సోమవారంనాడు 22 మంది చనిపోయారు.

మిస్టర్ స్పీకర్:- ఈ యిస్యూను వింతపల్లి ఎం.ఎల్.ఏ. నిన్న రెయిజ్ చేశారు.

శ్రీమతి యన్. లక్ష్మీపార్వతి:- గతంలో అదిలాబాదు, నిజమాబాదు జిల్లాలలో మలేరియా, అతిసార వ్యాధుల వల్ల అనేక మంది చనిపోవడం జరిగింది. పేదవర్గాల వారు ప్రైవేటు ఆసుపత్రులలో చికిత్స చేయించుకునే పరిస్థితి లేదు. ప్రైమరీ హెల్త్ సెంటర్స్‌లో తగు వైద్య సిబ్బంది కానీ, కనీస సౌకర్యాలు కానీ లేవు. వరల్డ్ బ్యాంక్ ఫండ్స్ నుండి తీసుకువచ్చిన డబ్బులో చాలా పు. 60 కోట్లు ప్రాథమిక ఆరోగ్యం కోసం కేటాయిస్తామని చెబుతున్నారు. ఇంటీరియర్ ఏరియాస్‌లో, ముఖ్యంగా యస్.సి. యస్.టి. బీసిలు, మైనారిటీస్ ఎక్కువగా వుండే ఏరియాస్‌లోని పేదవర్గాల వారు ఎక్కువగా ఈ రోగాలకు బలి అవుతున్నారు. ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలనేది మా కోరిక. పేదవారు కూలికి వెళ్ళి వేతనం తెస్తే గాని కుటుంబం గడవని పరిస్థితులు వుంటాయి. వారు రోగాలతో ఆసుపత్రులపాలయితే కుటుంబ పోషణ జరగని పరిస్థితి వుంది. అందువల్ల సంచార వైద్య కేంద్రాలను ఏర్పాటు చేసి వైద్యులే వీరి ఇళ్లకు వెళ్ళి వైద్యం చేసినట్టయితే ఈ రోగాలను కంట్రోల్ చేసే అవకాశం వుంటుంది. అందువల్ల ప్రభుత్వం పారిశుధ్యం పట్ల కూడా తగు శ్రద్ధ వహించి క్లీన్ అండ్ గ్రీన్‌గా వుండే విధంగా చిత్తశుద్ధితో వ్యవహరించి ఆయా ప్రాంతాలకు ఎక్కువ శాతం నిధులు కేటాయించాలని కోరుతున్నాను. పేద వర్గాల వారు వుండే లోకేషన్స్ క్లీన్ అండ్ గ్రీన్‌గా వుండే విధంగా తగు చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా వారికి వైద్యసదుపాయాలను అందుబాటులోకి తీసుకురావాలనీ, ప్రభుత్వం ఈ కార్యక్రమాల నిర్వహణలో చిత్తశుద్ధితో వ్యవహరించాలని, తమ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

Sri P. Ashok Gajapathi Raju:- We have noted it but there is one problem if a member talks more than one issue. How does one handle it? She has gone to the World Bank, talked about all places including malaria.

Mr. Speaker:- She has raised the issue in regard to the Gastroenteritis.

Sri P. Ashok Gajapathi Raju:- We will answer to that point.

శ్రీ వై. కిష్టారెడ్డి (కల్వకుర్తి):- అధ్యక్షా, గౌరవ మంత్రిగారు శాసనసభ బయట యిచ్చిన హామీని అమలుపరచాలని తమ ద్వారా కోరుతున్నాను. వారు సభలో లేరు. తామైనా మాకు సహకరించాలని వినయపూర్వకంగా విజ్ఞప్తి చేస్తున్నాను. మహబూబ్‌నగర్ జిల్లాలో డార్క్ ఏరియాగా ప్రకటించబడిన ఒకే ఒక మండలం మిడ్జిల్ మండలం. ఇది నా నియోజకవర్గంలో వుంది. అక్కడ 1994 నుండి తీవ్రమైన కరువు పరిస్థితి వుంది. డార్క్ ఏరియాగా ప్రకటించబడిన మిడ్జిల్ మండలంలో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు

చేపట్టాలని, భూగర్భ జలాలను కాపాడి, ఉపాధి కార్యక్రమాలను చేపట్టాలని ప్రజలు అందోళన చేస్తున్నారు. ప్రజల అందోళనమేరకు అప్పటి జిల్లా కలెక్టరీగారు ఒక యాక్షన్ ప్లాన్ తయారుచేసి స్రభుత్వానికి పంపించారు. రెండు సంత్సరాల క్రితం తమ అనుమతితో ఇదే శాసనసభలో నేను ప్రస్తావించినప్పుడు గౌరవముఖ్యమంత్రిగారు హామీ యిచ్చారు. వారికి నేను యాక్షన్ ప్లాన్ స్వయంగా అందజేశాను. గత సంవత్సరం మా జిల్లా మంత్రివర్యులు జనార్ధన్‌రెడ్డిగారికి, అధికారులు, ప్రజా ప్రతినిధుల సమక్షంలో ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి కార్యక్రమాల విషయంలో మండలాభివృద్ధి కోసం సహాయపడతానని, సభాముఖంగా వారికి తెలియజేశాను. ఎనిమిదవ జన్మభూమి సందర్భంగా మీడ్‌టర్ మండలంలోని అన్ని గ్రామాల్లో వాటర్‌షెడ్ కార్యక్రమాలు, తెగిన కుంటలు, చెరువుల మరమ్మత్తులు చేపడతామని హామీ యిచ్చారు. హామీ యిచ్చిన మంత్రిగారికి మరొకసారి వినయపూర్వకంగా విజ్ఞప్తి చేస్తున్నాను. గత ఐదు సంవత్సరాలుగా ఆ మండలంలో హృదయవిదారకమైన పరిస్థితులు వున్నాయి. దాదాపు 50 చెరువులు, కుంటల మరమ్మత్తులు చేపట్టవలసిన అవసరం వుంది. తెగిన కుంటలు, చెరువుల మరమ్మత్తులను వెంటనే చేపట్టాలనీ, ముఖ్యమంత్రిగారు యిచ్చిన హామీ మేరకు ఆ మండలంలోని అన్ని గ్రామాలలో వాటర్ షెడ్ కార్యక్రమాలను చేపట్టాలనీ, రైతుకూలీలకు ఉపాధి కల్పించాలని తమ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను. గౌరవ మంత్రివర్యులు, డి.డి.ఆర్.సి. చైర్మన్ అగు శ్రీ కోడెల శివప్రసాదరావుగారు కూడా గతంలో ఈ శాసనసభలో హామీ యిచ్చారు. ఆ మండలం గురించి వారికి బాగా తెలుసు. వారికి వినయపూర్వకంగా విజ్ఞప్తి చేస్తున్నాను. ఇచ్చిన హామీని అమలుచేయవలసిందిగా కోరుతున్నాను.

డా. కోడెల శివప్రసాదరావు:– గౌరవసభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. తప్పకుండా పరిశీలిస్తాను.

శ్రీ మసాల ఈరన్న (ఆలూరు):– అధ్యక్షా, మన అసెంబ్లీలో రూపొందించిన గజెట్ ప్రకారం యస్.సి., యస్.టి., బి.సి. మొదలైన క్యాస్ట్స్, సబ్‌క్యాస్ట్స్ నిర్ణయం చేశారు. ఈ గజెట్ ప్రకారం 59 యస్.సి. కులాలు, 146 బి.సి. కులాలు, 20 క్రిస్టియన్ కులాలు వుండాలి. యస్.సిలకు యిచ్చే క్యాస్ట్ సర్టిఫికేట్స్‌లో మోసం, అన్యాయం జరుగుతోంది. మొన్న కమీషనర్‌గారు యిచ్చిన రిపోర్టు ప్రకారం దగ్గరదగ్గర 40 వేల నుండి 50 వేల వరకు దొంగ సర్టిఫికేట్లు మన్మట్లు తెలుస్తోంది. 1990 సంవత్సరంలో గవర్నమెంట్ ఇచ్చిన జీవో. యం-యస్. నం. 52 ప్రకారం యం-ఆర్-వో. క్యాస్ట్ సర్టిఫికేట్స్ యిస్యూ చేయవలసి వుంటుంది. యస్.సి.లలో సబ్ క్యాస్ట్ కూడా మెన్షన్ చేయాలి. అది అంధ్ర అని మెన్షన్ చేస్తే సబ్ క్యాస్ట్ మాల, మాదిగ మొదలైనవి మెన్షన్ చేయవలసి వుండగా అలా చేయడం లేదు. కల్నూరు యం-ఆర్-వో. 'అది ఆంధ్ర' అని మెన్షన్ చేసారు సబ్ క్యాస్ట్ మెన్షన్ చేయకుండా క్యాస్ట్ సర్టిఫికేట్ యిచ్చారు. సుభాషిణి, డాటర్ ఆఫ్ జార్జ్, సుజాత డాటర్ ఆఫ్ జార్జ్, పతీష్ సన్ ఆఫ్ జార్జ్ అంటా మొత్తం ఐదు క్యాస్ట్ సర్టిఫికేట్స్ యిచ్చారు. మంత్రిగారికి ఆ క్యాస్ట్ సర్టిఫికేట్స్‌ను క్యాన్సిల్ చేసే అధికారం లేనందున జాయింట్ కలెక్టర్ లేదా కలెక్టర్ అరకమైన చర్య తీసుకోవలసి వుంటుంది. ఆ ఐదు క్యాస్ట్ సర్టిఫికేట్లను క్యాన్సిల్ చేయించవలసిందిగా తమద్వారా రెవిన్యూ మంత్రిగారిని కోరుతున్నాను. దళితుల హక్కులను కాపాడవలసిందిగా కోరుతున్నాను.

ఈ రకంగా బోగస్ సర్టిఫికేట్స్ యిచ్చినందుకు యం.ఆర్.వో. గారిని సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ ద్వారా విచారణ చేయించి ఆరు నెలలు శిక్ష వేయించవలసిందిగా కోరుతున్నాను. లేనట్లయితే తగు న్యాయం జరగదు. యస్.ఆర్. చంద్రంగారు ఒక బ్రోచర్ యిచ్చారు 1968లో ఆ బ్రోచర్‌లో యిచ్చిన దానికంటే మించి తదుపరి ఛేంజెస్ ఏమయినా వున్నాయా? మా ప్రకాశం, కర్నూల్ జిల్లాలలో బోగస్ యస్.సి సర్టిఫికేట్స్‌తో చాలా మంది వివిధ కాలేజెస్‌లో లక్ష్మీ పొందుతున్నారు. మేము సిఫారసులతో ఒకటి, రెండు సీట్లు లడిగితే యివ్వరు. ఈ యిక్క వచ్చు సర్టిఫికేట్లను క్యాన్సిల్ చేయవలసిందిగా కోరుతున్నాను. 11వ తేదీనాడు మంత్రిగారికి టెలిగ్రామ్ యిస్తే వేరలేదని అన్నారు. నేను లిఖిత పూర్వకంగా కూడా యిచ్చాను. ఇది కులాలకు సంబంధించిన అంశం అయినందున వెంటనే తగు చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్:– పరిశ్రమలు యివ్వండి.

శ్రీ కడియం శ్రీహరి:– వారు యిచ్చిన రిప్రజెంటేషన్‌ను కలెక్టర్‌గారి విచారణకు పంపించాము. వివరాలురాగానే చర్య తీసుకుంటామని తమ ద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ మనాఁ ఈరన్న:– అధ్యక్షా, తగు న్యాయం చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఆర్. గాంధీ (వేపంజారి):– అధ్యక్షా, సెక్రటేరియట్‌లో ఏయే మంత్రుల ఛాంబర్స్ ఎక్కడ వుండీ, ఏయే డిపార్ట్‌మెంట్స్ ఎక్కడ వుండీ తెలియనందున ప్రజలు నానా యిబ్బందులు పడుతున్నారు. తమిళనాడు ప్రభుత్వం తమిళనాడు సెక్రటేరియట్ ఎంట్రెన్స్‌లో డిస్‌ప్లే మ్యాప్‌ను యిన్‌ఫర్మేషన్ కోసం పెట్టారు. అదేవిధంగా మన సెక్రటేరియట్ ఎంట్రెన్స్‌లో డిస్‌ప్లే మ్యాప్ సమాచారం కొరకుపెడితే ఏయే మంత్రుల ఛాంబర్స్ ఎక్కడ వుండీ, ఏయే డిపార్ట్‌మెంట్స్ ఎక్కడ వుండీ తెలుసుకోవడానికి ప్రజలకు సౌకర్యంగా వుంటుంది. ఈ విషయాన్ని నేను 1995లోనే రేయిజ్‌చేస్తే, తప్పకుండా యాక్షన్ 11.40 తీసుకొంటామన్నారు. సంబంధిత మంత్రి వోమి ఇచ్చినప్పటికీ, ఇంతవరకు ఆ పని ఉ. చేయలేదు. దయచేసి సంబంధిత మంత్రివర్యులు దీనిపైన చర్య తీసుకోవలసిందిగా, వెంటనే సెక్రటేరియట్ ఎంట్రెన్స్ వద్ద డిస్‌ప్లే మ్యాప్ పెట్టాలని మీ ద్వారా కోరుతున్నాను.

Sri P. Ashok Gajapathi Raju:– We have made a note of it. We will bring it to the notice of the concerned Minister for necessary action.

ఆర్థిక సమస్యలు

శ్రీ జి. దేముడు (వింతపల్లి):– అధ్యక్షా, ఈ పిటీషన్ విశాఖపట్నం జిల్లాలోని గిరిజన గ్రామాలకు రోడ్లు వేసేందుకు బెండర్లు పిలిచి, వాటిని ఖరారు చేసినా, ఇంతవరకు వేయకపోవడం వల్ల 25 గిరిజన గ్రామాలకు బస్సు సౌకర్యం లేకుండా పోతున్నది. దానికి సంబంధించి పిటీషన్ పంపిస్తున్నాను.

(పిటీషన్‌ను గౌ సభాపతికి అందజేసారు.)

శ్రీ డి. దినమల్లయ్య (ఇందుర్తి):- ఆంధ్రప్రదేశ్‌లో 6500 వ్యాయామ ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. దీని విషయమై 1945లో డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ కమిటీ, 1960లో కాలేల్కర్ కమిటీ, 1968లో కొఠారీ కమీషన్, 1996లో ఉపేంద్ర అధ్యక్షతన పార్లమెంటరీ కమిటీ, 1997లో ధనుష్కోడి అధ్యక్షతన మరో కమిటీ ప్రాథమిక విద్య నుండే వ్యాయామ విద్యను ప్రవేశపెట్టాలని సూచించినప్పటికీ ఇంతవరకు అమలు జరగకపోవడం వల్ల వ్యాయామ ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసే అవకాశం కలుగడం లేదు. దానికి సంబంధించి పిటీషన్ పంపిస్తున్నాను.

(పిటీషన్‌ను గౌ. సభాపతికి అందజేసారు.)

శ్రీ ఎన్. నర్సింహారెడ్డి (నల్గొండ):- పీలేజ్ ఫారెస్ట్ ఆఫీసర్స్, ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్‌లో వాచర్స్ పోస్టులను భర్తీ చేస్తామని శాసనసభలో ముఖ్యమంత్రిగారు, ఫారెస్ట్ మినిస్టర్‌గారు అనేక సందర్భాల్లో అంగీకరించారు. ఇప్పుడు ఉన్న వారిని వీల్లేన మేరకు తొలగించకుండా మాస్తామని చెప్పారు. దానికి సంబంధించి పిటీషన్ పంపిస్తున్నాను.

(పిటీషన్‌ను గౌ. సభాపతికి అందజేసారు.)

శ్రీ కె. రామకృష్ణ:- అధ్యక్షా, రాష్ట్రంలోని గ్రంథ పాలకులు నెలకు రూ. 500ల జీతంతో జీవిస్తున్నారు. 10, 15 సంవత్సరాల నుండి దానిని పెంచడం లేదు. దానికి సంబంధించి పిటీషన్ పంపుతున్నాను.

(పిటీషన్‌ను గౌ. సభాపతికి అందజేసారు.)

శ్రీ కె. సుబ్బరాజు:- అధ్యక్షా, జనవరి 22వ తేదీన రామగుండం నుండి తిరుపతికి వెళ్తూ, ఉన్న దంపతులను విజయవాడలో అడ్డగించి, భర్తను కొట్టి, భార్యపైన అత్యాచారం చేశారు. వాళ్ళు అనేక రకాలైన ఇబ్బందులకు గురయ్యారు. అందువల్ల ఆ కుటుంబానికి సహాయం చేయవలసిందిగా పిటీషన్ పంపుతున్నాను.

(పిటీషన్‌ను గౌ. సభాపతికి అందజేసారు.)

శ్రీ డి. నాగేంధర్:- సార్, నేను పిటీషన్ ఇవ్వడానికి లెగలేదు. నాకు చిన్న సందేహం వచ్చింది. ఇంతకు ముందు పిటీషన్స్ కమిటీకి పంపిన పిటీషన్స్ మీద ఏమి చర్య తీసుకొన్నారో తెలియడం లేదు...

Mr. Speaker:- That is not the point now.

..

శ్రీ డి. నాగేంధర్:- అసలు పిటీషన్స్ కమిటీ ఎందుకు ఉందో మాకు తెలియాలి కదా. పిటీషన్స్ కమిటీ ఏమి యాక్షన్ తీసుకొందో తెలియాలి కదా.

Mr. Speaker:- That is a different matter. I will look into it.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ (పెదకూరపాడు):- అధ్యక్షా, నెల్లూరుజిల్లా విరియాల ఉన్న ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్ వాళ్ళు కల్లు గీత కార్మికులను శేష్ వాచ్‌మెంట్స్‌కు గురి చేస్తున్నారని వాళ్ళు పిటీషన్ పెట్టుకున్నారు. దానిని ఎలక్ట్రయిక్ చేసి, న్యాయం చేయవలసిందిగా కోరుతూ పిటీషన్ పంపుతున్నాను.

(పిటీషన్‌ను గౌ. సభాపతికి అందజేసారు.)

శ్రీమతి పి. భారతి:- నా నియోజకవర్గం పరిధిలోని మేరికపూడి గ్రామంలో ఎస్.ఎం.ఆర్.గా పనిచేస్తున్న ఒక వ్యక్తుడిని అక్కడి పంచాయితీ విస్తరణ అధికారి యోగేశ్వరరావు కులం పేరుతో తిడుతూ, అయన ఇంటి మీద దాడి చేయడం జరిగింది. దానికి సంబంధించి పిటీషన్ పంపుతున్నాను.

(పిటీషన్‌ను గౌ. సభాపతికి అందజేసారు.)

Sri Gade Venkat Reddy:- This is a representation given by some Dealer's Welfare Association in Vijaywada regarding their difficulties. Let it be referred to the Petitions Committee.

(Petition presented to the Hon'ble Speaker)

304వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశములు
(1) ఉంయూపతి ప్రాజెక్టును పూర్తిచేయుట గురించి:

శ్రీ ఎస్.వి. వెన్న అప్పల నాయుడు (కొత్తూరు):- అధ్యక్షా, ఉత్తరాంధ్ర జిల్లాలు గత పాలకులు ఆశ్రద్ధ చేయబడిన జిల్లాలు. అందులో ముఖ్యంగా విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలు పూర్తిగా నిర్లక్ష్యం చేయబడిన జిల్లాలు. విజయనగరం జిల్లాలో ముఖ్యంగా మూడు మధ్యతరహా నీటిపారుదల ప్రాజెక్టులున్నాయి. అందులో రెండింటికి ఇటీవల గౌ. ముఖ్యమంత్రి వారు పంద్రాగస్టువాయుడుగారు, గౌ. ఇరిగేషన్ శాఖ మినిస్టర్‌గారు శ్రీ తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభోత్సవం చేశారు. అవి వెంగళ్రాయసాగర్ కండ్ర ప్రాజెక్టులు. అయితే మూడవది అయిన ఉంయూపతి ప్రాజెక్టు గత 20.25 సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉంది. ఈ ప్రాజెక్టును విజయనగరం జిల్లాలోని కొమరాడ రాజలక్ష్మీపురం వద్ద 1975-76లో ప్రారంభించడం జరిగింది. కొమరాడ, పార్వతీపురం, మక్కువ మండలాల్లోని సుమారు 4680 ఎకరాలు ఈ ప్రాజెక్టుక్రింద పాగు తవ్వుతుందని అంచనాలు వేయడం జరిగింది. అనాడు 15 కోట్ల 50 లక్షల రూ.లతో ప్రాజెక్టు

పూర్తవుతుందన్ భావించారు. గత 20 ఏళ్ళుగా వివిధ సందర్భాల్లో మీటింగ్స్ పెట్టడం తప్ప పని పూర్తి కాలేదు. బండి ఆలూకు పని ఇంకా పూర్తి కాలేదు. కాలువల పని పూర్తయింది. అయితే ప్రధానమైన సమస్య ఈ ప్రాజెక్టు ఒరిస్సా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు వెందినది. ఈ ప్రాజెక్టు క్రింద ఒరిస్సా రాష్ట్రంలో సాగు చేసుకోవడానికి భూములు లేవు. కేవలం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమే పూర్తిగా ఉపయోగించుకోవడానికి అవకాశం ఉన్న ప్రాజెక్టు. అయితే డెసిడోని డార్మరీ డిస్ప్యూట్ తీసుకొని వచ్చి, ప్రాజెక్టు నిర్మాణంలో ఆశ్చర్యం చూపడమతున్నది. ఆశ్చర్యం అనే మాట పదే పదే ఎందుకంటున్నాను అంటే, గతంలో ఒరిస్సాలోనూ, మన రాష్ట్రంలోనూ, కేంద్రంలోనూ కాంగ్రెస్ ప్రభుత్వాలున్నా ఏమి పట్టించుకోలేదు.

(మిస్టర్ డెప్యూటీ స్పీకర్ అధ్యక్ష స్థానం వహించారు.)

ప్రతి ఎన్నికల సమయంలోనూ ఈ ప్రాజెక్టు పూర్తి చేస్తామని చెప్పడమే తప్ప, వారికి చిత్త శుద్ధి లేదని సందర్భంగా నేను మనవి చేస్తున్నాను.

1984లో కీర్తిశేషులు రామా [illegible] ముఖ్యమంత్రి అయిన వెంటనే భువనేశ్వర్ వెళ్ళి ఒరిస్సా రాష్ట్ర ముఖ్యమంత్రితో సమావేశమై, వర్షాలు కురిపారు. 1990 నాటికి ఈ ప్రాజెక్టు క్రింద 1003 ఎకరాలు పరిచుర్చి అవుతుందని నిర్ధారణ చేశారు. మరి అనాటి సమావేశంలో రెండు రాష్ట్రాలకు చెందిన అధికారులు పాల్గొన్నారు. సెంట్రల్ ఫారెస్టు డిపార్టుమెంటు వాళ్ళు, సెంట్రల్ ల్యాండ్ సర్వే వాళ్ళు అనాటి సమావేశంలో పాల్గొన్నారు. తిరిగి సర్వే కూడా చేయడం జరిగింది. సర్వే చేయబడి రిపోర్టును ఒరిస్సా గవర్నమెంట్‌కు కూడా అందచేయబడింది. రిపోర్టు అందజేసినప్పటికి కూడా అది పరిష్కారం కాకుండా అట్లాగే ఉండిపోయింది. ఇటీవలే, గౌ. ఇరిగేషన్ శాఖమంత్రి నాగేశ్వరరావుగారు ఒరిస్సా రాష్ట్రానికి వెళ్ళి ఈ సమస్య పరిష్కారానికి అనేక చర్యలు చేపట్టినా, సమస్య పరిష్కారం పూర్తిగా కాలేదు.

అధ్యక్షా, 1998 ఫిబ్రవరిలోనే రిపోర్టు పంపించడం జరిగింది. ఛీఫ్ సెక్రటరీ స్థాయిలోనే దీనికి ఒక పరిష్కారం కనుగొనాలని ఉభయ రాష్ట్రాలు ఒక అంగీకారానికి వచ్చినప్పటికీ, ఈ రోజు వరకు ఆ మీటింగ్ జరగలేదని తమరి ద్వారా ఈ సభకు మనవి చేస్తున్నాము. అనేక సందర్భాలలో మన ప్రభుత్వం ఒరిస్సా వారిని కాంటాక్టు చేసినప్పటికీ 11-50 కూడా ఏదో ఒక రకమైన సాకుతో ఒరిస్సా ప్రభుత్వం దీనిని దాటవేసుకుంటూ ఉ- [illegible] వస్తోంది. ఈవేళ ఈ ప్రాజెక్టు ఉమ్మడి రాష్ట్ర సమస్య అయినప్పటికీ దీనిని పూర్తి చేయడానికి 2-3 సంవత్సరాల వ్యవధిపట్టే పరిస్థితి వుంది. గత సంవత్సరం బడ్జెట్‌లో రాదాపు రూ. 2 కోట్లు కేటాయించారు. మనం యిప్పుడు ఫిబ్రవరిలో ఉన్నాం. ఈ పూటకు కూడా ఆ రెండు కోట్లలో ఏ రకమైన రిలీజూ లేక కాంట్రాక్టర్లు పనులు పూర్తిచేయడానికి ముందుకు రావడం లేదు. ఇప్పుడున్న కొత్త బడ్జెట్‌లో రూ. 80 లక్షల వరకూ కేటాయించారు. అవి కేటాయించిన వరకే సరిపోతాయని మంత్రిగారికి తెలియజేస్తున్నాను.

(1) ఉంయూపతీ ప్రాజెక్టును పూర్తి చేయుట గురించి.

ఏది ఏమయినప్పటికీ విజయనగరం జిల్లాలో ఉన్న జంఝావతీ ప్రాజెక్టు పై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని గౌరవ ముఖ్యమంత్రిగారు, ఇరిగేషను మంత్రిగారు ఈ సమస్య పరిష్కారానికి కృషి చేయాల్సిన అవసరం వుంది. సమస్య పరిష్కారం ఒక ఎత్తయితే, దీనికి యిప్పటికి రూ. 20 కోట్లు ఖర్చు చేసి దాదాపు 13 కిలోమీటర్లు కాలువలు నిర్మాణం చేశారు. ప్రాజెక్టు బండు పూర్తయింది. కొన్ని స్ట్రాయిస్‌లు కట్టవలసివున్నాయి. ఇంకా రూ. 40-45 కోట్లు అవసరం వుంది. వెంటనే గౌ. మంత్రిగారు రూ. 10 కోట్లు మంజూరు చేయించి పనులు ప్రారంభిస్తేగాని సమస్య పరిష్కారం కాదు. దీనిని పూర్తి చేయడానికి సంవత్సరమో, సంవత్సరంన్నరో పడుతుందని అక్కడి రైతాంగం ఉద్దేశం. నేను మంత్రిగారిని కోరేదేమంటే అనేక ప్రాజెక్టులు పూర్తి చేయడానికి ఏరకమైన లిటిగేషన్సు లేని వాటికి వాటాదారు తదితర బ్యాంక సంస్థల సహాయం తీసుకుంటున్నాం. ప్రభుత్వ డబ్బుతో దీనిని సత్వరం పూర్తి చేయడానికి ప్రత్యేకమైన నిధులు కేటాయించడానికి మంత్రిగారు కృషి చేస్తారని సభాముఖంగా వారి యివ్వాలని కోరుతూ వారికి అవకాశం యిచ్చినందుకు నమస్కారాలు చెబుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి (నక్కిక్కీ):- అధ్యక్షా, నాకు అర్థమైందేమిటంటే 1976లో రూ. 15 కోట్లతో దీనిని పూర్తి చేయడానికి ప్రారంభించారు. 1999కి యిప్పుడొచ్చాము. ఇప్పుడు రూ. 61 కోట్లు కావాలంటున్నారని అంటున్నా. ఇప్పటికే కాలువలు ఎంతదూరం కావాలో యింకా సర్వే చేయలేదు. వేస్తారట. కనీసం సర్వే చేయకుండా అంచనాలు ఎలా రూపొందించారు? డెంజెటివ్‌గా కాల్వల దూరం నిర్మాణచేసి ఎస్టిమేటు ఎందుకు వేయలేదు? కేవలం ఉద్యోగుల జీతభత్యాల కోసం కేటాయిస్తూ వుంటే, 'దారిఖర్చేకి నువ్వేవుంది సరివోయింది మిగిలింది పట్టుకురా' అనే సక్కత్కుడు హరిశ్చంద్రుడ్ని అడిగినట్లు వుంది. ప్రాజెక్టు మాత్రం పూర్తి కాదు. ప్రభుత్వమే తిరుపతి క్షమం చేసినట్లు వుంటే ఎన్నాళ్లకిది పూర్తవుతుంది? ఈ ప్రాజెక్టుకి ఈ బడ్జెట్‌లో యింతిమ్చాంగా ఎంత కేటాయించారో చెప్పలేదు. ఎప్పుడు పూర్తి చేయడానికి తలపెట్టారో దయచేసి చెప్పండి. మేము అదా చేయడానికి అడుగుతున్నాను.

శ్రీ కె. సుబ్బరాజు:- అధ్యక్షా, ఇది ఉత్తరాంధ్రలో అతి ముఖ్యమైన ప్రాజెక్టు. జంఝావతీ రిజర్వాయరు ప్రాజెక్టు 23 సంవత్సరాల క్రితం ప్రారంభించినప్పటికీ దీని మీద ఈనాటికీ కనీసం సమగ్రమైన అధ్యాపన లేక, ఏ రూపంలో పూర్తి చేస్తారో లేక అంతర్రాష్ట్ర ఒప్పందం ఏ రకంగా అమలు చేస్తారో నిర్దిష్టంగా చెప్పుకపోవడం విచారకరం. ఈ జంఝావతి ప్రాజెక్టును ఎస్టిమేట్ కమిటీ తరపున మేము సందర్శించి, వివరాలు పరిశీలించాము. ఇది చాలా దురదృష్టకరమైన విషయం. ఎందుకంటే ఒరిస్సా ప్రభుత్వంతో సామరస్యంగా చర్చించి పరిష్కరించుకునే అవకాశం దీనికి ఉంది. మేము దాదాపు 1995లోనే చెప్పాము వెంటనే ఉభయ ముఖ్యమంత్రులూ చర్చలు చేయమని. ఇంత సీరియస్ ప్రాజెక్టు విషయంలో సరైన చర్యలు తీసుకోకపోవడం విచారకరం. అలాగే మేము గమనించింది, ఈప్రాజెక్టు ప్రారంభించేక కొన్ని లక్షల వ్యయమైన పరికరాలు,

మెకోరియల్ ఉప్పుపట్టి, వ్యవ అయిపోయి దాదాపు కిలోమీటరు పొడవునా పడిపోయి వుంది. ప్రాజెక్టు పూర్తి కాకుండానే మెమోరియల్ పాడైపోయే పరిస్థితి వుంది. అందువల్ల ఈ ప్రాజెక్టుకు సంబంధించినంత వరకూ దాదాపు రూ. 20 కోట్లు అవసరం వుంటుందని అంచనా వున్నారు. వెంటనే కనీసం రూ. 10 కోట్లు లేక రూ. 15 కోట్లు కేటాయించి రెండు మూడు సంవత్సరాలలో పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటారా? అలాగే ఇరిగేషను అధికారులుగాని, మంత్రిగారు గాని వారి వరకూ కూర్చుని చర్చించుకోవాల్సిన అవసరం వుంది. తర్వాత ముఖ్యమంత్రులు యిద్దరూ కూర్చుని చర్చించి సత్వరం సమస్య పరిష్కారానికి చర్యలు ఎప్పటికల్లా తీసుకుంటారు? ఇప్పటికైనా నిర్దిష్టమైన టైమ్‌బౌండ్ ప్రకారం చర్యలు తీసుకోవలసిందిగా తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాము.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:– కన్వీనర్, నోటీసులో లేని పూర్వ చరిత్ర కూడా చెప్పారు. అయితే ఈ మధ్యకాలంలో ముఖ్యమంత్రిగారి ఆదేశాల మేరకు ఒరిస్సా ముఖ్యమంత్రిగారికి, అవేవిధంగా అక్కుమన్న ఇరిగేషను మంత్రిగారితో గత సంవత్సరం ఒక ఒప్పందానికి వచ్చాము. అయితే దీనికో పరిహారం ఒప్పందాన్ని యిమిడ్చి, జంధ్యాలకి లింకు చేయడం జరిగింది. జంధ్యాలకి లింకుకు సంబంధించిన వివాదం శేకవోయివప్పుడిక్ వాళ్ళు కోర్టారు డిమ్యూట్‌మ దీనికి లింకు చేసి వానిని కూడా పరిష్కారం చేస్తే తప్ప ఈ ప్రాజెక్టుమ కేకప్ చేయడానికి అవకాశం లేదని ఆ రాష్ట్రప్రభుత్వం వాదిస్తూ వస్తోంది. అయితే గత సంవత్సరం మా సమావేశంలో దీనిని లింకు చేయమని చెప్పాం. ఒరిస్సా పరిహారం వేరేకి ఈ రెండు రాష్ట్రాల ఫారెస్టు అధికారులు, రెవెన్యూ అధికారులు ఉమ్మడిగా సర్వే చేసి డిమ్యార్టీమ పరిధిలోకుంటూ జంధ్యాలకి క్లియరెన్స్ యివ్వమని అడిగాము. వారు బ్యాక్‌వాటరు మీద కొన్ని అనుమానాలు వ్యక్తం చేశారు. బ్యాక్‌వాటరు గురించి ఎ-పి-ఇ-ఆర్-ఎల్- ద్వారా ఎగ్జామిన్ చెయించి దానిదితియిల్లు ఒరిస్సా ప్రభుత్వానికి అందజేశాము. అంతర్రాష్ట్ర పరిహారం పర్వే అయిపోయింది. ప్రభుత్వానికి నివేదికలు కూడా వచ్చాయి. అయితే పరిహారం నిర్ధారణ మాత్రం వోర్ సెక్రటరీల స్థాయిలో ఒక సమావేశంలో చర్చించాల్సివుంది. గత 3 నెలల క్రితం కూడా ఒరిస్సా వోర్ సెక్రటరీని అడిగితే చర్చలకు రమ్మని అంటే వారు కావాలని దీనిని పోస్టుపోన్ చేస్తున్నారు. గత నెలలో మళ్ళీ చీఫ్ సెక్రటరీగారు దిగిపోక ముందు పెషల్ తెచ్చాము. అయితే రాష్ట్రప్రభుత్వంలో మార్పులు చేర్పుల వల్ల రాలేకపోయారు. ఇప్పుడు కొత్త ప్రభుత్వంతో సంప్రదింపులు జరిగింది. వచ్చే నెలలో వోర్ సెక్రటరీల స్థాయి సమావేశం జరపడానికి ఒప్పుకున్నారు. అది జరిగితే పరిహారం విషయంలో పర్వేని నిర్ధారణకు వచ్చి జంధ్యాలప్రాజెక్టుతో యితర విషయాలు లింకు చేస్తే వాటిని లింకు చేయమని చెబుతాము. ఈ అసెంబ్లీ సమావేశాలు కాగానే మళ్ళీ ప్రభుత్వంతో సంప్రదింపులు జరిగేవిధంగా వర్చ్ వెంటనే అమలు చేయడానికి ప్రయత్నిస్తాము. వాటికి కావలసిన మిగతా పనులు కూడా పూర్తి చేయడానికి చెండ్రు పిలవమని చెప్పడం జరిగింది. కెచాల్యూగాని, స్పిల్‌వే గాని పనుల్ని తీరేవరకూ రివర్ బోర్డును అంటు కోడానికి వీలు లేదని ఒక అగ్రిమెంటు అయ్యాము. దానివల్ల రివర్‌బోర్డును తప్ప మిగతా పనులకు

(2) కడప కోఆపరేటివ్ షుగర్స్ లిమిటెడ్‌ను ప్రారంభించుట గురించి-

రెండర్ను పిలవమని చెప్పాం- మళ్ళీ వచ్చే నెలలో ఆ రాష్ట్రప్రభుత్వంతో సంప్రదించి ముఖ్యమంత్రివి ఒప్పించి ఈ ఇండావెతికి సంబంధించిన ముంపుభూమి విషయం కూడా పరిష్కారం చేసి ఈ ప్రాజెక్టును బేకప్ చేయడానికి ఈ ప్రభుత్వం కృతనిశ్చయంతో వుంది- అందుకొరకు చర్యలు తీసుకుంటున్నామని మనవి చేస్తున్నాను-

శ్రీ ఎస్-వి- వినయ్‌కుమార్‌రెడ్డి:- అధ్యక్షా, దీనికి కేటాయింపులు ఎంత చేస్తున్నారో స్పెసిఫిక్‌గా చెప్పలేదు- గత 1997-98 సంవత్సరంలో రూ- 2 కోట్లు కేటాయించారు- కాని ఈవేళవరకూ ఒక్క రూపాయి కూడా రిలీజు కాలేదు- కాబట్టి ఎల్-ఓ-సి- యిమీడియెట్‌గా రిలీజు చేస్తారా? రెండవది, ఈ బడ్జెట్‌లో రూ- 80 లక్షలు మాత్రమే దీనికి కేటాయించారు- ఈ బడ్జెట్‌లో ప్రత్యేకించి ఈ ప్రాజెక్టు కింద పనులు చేయడానికి రూ- 10 కోట్లు అయినా రిలీజు చేయాలనేది మా ధృఢాంగం యిుక్క అభిప్రాయం- దీనిక్కూడా నిర్దుష్టమైన జవాబు చెప్పాలని మంత్రిగారిని కోరుతున్నాను-

12-00| శ్రీ కె- సుబ్బరాజు:- అధ్యక్షా, ఈ ప్రాజెక్టులు 2 ప్రభుత్వాల మధ్య ముడిపడి ఉన్నాయి- దీనివి అమలుచేయడం కోసం రావలసిన ఒరిస్సా ప్రభుత్వం డిలే చేస్తున్నది అంటున్నారు- ఇందులో మన రాష్ట్ర ప్రయోజనాలు ఉన్నాయి కాబట్టి ఇక్కడ వున్న కాంగ్రెస్ ఫోర్‌లీడర్స్‌గానీ, లేక కాంగ్రెస్‌పార్టీ సహాయం తీసుకొని ఆ ప్రభుత్వంతో మాట్లాడడానికి ప్రయత్నం చేస్తారా అని అడుగుతున్నాను-

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:- పరిష్కారం కావడానికి ఎవరి సహాయం ఉపయోగపడితే వారి సహాయం తీసుకోడానికి అభ్యంతరం లేదు- ఆ ప్రాజెక్టు మెషినరీ గురించి చెప్పారు- అక్కడ పనికివచ్చే మెషినరీని ఉంచి మిగిలివదానిని డిస్‌పోజ్ చేయడం జరిగింది- అప్పులవాయిదాగారు అడిగినట్టు డబ్బులు ఎప్పుడు అవసరం అయితే అప్పుడు తప్పకుండా కేటాయిస్తాము- పరిష్కారం కాగానే తప్పకుండా 2, 3 సంవత్సరాలలో ప్రాజెక్టు పూర్తిచేస్తామని గౌ- సభ్యులకు తెలియజేస్తున్నాను-

(2) కడప కోఆపరేటివ్ షుగర్స్ లిమిటెడ్‌ను ప్రారంభించుట గురించి-

డా- డి-ఎల్- రవీంద్రారెడ్డి:- అధ్యక్షా, ఈ ఫ్యాక్టరీ 1973 సంవత్సరంలో 9 వేల మంది వాటాదారులతో దాదాపు 50 లక్షల రూపాయల పెట్టుబడితో కడప కోపరేటివ్ షుగర్స్ పేరుతో దొలతాబాదులో నిర్మాణం మొదలుపెట్టారు- 1976లో ఇది పూర్తయింది- 1976 సంవత్సరంలోనే ఇది ఉత్పత్తి మొదలుపెట్టింది- 1995 సెప్టెంబరు 1న చంద్రబాబు నాయుడు ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వెక్ట్రస్ సజనీకు క్రషింగ్ అపివేశారు- అప్పటికి షుగర్ ఫ్యాక్టరీలో దాదాపు 40 వేల టన్నుల చెరకు ఉంది- దానిని ఇతర ఫ్యాక్టరీకి తరలించారు- వీళ్ళు అధికారంలోకి వచ్చిన తరువాత కోపరేటివ్ రంగంలోని షుగర్ ఫ్యాక్టరీని, స్పిన్నింగ్ మిల్‌ను మిల్క్ ఫెడ్యూసర్స్ యూనియన్‌ను క్లోజ్ చేశారు- ఇక్కడ

మంత్రిగారు ఇచ్చిన సమాధానం సంతృప్తికరంగా లేదు. సమాధానంలో వారు ఏదయితే చెరకు లేదనీ, నీటిసరఫరా సరిగా లేదని చెబుతూ, మేనేజ్‌మెంటును కూడా మార్చవలసి వచ్చిందని ప్రభుత్వం వెళ్ళటంలో కూడా ఒప్పుకున్నారు. సంతోషం. అయితే ఫ్యాక్టరీ నడపడానికి చాలినంత చెరకు అక్కడ లేదు కాబట్టి ఎటువంటి పరిస్థితులలోనూ ఫ్యాక్టరీని పునరుద్ధరించే అవకాశం లేదనీ చెప్పారు. అది వాస్తవ విరుద్ధం. ఈ షుగర్ ఫ్యాక్టరీ పరిధిలో దాదాపు 10 సంవత్సరాల నుండి కష్టపడి కృషిచేసి రైతులు చెరకు పండిస్తే, కార్మికులు 1 లక్ష టన్నుల వరకు క్రషింగ్ చేశారు.

ఈ షుగర్ ఫ్యాక్టరీకి ఐ.డి.బి. వారు రు. 86 లక్షలు, ఐ.ఎఫ్.సి.ఐ. వారు రు. 58 లక్షలు ఐ.సి.ఐ.సి.ఐ. వారు రు. 30 లక్షలు ఆర్థిక సహాయం చేశారు. ఈ ఫ్యాక్టరీ మీద ఆధారపడి 170 మంది 1 పర్మినెంట్ వర్కర్లు, 250 మంది సీజనల్ వర్కర్లు, ఇన్‌డైరెక్టుగా దాదాపు 500 మంది బ్రతుకుతున్నారు. 1995లో ఈ కడప కోపరేటివ్ షుగర్స్‌ను మూసివేసినప్పటి నుండి దాదాపు 23 మంది ఉద్యోగస్థులు ఆత్మహత్యలు చేసుకొని చనిపోయారు. మంత్రిగారు చదవని నోట్ చేసుకోవాలి. ఒక లేడీ ఫిజిసిస్ట్ మెంటల్‌గా డిసేంబ్ అయింది. ముగ్గురు వ్యక్తులు మెంటల్ స్ట్రెయిన్‌తో, ఫ్రస్టేషన్‌తో చిన్నవయసులోనే పెరాలిసిస్ నొక్కికు గురయ్యారు. వాళ్ళు పర్మినెంట్ ఉద్యోగస్థులు, అదేవిధంగా రైతులు కూడా వాళ్ళ ఇబ్బందులకు గురయ్యారు. టెక్నికలీగ ఆ ప్రాంతంలో ప్రతి సంవత్సరం కూడా ఈ షుగర్ ఫ్యాక్టరీ రాకముందే దాదాపు 3 వేల 500 ఎకరాలలో చెరకు పంట పండించేవారు. అప్పుడు బెల్లం వండుకొనేవారు. ఆ రైతుల ఇబ్బంది చూచి కోపరేటివ్ రంగంలో ఈ ఫ్యాక్టరీని స్థాపించడం జరిగింది. 1995 నుండి అది క్లోజ్ అయిన తరువాత రైతులు తమలపాకు తోటలు, మిర్చి, పసుపు వేసుకొంటున్నారు. రైతుల దురదృష్టమో చంద్రబాబు నాయుడు దురదృష్టమో తెలియదు గానీ 95-96, 96-97, 97-98 మూడు సంవత్సరాలలో వరుసగా అక్కడ వరదలు రావడం వలన అన్నిపంటలూ నష్టపోయారు. ఇప్పుడు రైతులలో కొంత రియలైజేషన్ వచ్చింది. ఎందుకంటే షుగర్ కేన్ వేసుకొంటే పెద్దగా పెస్టిసైడ్స్ వేయాల్సిన అవసరం ఉండదు. రైతుకు మంచి వికరలాభం ఉంటుందని భావించడం జరుగుతోంది. గతంలో కార్మికులు ఎన్నోసార్లు నిరసనదీక్షలు చేసి ఎన్నోవిధాలుగా నిరసన తెలిపినా కూడా ప్రభుత్వం లెక్కచేయకుండా ఉన్నంచున రైతులు, కార్మికులు ఎన్నడూ లేనివిధంగా గత మూడు సంవత్సరాల నుండి వరుసగా పంటనష్టం సంభవించడం వలన కూడా చెరకు ఒక్కటే ఆ ప్రాంతప్రజలకు గిట్టుబాటు అయ్యే పంట అని వారంతా భావించి రైతుల కార్మికుల ఐక్య వేదిక సమితిని ఏర్పాటుచేసుకొని రాజకీయాలకు అతీతంగా షుగర్ ఫ్యాక్టరీ తెరిపించడంతోనే కార్మికుల, రైతుల శ్రేయస్సు ముడిపడి వున్నదని భావించి దానికై వారు పోరాడుతున్నారు.

దీనికంటేముందు ఈ ప్రభుత్వం చేసిన నిర్వాకం ఒకటి చెబుతున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- త్వరగా ముగించండి. ఇంకా 2 నిముషాలలో పూర్తి చేయండి.

డా. డి.ఎల్. రవీంద్రారెడ్డి:- మా కడుపు కోత, ఎంతో బాధగా వుందిసార్. మీరే ఇట్లా మాట్లాడితే ఎట్లా సార్? మేమంతా కష్టపడి 1994లో షుగర్ డెవలప్‌మెంట్ ఫండ్ ఆఫ్ ఇండియా నుండి రు. 3 కోట్లు తెప్పించి ప్రారంభం చేసేదానికి గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఇన్ ప్రిన్సిపల్ ఒప్పుకున్నారు. అయితే ఈ ప్రభుత్వం తాము ఇచ్చే రుణానికి గ్యారంటీ వుండాలని వారు అన్నారు. 1994లో మా ప్రభుత్వం ఒప్పుకొంది. అయితే 1997లో ఈ ప్రభుత్వం 1993లో ఇచ్చిన గవర్నమెంట్ గ్యారంటీని రద్దుచేస్తూ 13-3-1997న భారతప్రభుత్వానికి ఒక లెటరు రాశారు. మేము గ్యారంటీ వుండమని వారికి రాసివ్వండని, ఎస్.డి.ఎఫ్ వారు ఒప్పుకొన్న రుణం రు. 2.5 కోట్లు ఇవ్వకుండా ఆపివేశారు. ముఖ్యమంత్రిగారు రాయలసీమ వాసి. షుగర్ ఫ్యాక్టరీకి సంబంధించి మా జిల్లా మంత్రిగారు వున్నారు. కేంద్రప్రభుత్వం ఇండస్ట్రీస్ అండ్ కామర్స్ శాఖవారు జీ.వో. ఎం.ఎస్ నెం. 297, తేదీ: 28-8-98న నాగార్జున షుగర్ ఫ్యాక్టరీకి రు. 5 కోట్లు 12
12:10 | లక్షల 415లు యిచ్చారు; మరి ధీనికే ఎందుకు యిచ్చారు; ఏ షరతుగా
మ; | ఇచ్చారు; ఏ లాభాపేక్షను తగించి ఇచ్చారు అనేది రయలసీ తెలపాలి. ఈ గురజాల షుగర్ ఫ్యాక్టరీకూడా బాలకాలంమంచి క్లోజ్ చెయబడివుంది; మా షుగర్‌ఫ్యాక్టరి క్లోజ్‌చెయబడివుంది; మీ షుగర్‌ఫ్యాక్టరీకూడా క్లోజ్ చెయబడివుంది. ఎందుకు ఈ ప్రభుత్వానికి రాయలసీమపాంతం అంటె అంత నిర్లక్ష్యం? ఎందుకు రాయలసీమలో కోపరేషిష్ రంగంలోవున్న అన్ని సంస్థలను మూసివేయడం జరుగుతోందని ప్రశ్నిస్తున్నాము. అసలు మీ ఉద్దేశ్యం ఏమిటి? రాయలసీమను ఇంకా వెనుకబాటు తరానికి గురి చేయాలనా అనేది నాకు అర్థం కావడంలేదు. వారు 19-2 నుంచి నిరవధిక నిరాహార దీక్ష చేస్తున్నారు. ఒక రైతు ఆరోగ్య పరిస్థితి బాగోలేదు.

20వ తేది నుండి ప్రతి మండలంలోనూ, ప్రతిరోజూ రాస్తారోకోలు, ధర్నాలు జరుగుతున్నాయి. 4-2-99నాడు డి.డి.ఆర్.పి. మీటింగ్ జరుగుతున్నపుడు రైతులు, కార్మికులు పెద్దఎత్తున వచ్చి ధర్నా చేస్తే, మా జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి డాక్టర్ జనార్దనరెడ్డిగారు, డాక్టర్ ఖలీల్ బాషాగారు, వీరారెడ్డిగారూ వచ్చి రైతులకు, కార్మికులకు ఖచ్చితమైన హామీ ఇచ్చారు. క్యాబినెట్ మీటింగ్ జరుగుతోంది, ఆ క్యాబినెట్ మీటింగ్‌లో చర్చించి, గురజాల ఫ్యాక్టరీలో రు. 5.00 కోట్లు ఇప్పించి మీ ఫాక్టరీని తెరిపిస్తామని హామీ ఇచ్చారు. ఆ హామీకి విరుద్ధంగా మీరు ఇవాల్టి వరకు ఎటువంటి చర్యలూ తీసుకోలేదు.

నా డిమాండ్ ఏమిటంటే, మీరు తెనుకబడిన ప్రాంతమ్మీద రాయలసీమలో ఉన్న ఏక్మాత్ర వ్యవసాయాధార పరిశ్రమను నిర్లక్ష్యం చేయకుండా గురజాల ఫ్యాక్టరీకి ఇచ్చినట్లుగా రు. 5.00 కోట్లు ఇచ్చింది కడప షుగర్ ఫ్యాక్టరీని తెరిపించాలి. అక్కడ చెరకు లేదని మీరు అనుకోవచ్చు. 3,000 ఎకరాలలో చెరకు ఉంది. ఇంకొక 3+4,000 ఎకరాలలో చెరకు వేస్తారు. దయచేసి ఇప్పటికైనా ఆ ఫ్యాక్టరీని తెరిపించెప్రయత్నం చేసి కార్మికులను, రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. భవిష్యత్‌లో రు.5.00 కోట్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాను.

శ్రీ కె. రామకృష్ణ – అధ్యక్షా, మంత్రిగారు బాగా ఆనందంగా ఉన్నారు. అక్కడ కడప కలెక్టర్ కార్యాలయం ఎదుట మొత్తం రైతులు, కార్మికులు పెద్దఎత్తున విడియోగ్ చేస్తున్నారు. మంత్రిగారిని ఏది అడిగినా బాగా వివరంగా సమాధానం ఇస్తారు. 1977-78 నుంచి 1994-95 వరకు వివరాలన్నీ ఇచ్చారు. కాని అసలు విషయం మాత్రం చెప్పలేదు. ఏమి చేయబోతోంది ప్రభుత్వం అనే విషయం మాత్రం, ఏమాత్రమూ కూడా ఇందులో చెప్పలేదు. 1976లో ఇలా జరిగింది, ఇన్ని గ్రామాలలో పంట వేసారు, ఇంత నష్టం వచ్చిందని చెప్పారు. హిందూపూర్‌లోని ఎన్.ఎస్.ఎఫ్.మ కూడా అప్పుడే చేసారు.

అసలు గవర్నమెంటే నిజంగా, ఆడపడిగా అన్ని డిల్యూట్ చేసి నష్టాలలోకి వెళ్లిన తరువాత వీటిని ప్రైవేటు వారికి ఇవ్వడానికి పూనుకుంటోంది. అసలు ప్రభుత్వ పాలసీయే అదని నాకు అనిపిస్తోంది. ఇదే కాదు, కోపరేటివ్ స్పిన్నింగ్ మిల్స్ కాని, కోపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీలు కాని – వాటికి నష్టాలు వస్తున్నాయి. దానికి గవర్నమెంటు ఎంతవంతిస్టేష్ తీసుకుని అవి చక్కగా నడిచేటట్లు చేయాలన్నది వారు ఆలోచన చేయడంలేదు.

నేను ఎక్కువగా వివరాంలోకివోను. కడప జిల్లాలో అన్ని రాజకీయ పార్టీలవారు, రైతు సంఘాలు, కార్మికులు, అందరూ కూడా 19వ తేదీ నుంచి విరవధిక నిరాహార దీక్షలు చేస్తున్నారు. ప్రతివోటా రాస్తారోకోలు చేస్తున్నారు. ప్రభుత్వంవారు ఏదైతే చెప్పారో దానికైనా కట్టుబడి దీనిని తెరిపించేందుకు చర్యలు తీసుకోవాలి. డి.డి.ఆర్.సి. మీటింగ్‌లో కలెక్టర్ బాషాగారు, ఇన్‌ఛార్జ్ మంత్రి జవార్మవరెడ్డిగారు, వీరా రెడ్డిగారు, ముగ్గురు కూడా వారందరి ముందు స్పష్టంగా హామీ ఇచ్చారు. గుంటూరు జిల్లా గురజాల ఫ్యాక్టరీకి రు. 5.00 కోట్లు ఇవ్వి ఏ విధంగా తెరిపిస్తున్నామో దీనికి కూడా అదేవిధంగా చేస్తామని చెప్పారు.

మన స్టేట్ గవర్నమెంట్ గ్యారంటీ ఇచ్చింది కూడా 13-3-1997వ విడ్రా చేసుకుంటామని చెప్పడం అనేది శోచనీయమ్మైన విషయం. గవర్నమెంట్‌ను మీ ద్వారా కోరేదేమంటే, దీనిని రెమ్యువర్ చేయడానికి అవకాశం ఉంది. షుగర్ కేన్ తక్కువ

పండిస్తున్నారని అన్నారు- మీరు రైతులకు కోమే ఇస్తే ముందుకు వస్తారు- దాదాపు 5,000 మండి 6,000 ఎకరాలకు మొగానే రైతులు షుగర్‌కేన్ పంటను వేయడానికి సిద్ధంగావున్నారు-

దీనితోపాటు అక్కడ దాదాపు 170 మంది శాశ్వత ఉద్యోగులు, 230 మంది తాత్కాలిక, సీజనల్ ఉద్యోగులు వున్నారు- మీరు సత్వర చర్యలు తీసుకున్నట్లయితే, వారిని ఆదుకున్నట్లవుతుంది- ఇప్పటికి 23 మంది చనిపోయినట్లుగా రికార్డు వుంది, గవర్నమెంటుకు కూడా ఆ విషయం తెలుసు- ఈ విషయంలో చర్యలు చేపట్టాలని కోరుతున్నాను- ప్రత్యేకించి కడప జిల్లాకు ఇద్దరు మంత్రులున్నారు- పొద్దుటూరు మిల్క్ ఫ్యాక్టరీ విషయంలో కూడా రైతులలో వ్యతిరేకత వచ్చింది- వీరా రెడ్డిగారు కూడా పట్టుబట్టి వి-ఆర్-ఎస్- ఇప్పించడానికి ప్రయత్నం చేసారు-

దీనికి కూడా రు- 5-00 కోట్లు ఇప్పించి, తెరిపించడం ద్వారా రైతులను, కార్మికులను ఆదుకునేందుకు తగు చర్యలు తీసుకోవాలని, ఈ విషయంలో ప్రభుత్వం దిత్వముస్తిని ప్రదర్శించాలని కోరుతున్నాను-

శ్రీ ఎం-ఎ- గఫూర్ (కర్నూల్):- అధ్యక్షా, రాయలసీమ ప్రాంతంలో మా జాధ ఏమిటంటే, కోపరేటివ్ సెక్టార్‌లో వుండే ఇండస్ట్రీస్ అన్నీ వరుసగా మూత పడిపోతున్నాయి- ఏ గవర్నమెంట్ వచ్చినా మా గగ్గోలు గగ్గోలుగానే మిగిలిపోతోంది- కాని ఆదుకునే నాధుడు మాత్రం కనపడడంలేదు- కడప సహకార చక్కెర ఫ్యాక్టరీకి సంబంధించి పెద్ద గొడవ జరిగింది, అది పత్రికలలో వచ్చింది కూడా- ఫ్యాక్టరీని కాపాడవలసిందిగా వర్కర్సందరూ డి-డి-ఆర్-సి- పద్ధకు వచ్చి కడగడం జరిగింది, మంత్రులు కూడా వచ్చి హామీ ఇచ్చారు-

కోపరేటివ్ సెక్టార్ అనేది పేరుకే కోపరేటివ్ సెక్టార్ తప్ప, ఆ వ్యవహారం అంతా గవర్నమెంటే నడుపుతోంది- ఇష్టం వచ్చిన పద్ధతిలో ఎం-డి-లను మారుస్తున్నారు- తమకు ఇష్టం వచ్చినవారిని డైరక్టర్లుగా నామినేట్ చేస్తున్నారు- కోపరేటివ్ స్పిరిట్‌తో నడుస్తున్న బోర్డు లాభాలలో నడుస్తున్నాయి- కడప కోపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీకి సంబంధించి, ప్రభుత్వ విధానాల వల్ల అది నష్టాల పాలైనపుడు, మేము ప్రభుత్వాన్ని అడిగేది – అక్కడ రైతులు ముందుకొస్తున్నారు, కార్మికులు ముందుకు వస్తున్నారు- ఆంధ్ర ప్రాంతంలోని గురజాలలో ఒక అవకాశం ఇస్తున్నారు- దయచేసి అటువంటి అవకాశం కడప ప్రజలకు ఇవ్వండి- వారు మేము నడిపిస్తామనే పద్ధతిలో వెబుతున్నపుడు వారికి ఒక అవకాశం ఇవ్వండి- ఎందుకబడ్డ ప్రాంతంలో ఎంప్లాయిమెంట్ పొటెన్షియాలిటీ వుంటుంది-

కేజీలకు పెరకు గిట్టుబాటు ధర గ్యారంటీ ఇస్తే, కె.సి. కెనాల్ వాటర్ ఫెసిలిటీస్‌తో పంటలు బాగా పండుతాయి. కడప షుగర్ ఫ్యాక్టరీని మూసివేయడం చాలా అన్యాయం.

ఇక్కడ ఒక ఆప్షన్ ఇచ్చారు. ఐ.డి.బి.ఐ.లో లిక్విడేషన్‌కు అర్మర్ ఇచ్చారని చెప్పారు. గవర్నమెంట్ ఏ మాత్రం శ్రద్ధ కనుక తీసుకుని వున్నా ఆ పరిస్థితి వచ్చేదా? ఇప్పుడు అడ్వొకేట్‌ను పెట్టామని చెప్పారు. ఐ.ఓ.బి.ఐ. వారు కేసు ఫైల్ చేసినపుడు కనక గవర్నమెంట్ ఇంటర్వీన్ అయి మేము ఆపోజిస్తున్నాము అనే పద్ధతిలో చెబితే అది కోర్టుకు సోయేది కాదు. సుబ్బారెడ్డి కమిటీ అన్నారు. సుబ్బారెడ్డి కమిటీ గురించి ఎప్పుడూ వర్షకు రాదేదు కానీ గొంతు కోయడానికి మాత్రమే సుబ్బారెడ్డి కమిటీ పనిచేసేటట్లుగా వుంది. దాని మీద వర్షు పెట్టండి. కోపరేటివ్ సెక్టార్‌లో కడప షుగర్ ఫ్యాక్టరీని తెరిపించేందుకు ప్రయత్నించండి.

మీ కాన్స్టిట్యుఎన్సీలో చిన్న చిన్నవాటి కోపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీ లేస్తే ఫ్యాక్టరీ నడవడానికి అన్ని అవకాశాలూ వున్నాయి. కేవలం ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే, ఉద్దేశ్య పూర్వకంగా అని మాత పడింది. కర్మాగార పరిధిలో ఎన్నో. కడప చక్కెర మిల్లును తెరిపించడానికి సహాయం చేయండి. కోపరేటివ్ సెక్టార్‌లో ఎక్కడైనా రైతులు కార్మికులు ముందుకు వస్తే మీరు పునరాలోచించుకుని సహాయం చేయండి. సుబ్బారెడ్డి కమిటీ పేరుతో గొంతులు కోయడం కాకుండా ఆప్కాంతం వారికి ఉపయోగపడే ఇండస్ట్రీస్ నడిపించాలని నేను మీ దా.ర కోరుతున్నాను.

శ్రీ కె. విద్యాధరరావు:– తప్పకుండా. గౌరవ శాసన సభ్యులు డి.ఎల్. రవీంద్రా రెడ్డిగారు, రామకృష్ణగారు, గఫూర్‌గారు కడప కోపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీ గురించి అందోళన చెందుతూ మాట్లాడారు. ఏమైనాసరే దానిని తిరిగి తెరిపించాలి, అందుకు తగిన చర్యలను ప్రభుత్వం తీసుకోవాలని కోరారు. గౌరవ సభ్యులు ఒకటి అర్థం చేసుకోవాలి. గత ప్రభుత్వాలు చేసిన నిర్లక్ష్యాలు, వారు చేసిన లోటుపాట్లు అన్నీమేము మోస్తున్నామని వారు గమనించాలి

(అంతరాయం)

12.20 మ. శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:– ఇంకో ఐదారు నెలలకే వెళ్లిపోతారు...

శ్రీ కె. విద్యాధరరావు:– పోతుందో, ఉంటుందో ప్రజలే చెబుతారు. ప్రజలే నిర్ణయిస్తారు. లక్ష్మీనారాయణగారు కారు, వాస్తవాలు చెబుతూ ఉంటే కంగారు పడతారేమిటి? 7,437 మంది షుగర్‌కేన్ గ్రోయర్స్ నుండి షేర్ క్యాపిటల్ రు.1,71,30,000/–లు, గవర్నమెంట్ షేర్ క్యాపిటల్ రు. 54,11,000/–లతో 1973లో ఈ ఫ్యాక్టరీ ప్రారంభిస్తే, 1978లో క్లోజింగ్ జరిగింది. దీనికిపాసిటీ 1,62,000

ఉన్నాయి. 9 శాతం రికవరీ బ్రేక్‌ఈవెన్ అన్నాము. తరువాత రెండున్నర సంవత్సరాల వరకు 1 లక్ష మెట్రిక్ టన్నులకు రైతులు పండించడం జరిగింది. ఆ షుగర్‌కేన్‌ని క్రషీ చేయడం జరిగింది. పనికి అక్యుములేటెడ్ లాసెస్ పెరగడంవల్ల ఈనాడు ఈ ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్‌కు రిటెగి కట్టే పరిస్థితి లేనందువల్ల, షుగర్‌కేన్ ఉపయోగించడంవల్ల ఈ రోజు మోసివేసే పరిస్థితి వచ్చిందని గౌరవసభ్యులకు తెలుసు.

కొన్నాయి హ్యాకోర్బ్‌లో ఐ.డి.బి.ఐ.కి లోన్ రీపేమెంట్ చేయని కారణంగా ప్రిన్సిపల్ రు. 86.50 లక్షలు దాని మీద వడ్డీ రు. 1,25,000/-, లిక్విడేటెడ్ డ్యామేజెస్ రు. 1,77,000/- మొత్తం రు. 1,89,50,000/-లను, ఐ.డి.బి.ఐ కోర్ట్‌లో పిటిషన్ అయినందున మొత్తం స్వీకరించమని నీకి చెయడం జరిగింది. గిడ్డంగులు, ఆఫీసు సీజ్ చేశారు. వారు అన్నట్లు అది వాస్తవమే కౌంటర్ చేయడానికి కూడా లేదు. ఎందుకంటే బుక్స్ అన్నీ కూడా ఐ.డి.బి.ఐ. వారు సీజ్ చేశారు. గతంలో ముఖ్యమంత్రి ప్రభుత్వంతో సంప్రదించి ప్యానెల్ 'ఎ' కాన్సిస్టెన్సీ-ఎస్-షాప్‌ను ప్రత్యేకంగా నియమించడం జరిగింది. ఇంటరేమ్ ఆర్డర్ వెకేట్ చేయడానికి ప్రయత్నం జరుగుతోంది. అదీకాకుండా ఐ.సి.ఐ.సి.ఐ. వారు కూడా కోర్ట్‌కో దావా వేశారు. మన రాష్ట్రప్రభుత్వం ఈ షుగర్ ఫ్యాక్టరీని సహకార రంగంలో పెరుగుపరచాలనే ఉద్దేశ్యంతో ఈనాడు పనిచేసిన పరిశీలన చేయడం కోసం సుబ్బారావ్‌గారి కమిటీని వేశాము. అది ఇంకొక ఉదహరించవలసి. 8 ఫ్యాక్టరీలు 'ఎ' కాటగిరీలో, 6 ఫ్యాక్టరీలు 'బి' కాటగిరీలో, 4 ఫ్యాక్టరీలు 'సి' కాటగిరీలో అంటే నెట్‌వర్త్ సెగెటివ్‌గా ఉంటే షుగర్‌కేన్ లేని కారణంగా 4 ఫ్యాక్టరీలను మూసివేయడం జరిగింది. నంద్యాల, కర్నూలు పాలకొల్లు, గురజాల.

నంద్యాల ఫ్యాక్టరీ గురించి తమరికి తెలుసు. ఇష్కోవారు కూడా పెట్టుబడి పెట్టి వానిని రివైవ్ చేయాలని అంగే షుగర్‌కేన్ లేని కారణంగా రివైవ్ చేయని మాట వాస్తవమే. గురజాల విషయంలో రు. 5 కోట్లు కట్టారు. రాయలసీమని నిర్లక్ష్యం చేస్తున్నారనే అనుమానం వారు వ్యక్తపరచారు. ఏ ప్రాంతాన్ని నిర్లక్ష్యం చేయాలనే ఆలోచన ఈ రాష్ట్ర ప్రభుత్వానికి లేదు. ఏది ఏమయినాసరే, ఈ రోజు మూడు ప్రాంతాలను సమగ్రంగా అభివృద్ధి చేయాలనే ఉద్దేశ్యంతో ఉన్నాము. అందరికీ తెలుసు. అవాడు ఇరిగేషన్ ప్రాజెక్ట్స్ చేపట్టినప్పుడు ఆయకట్టు వాటర్ అని ప్రాంతీయ అభివృద్ధికి ఖర్చులు చేసింది ఎవరో చెప్పవలసిన అవసరం లేదు. నేను వాదనలోకి వెళ్లదలచుకోలేదు.

కోఆపరేటివ్ సెక్టార్‌లో, ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్‌కి వన్‌టైమ్ సెటిల్‌మెంట్ క్రింద వాదావు రు. 25 కోట్లు గురజాలకి కట్టవలసి ఉంటే రు. 5 కోట్లు సెటిల్‌మెంట్ చేయడం జరిగింది. దీనిని బేస్ చేసుకొని వన్‌టైమ్ సెటిల్‌మెంట్‌కి వారు అంగీకరించారు కాబట్టి అన్ని కోఆపరేటివ్ ఇన్‌స్టిట్యూషన్స్‌కి అంటే ప్రత్యేకంగా ఈనాడు పాలకొల్లు, కర్నూలు, నంద్యాల మొదలయిన వాటికి ఎక్కడయితే ఈ వన్ టైమ్ సెటిల్‌మెంట్ ద్వారా తగ్గించవచ్చు కొంత

వరకు కోఆపరేటివ్ సెక్టార్ నుండి బయటపడే అవకాశానికి ప్రయత్నం జరుగుతోంది. నిగోషియేట్ చేయడం జరుగుతోంది. ఆ తరువాత మేము పేమెంట్ చేయడానికి సిద్ధంగా ఉన్నాము. దీనిని రివైవ్ చేయాలని వారు అన్నారు. కోర్ ఏరియా ని వెకేట్ చేయడానికిగాను ప్రభుత్వం ఆస్తి వరుసలు తీసుకుందోంది. ఒక్కసారి మ్యాటర్ కోర్టులో సెటిల్‌మెంట్ అయిన తరువాత ఫుల్ అమౌంట్ సెటిల్‌మెంట్ ద్వారా పేమెంట్ చెయ్యాలనే ఉంది. కడపలనే కాదు. ఇతర కోఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీస్‌లో వన్‌టైమ్ సెటిల్‌మెంట్ చేయడానికి ముఖ్యమంత్రిగారు అనుమతించారు. నెగోషియేషన్స్ జరుగుతున్నాయి. అన్ని నెగోషియేషన్స్ అయిన తరువాత పేమెంట్ చేసి రివైవ్ చేయడానికి ప్రయత్నిస్తాము.

డా. డి.ఎల్. రవీంద్రారెడ్డిగారు అనుభవం ఉన్న వ్యక్తి. కేవలం ఏదో మాట్లాడాలని మాట్లాడి అవాస్తవాలను చెప్పడం మంచిది కాదు. రెండువేల ఎకరాలు చెరకు క్రింద ఉందని అన్నారు. ప్రభుత్వ రికార్డ్స్ ప్రకారంగా 200 హెక్టార్లు మాత్రమే ఉంది. వారు అన్నట్లు 2,000 ఎకరాలు ఉంటే రైతులు ముందుకు వస్తే, ఈనాడు అనేక సంస్థలు రివైవ్ చేయడానికి ముందుకు వస్తున్నాయి. ప్రైవేట్ సెక్టార్‌లో ముందుకు వస్తున్నారు. తప్పకుండా వారంతా సహకరించి ప్రోత్సహిస్తే, స్టే వెకేట్ అయితే నెగోషియేషన్స్ ద్వారా ఆ డ్యూస్ అన్నీ సెటిల్ చేసి ప్రైవెటైజేషన్‌కి అనుకూలంగా చేసి రివైవ్ చేయడానికి ప్రయత్నం చేస్తామని తమ ద్వారా గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాము.

డా. డి.ఎల్. రవీంద్రారెడ్డి:- కడప జిల్లాలోని కమలాపురం నియోజకవర్గంలో, వేరారెడ్డిగారి జిల్లా నియోజకవర్గంలో మొత్తం 2,000 ఎకరాల చెరకు ఉంది. వారంతా వీళ్ళూరు, నెల్లూరుకు తీసుకువెళుతున్నారు. చెరకు ఉండేది వాస్తవమే. మంత్రిగారు కప్పిపుచ్చాలని చూస్తున్నారు. అది కారణం కాదు. స్పెసిఫిక్‌గా గురజాలకి ఇచ్చినట్లు మా కడప జిల్లా ఫ్యాక్టరీకి రు. 5 కోట్లు ఇచ్చి వన్‌టైమ్ సెటిల్‌మెంట్ ఎంటవే చేస్తారా? కోర్ ఏరియా 4 సంవత్సరాల నుండి ఉంది. ఇంకో 4 కాని, 10 సంవత్సరాలుకాని పట్టవచ్చు. అది తెలియదు. కాబట్టి గురజాలకి ఇచ్చినట్లుగా రు. 5 కోట్లు ఇక్కడ ఇచ్చి వన్‌టైమ్ సెటిల్‌మెంట్ చేస్తారా? వారికి చేతకాకపోతే చెప్పమనండి. కార్మికులు, రైతులు ఆ ఫ్యాక్టరీని నడుపుకోవడానికి సిద్ధంగా ఉన్నారు?

శ్రీ కె. విద్యాధరరావు:- ఎవరికి చేతవవుతుందో, ఎవరికి చేతకాదో డి.ఎల్. రవీంద్రారెడ్డిగారికి బాగా తెలుసు. ఈనాడు కోఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీస్ చూసినట్లయితే క్రితం సంవత్సరం 5 ఫ్యాక్టరీలు లాభాల్లో నడిచాయి. ఈ సంవత్సరం 4 ఫ్యాక్టరీలు లాభాల్లోకి వస్తున్నాయి. మొరటిసారి నిన్నవే డైరెక్టర్, షుగర్స్ సేల్‌మెంట్ కూడా ఇవ్వడం జరిగింది. Totally, 11 units we have recorded, 8 Units have recorded a recovery upto 10 plus. గత చరిత్రలో ఏనాడు లేదు. గత

(2) కడప కోఆపరేటివ్ షుగర్స్ లిమిటెడ్‌ను ప్రారంభించుట
గురించి.

సంవత్సరం 15 లక్షల టన్నుల చెరకు క్రష్ చేస్తే, ఈ సంవత్సరం 21 లక్షల టన్నులు క్రష్ చేయబోతున్నాము. ఈవాడు క్రషింగ్ కెపాసిటీ 21,000 టన్నులు పర్‌డే ఉంది. అయితే 20,000 టన్నుల స్థాయికు క్రష్ చేస్తున్నాము. ఈనాడు కోఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీలు సమర్థవంతంగానే ఉన్నాయి. గతంలో ఏనాడు లేదు. మొట్టమొదటిసారి ట్రాక్స్ కూడా వేసున్నాము. కోడవరం ఫ్యాక్టరీ ప్రాఫిట్స్ మీద ఇన్‌టెమ్‌ట్రాక్స్ వేస్తోంది. ఈ విధంగా సమర్థవంతంగా ప్రభుత్వం నడిపిస్తుంది. రు. 5 కోట్లు ఇచ్చి రివైవ్ చేస్తారా అని అడిగారు. నేను ఇందాకే చాలా ఇచ్చాను. క్లోజ్‌లో వున్న పిక్టరీ అయిన తరువాత్ పేమెంట్స్ చేయవలసిన మేరకు ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్‌లో పేమెంట్స్ వేసి రివైవ్ చేయడానికిగాను అన్ని చర్యలు తీసుకుంటాము.

శ్రీ కె. రామకృష్ణ:- మంత్రిగారు చెప్పారు. మేము ఆవేదనతో చెబుతున్నాము. వారి వెనక ఉన్న కడప జిల్లా మంత్రులు వీరారెడ్డిగారు, ఖలీల్‌భాషాగారు ఆవేదన వెందుతున్నారు. కడప జిల్లాలో అన్ని పార్టీలవారు, రైతు సంఘాలు ఏకాభిప్రాయంతో డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వ పాలసీ అర్థం కావడం లేదు. ప్రతిదానిలో ప్రజల భాగస్వామ్యం ఉంది. అందరినీ ఇన్‌వాల్వ్ చేస్తున్నామని అంటున్నారు. సహకార రంగంలో ఉన్న దేనిని ఇలా చేస్తున్నారు. దీనిలో 9,000 మంది సభ్యులున్నారు. రైతులు ఉన్నారు. వారిని ఇందులో ఇన్‌వాల్వ్ చేయండి. వారికి ఇప్పించండి. ప్రతిదానికి ప్రైవేటైజేషన్ అనే మంత్రాన్ని నేర్చుకున్నారు. ఇది సరయినది కాదు. ప్రభుత్వం ఓపెన్‌గా చెప్పింది. కాని చెప్పేది ఒకటి, చేస్తున్నది ఒకటి. ప్రజల భాగస్వామ్యంతో రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళతాము అనేవారు రైతులంతా భాగస్వాములుగా ఉన్నదీనిని కోఆపరేటివ్ సెక్టార్ నుండి ప్రైవేట్‌కి ఎందుకు ఇవ్వాలంటున్నారు. కాబట్టి ప్రభుత్వాన్ని చర్యలు తీసుకోమనండి. రు. 5 కోట్లు వెంటనే రిలీజు చేయమనండి. అక్కడ అప్లికేషన్స్ ఇరుపుతున్నారు. ముఖ్యంగా 19వ తేదీ నుండి నిరవధిక నిరాహారదీక్ష చేస్తున్నారు. మూడు రోజులు అయింది. వారంతా కడప జిల్లా కలెక్టర్ ఆఫీస్ ముందు కూర్చున్నారు. ప్రభుత్వం తరపున ఎవరినయినా పంపింది వారి దీక్షను విరమింపజేయమనండి. ప్రభుత్వం వెంటనే చర్య తీసుకోవాలి. ఏదో చెబితే సరయినది కాదు. స్టేటుమెంటు దండిగా ఇచ్చారు. కాని దీనికి మాత్రం మంత్రిగారు సూటిగా చెప్పడం లేదు. వెంటనే రు. 5 కోట్లు ఇప్పించి దానిని ఆదుకోమనండి.

12.30 మ.

శ్రీ ఎం.ఎ. గఫూర్:- అధ్యక్షా, విద్యాధరరావుగారు మాట్లాడుతూ ఎవరో రాజ్యంలో ఇట్లా జరిగింది అని అన్నారు. మీరు కొత్తగా అధికారంలోకి రాలేదు. ఇంతకు పూర్వం మీరు అధికారంలో ఉన్నారు. ఈ రాష్ట్రంలో ఈ ఫ్యాక్టరీ పెట్టినప్పటి నుంచి సగం కాలం మీరు అధికారంలో ఉన్నారు. సగం కాలం వారు అధికారంలో ఉన్నారు. రాష్ట్ర ఇంకొకరిపై వేసి తప్పించుకోవడం మంచిది కాదు. ప్రభుత్వం ముందర్లు జాగ్రత్త చర్యలు తీసుకొని ఉన్నట్టయితే కోర్టులో ఎక్స్‌పార్టీ ఆర్డరు వచ్చేది కాదు. ఈ విషయంలో ప్రభుత్వ నిర్లక్ష్యం ఉంది. గతంలో సభలో చర్చకి వచ్చినప్పుడు నేను వెంకటే

చేయించడానికి ప్రయత్నం చేస్తామని చెప్పారు. కానీ ఇంతవరకు చేయలేరు. ఐ.డి.బి.ఐ వారితో సెటిల్‌మెంట్ చేయండి. ప్రభుత్వం ఇన్‌షియేటివ్ తీసుకొని ఐ.డి.బి.ఐ వారితో మాట్లాడితే సొల్యూషన్‌కి మార్గం ఉంటుంది. ఐ.డి.బి.ఐ వారు రిలీఫ్ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారు. బాగా కంపెనీల విషయంలో వారు చేశారు. అప్‌టాఫ్ కోర్టు సెటిల్‌మెంట్‌కి మేరు ప్రయత్నం చేస్తారా లేదా? రైతులు సభ్యులుగా ఉన్నారు. వారు ముందుకు వచ్చి ఫ్యాక్టరీ నడిపించుకొంటామని అంటున్నారు. షేర్ హోల్డర్స్ రమ్మంటామని అంటుంటే మీరు ఎందుకు ఇవ్వడం లేదు. ప్రయివేటు సెక్టార్‌వైపే ఎందుకు మొగ్గు చూపుతున్నారు. రైతులతో నడిపించండి. నంద్యాల షుగర్ ఫ్యాక్టరీలో కూడా నిరాహార దీక్షలు చేస్తున్నారు. అందులో ఇథీకో వారువాళ్ళ పెట్టుబడులు పెట్టారు. కంపెనీని అప్‌డేట్ చేశారు. టెక్నాలజీని అప్ డేట్ చేశారు. తెలుగు గంగ వచ్చాక నీరు ఎన్నో రెట్లు అప్‌డేట్ మెకనైజేషన్ ఉంది కాబట్టి దయనేని దీనిని తెరిపించండి.

శ్రీ కె విద్యాధరరావు:– అధ్యక్షా, నేను ఇందాకన స్పష్టముగా చెప్పాను. సెగోషియేషన్స్ ద్వారా, అప్‌టాఫ్ కోర్టు సెటిల్‌మెంట్ ద్వారా ప్రయత్నము చేసి 25 కోట్ల రూపాయల దీనిని 5 కోట్ల రూపాయిలకు సెటిల్ చేశారు. ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్ సెక్షన్లో సెటిల్‌మెంట్‌కు ముందు ప్రయత్నం చేశాము అన్నా ఒకేసారి చేయడం సాధ్యం కాదు. మేము ఒక ఇష్యూలో బేకప్ చేస్తే వారు అంగీకరించారు అదే మాదిరిగా మిగతా కోఆపరేటివ్ ఇన్స్టిట్యూషన్స్‌తో, ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్‌తో ఏవైతే బకాయిలు ఉన్నాయో వాటిలో సెగోషియేట్ చేసి, సెటిల్‌మెంట్ చేసి, మేము తిరిగి ప్రయివేటు సెక్టారులో రివైవ్ చేయడానికి సంపూర్ణముగా ప్రయత్నము చేస్తామని నిర్మొహమాటముగా చెపుతున్నాను. కడప, నంద్యాల ఫ్యాక్టరీల విషయంలో సరైన చర్యలు తీసుకొంటున్నాము. ప్రయివేటు సెక్టారుకి రివైవ్ చేయడానికి ప్రయత్నం చేస్తాము.

డా. డి.ఎల్. రవీంద్రారెడ్డి:– మంత్రిగారు ప్రయత్నం చేస్తామని అంటున్నారు. నాలుగు సంవత్సరాల నుండి ప్రయత్నం చేస్తూనే ఉన్నారు. అందు మూడు సంవత్సరాల నుండి వ్యవసాయ మరియు షుగర్ శాఖల మంత్రిగా ఉన్నారు. క్లియర్ కట్‌గా చెప్పమనండి. మార్చి 31 లోపు ఐ.డి.బి.ఐ.తో సంప్రదించి సెటిల్ చేయమనండి.

శ్రీ కె. విద్యాధరరావు:– అధ్యక్షా, గౌరవ సభ్యులందరికీ ఈ అంశం కోర్టులో ఉందని తెలుసు. హైకోర్టు ఆర్డర్స్‌పై స్టే చేశారు. కమీషనర్‌గారు ఐ.డి.బి.ఐ.కి హాండోవర్ చేశారు. మేము సంప్రదించి ఇష్యూని సెటిల్ చేస్తాము. సమస్య కోర్టులో పెండింగ్ ఉన్న దృష్ట్యా క్లియర్ కట్‌గా చేస్తానని నేనెలా చెప్పగలను. మేము సీనియర్‌గా కమిటీమెంట్‌తో పనిచేసి గురజాల ఫ్యాక్టరీ విషయమై ప్రయత్నం చేశాము.

(2) కడప కోఆపరేటివ్ షుగర్స్ లిమిటెడ్‌ను ప్రారంభించుట గురించి-

వారు మేజర్ అమౌంట్‌కి ఒప్పుకొన్నారు. దీనికి కూడా వారు ఒప్పుకొంటారన్న నమ్మకం నాకు ఉంది. తప్పకుండా అఫిషీ కోర్టు సెటిల్‌మెంట్ క్రింద ప్రయత్నం చేసి, నెగోషియేట్ చేసి, రిజాల్యుచేసి ప్రయివేటు సెక్టార్‌లో అతి త్వరలో ప్రయివేటైజ్ చేయడానికి అన్ని చర్యలు తీసుకొంటాము. ఉచాహరణకు పాలక్కొల్లు, గుగజాల గురించి రెండవసారి టెండర్లు పిలవడానికి సిద్ధముగాఉన్నాము. కడప సుద్దాల విషయములో వన్‌టైం సెటిల్‌మెంట్ ద్వారా ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్‌తో సెటిల్‌చేసి ప్రయివేటు సెక్టారుకి ఇవ్వడానికి ప్రయత్నం చేస్తాము.

డా. డి.ఎల్. రవీంద్రారెడ్డి:- బడ్జెటు సమావేశాల లోపు చేయగలరా?

Sri K. Vidyadhara Rao:- I can only give an assurance in all earnestness that I don't mind to inform the House of the progress. We will take definite action.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, కడప జిల్లాలో రోజుకి 1250 మెట్రిక్ టన్నుల నిర్ధారిత సామర్థ్యంతో 1973వ సంవత్సరంలో కడపలో కడప సహకార చక్కెర ఫ్యాక్టరీని స్థాపించడం జరిగింది. హైకోర్టు ఆర్డర్స్ ప్రకారంగా వీటి వేయడం జరిగిందని మంత్రిగారు చెప్పారు. ప్రయివేటు వారికి ఇవ్వి నడిపిస్తామని మంత్రిగారు అంటున్నారు. అంటే ప్రయివేటు వారికి అమ్మేయాలని అనుకొంటున్నట్లు కనిపిస్తోంది. చాలా షుగర్ ఫ్యాక్టరీలు మూతపడుతున్నాయి. దీని విషయమ్మీ డిస్కస్ చేద్దాము.

శ్రీ కె. విద్యాధరరావు:- చాలా ఫ్యాక్టరీలు మూతపడుతున్నాయని బ్లాన్‌కెట్ స్టేట్‌మెంట్ ఇవ్వడం కాదు. 18 ఫ్యాక్టరీలకు గాను నాలుగింటినే మూసేయడం జరిగింది. మిగతా వాటి కండీషన్స్ ఇంప్రూవ్ అయినాయి. వీటికి సంబంధించి నేను స్టేట్‌మెంట్ కూడా ఇచ్చాను. గత సంవత్సరం 5 ఫ్యాక్టరీలు లాభాల్లోకి వచ్చాయి. ఈ సంవత్సరం మరో నాలుగు ఫ్యాక్టరీలు లాభాల్లోకి రాబోతున్నాయని తెలియజేస్తున్నాను.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- నిజాం షుగర్ ఫ్యాక్టరీ, మిర్యాలగుడాలో ఉన్న ఫ్యాక్టరీలు మూత పడుతున్నాయి.

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, ఆయనకి కోఆపరేటివ్ సెక్టార్‌కి, పబ్లిక్ సెక్టార్ అండర్‌టేకింగ్స్‌కి తేడా తెలియడం లేదు.

(అంతరాయం)

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– ఏడ్నెనా షుగర్ ఫ్యాక్టరీనే. ఏ విధంగా నడిపిస్తారు అస్యూరెన్స్ ఇవ్వమంటే ఇవ్వరు. కార్మికులు ఆకలి చావులకు గురౌతున్నారు. ఇది ముఖ్యమైన సమస్య. మాకు సమాధానం చెప్పాలి. ముఖ్యమంత్రిగారు ప్రతిపక్షాలు మాట్లాడుతున్నప్పుడల్లా వీరు ఊరికే లేస్తున్నారని అంటారు. మీకేమీ సర్మైన సమాధానం చెప్పడం చేతకాదు.

(అంతరాయం)

శ్రీ కె. విద్యాధరరావు:– అసలు 304 వేసిన ఆయన సంతృప్తి చెంది కూర్చొన్నాడు. ఈ నాయకుడు లేచి సమాధానం చెప్పాలనీ, అస్యూరెన్స్ ఇవ్వాలని అంటున్నారు. ఒకపారి రికార్డులు చూసుకొంటే ఆయనకే నేను చెప్పిన సమాధానం తెలుస్తుంది. నేను క్యాటగారికల్‌గా చెప్పాను. అయినప్పటికీ అస్యూరెన్స్ ఇవ్వాలని పట్టుబడితే అర్థమేమిటి?

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– ఎంత డబ్బు రిలీజ్ చేస్తున్నారో చెప్పమనండి.

శ్రీ కె. రామకృష్ణ:– డబ్బులు ఇస్తామని చెప్పండి సార్. మంత్రిగార్కి సమస్య బాగా అర్థమయ్యింది. ఆయన క్లియర్‌గా ఉన్నారు. మమ్మల్ని కన్‌ఫ్యూజ్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఆయన దగ్గర వివరాలన్నీ ఉన్నాయి. సమస్య కోర్టులో డబ్బులు కట్టినందువల్ల ఉంది. మీరు 5 కోట్ల రూపాయలు రిలీజ్ చేయండి. కోర్టులో సెటిల్ అవుతుంది. కోఆపరేటివ్ సెక్టారులో బాగానే మిగతా షుగర్ నడుపుతున్నట్లు మంత్రిగారు చెప్పారు. మరి దీనివి ప్రయివేటు వారికి ఇవ్వాలా? మీవ్నెకేనేమో కోఆపరేటివ్ సెక్టార్‌లో నడవాలా? మా రాయలసీమ, కడప జిల్లావి ప్రయివేటుకి ఇస్తారా? ఈ పద్ధతి సర్మైనది కాదు. మిగతా ప్రాంతాలలో ఏ రకమ్మైన చర్యలు గ్మైకొని కోఆపరేటివ్ సెక్టార్‌లో ముందుకు తీసుకువెళుతున్నారో అదే రకంగా ఇక్కడా చేయాలని కోరుతున్నాను. కె.సి. కెనాల్ మోడ్రన్మైజేషన్ పనులు జరుగుతున్నాయనీ, భవిష్యత్తులో ఇరిగేషన్ పొటెన్షియల్ బాగా ఉంటాయని, షుగర్ కెన్ బాగా పండిస్తారని మంత్రిగారు చెప్పారు. అందువల్ల మంత్రిగారు 5 కోట్ల రూపాయలు విడుదల చేస్తామని స్పష్టముగా చెప్పాలి. కడప జిల్లాలో జరుగుతున్న అందోళనను అపడానికి ఇక్కడ ప్రభుత్వం హామీ ఇచ్చి ఆ హామీని వారికి తెలియజేసి వారి అందోళనను విరమింపజేయాలని కోరుతున్నాను.

Deputy Speaker:- All papers are deemed to have been laid on the Table of the House.

1. "A copy in each of 12th and 13th Annual Reports of Andhra Pradesh Electronics Development Corporation Limited for the years 1992-93 and 1993-94 respectively as required under Section 619-A(2) of the Companies Act, 1965."

2. "A copy of 21st Annual Report of Sponge Iron India Limited for the year 1995-96, as required under Section 619-A(2) of the Companies Act, 1956."

Mr. Deputy Speaker:- The matter posted under Rule 304 is postponed to tomorrow.

12.40 | శ్రీ వై.ఎస్. వివేకానందరెడ్డి:- 5 కోట్ల రూపాయలు వెంటనే రిలీజ్ చేసినట్లుగా చెప్పారు. కే.ఓ. యిచ్చి, కడపకు పంపించి అక్కడ నిరాహార దీక్ష చేస్తున్నవారిచేత దీక్ష విరమింపచేయాలి. అపుట్ ఆఫ్ ది కోర్టు అన్నడానికి వారు ఒప్పుకోవాలి.

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, మళ్ళీ నేను గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. మేము అవుట్ ఆఫ్ ది కోర్టు సెటిల్‌మెంట్ చేసి ఎంత కట్టవలసి వస్తుందో అది ఫైనాషియల్ ఇన్‌స్ట్రుమెంట్ ద్వారా నెగోషియేట్ చేసి, రాష్ట్ర ప్రభుత్వానికి నష్టం లేకుండా చేయడం జరుగుతుంది. మనం తీసుకున్న 86 లక్షల రూపాయలు ఇప్పుడు 3 కోట్ల 89 లక్షల రూపాయలు అయింది. గురకాల విషయంలో వివిధంగా అయితే వారు ఒప్పుకున్నారో అదేవిధంగా దీనికి కూడా ప్రయత్నం చేసి, కోర్టులో సెటిల్‌చేసి, సమస్యను పరిష్కారం చేస్తాము. కోపరేటివ్ సంస్థలతో దీనిని పోల్చడానికి లేదు.

శ్రీ వై.ఎస్. వివేకానందరెడ్డి (పులివెందుల):- కొందరు మంత్రులు ఒప్పుకున్నారు. మంత్రి ఇన్ చార్జ్ మంత్రి ఈ విషయమై కమిట్‌మెంట్ యిచ్చారు.

Sri K. Vidyadhara Rao:- I am also saying the same thing. We will resolve the issue in the Court and settle the issue.

(అంతరాయం)

శ్రీ కె. రామకృష్ణ:– అధ్యక్షా, ఈ విషయమ్మీద ముగ్గురు మంత్రులు చెప్పారు. ఇక్కడ ఒక్క మంత్రి చెపితే సరిపోతుంది.

మిస్టర్ స్పీకర్:– అది వాళ్ళ సబ్జెక్టు కాదు.

శ్రీ కె. విద్యాధరరావు:– ఇప్పటికి 10 సార్లు చెప్పాను. We will settle the issue. We are negotiating with the financial institutions. గురజాలలో చేసిన విధంగా ఫ్రెనాక్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్ ద్వారా నెగోషియేట్ చేసి చేయడం జరుగుతుందని చెపుతున్నాను. అన్ని విషయాలూ అందులో వున్నాయి. డిమాండు మూడు కోట్ల రూపాయలు వుంటే 5 కోట్ల రూపాయలు యివ్వండి అంటారేంటి? ఇదెక్కడి గొడవ?

(అంతరాయం)

శ్రీ కె. రామకృష్ణ:– వీరా రెడ్డిగారు చెప్పారు. కానార్ంనెడ్డిగారు చెప్పారు. వాళ్ళు చెప్పింది వాస్తవం కాదా? కడపలో చెప్పింది యిక్కడ చెప్పరా?

శ్రీ వై.ఎస్. వివేకానందరెడ్డి:– అక్కడ చాలా కంట్రోవర్సీగావుంది. 5 కోట్ల రూపాయలు రిలీజ్ చేసినట్లుగా జి-ఓ- ఇవ్వ్ చేయండి.

(అంతరాయం)

శ్రీ కె. విద్యాధరరావు:– నేను చెప్పవలసింది స్పష్టంగా చెప్పాను. I have nothing to add, Sir. The matter is sub-judice in the Court. I have to get the matter vacated in the Court. I am prepated to settle out of Court. We will negotiate and we will settle it. We will take all steps. ఇంతకంటే ఎక్కువగా నేను చెప్పడానికి వీలు లేదు. కోర్టులో 3 కోట్ల రూపాయలు అడిగారు. మీరు 5 కోట్ల రూపాయలంటున్నారు దేనికి? నా స్వంత ఆస్తా? వాళ్ళకు ధారాదత్తం చేయడానికి.

శ్రీ డి.ఎల్. రవీంద్రారెడ్డి:– అధ్యక్షా, ఇప్పుడు వారు అవుట్ ఆఫ్ ది కోర్టు అని ఒప్పుకున్నారా? సెటిల్‌మెంటుకు ఒప్పుకున్నారా? స్పెసిఫిక్‌గా అవుట్ స్టెడ్ ది కోర్టు అని ఒప్పుకున్నారా?

Sri K. Vidyadhara Rao:– I will negotiate and resolve it. I am prepared for even outside Court settlement. I said the same thing. You can see the record.

1999 – 2000వ సంవత్సరానికి వార్షిక ఆదాయ వ్యయ పత్రిక (బడ్జెట్): సాధారణ చర్చ — మూడవ రోజు

శ్రీ డి.ఎస్. రవీంద్రారెడ్డి:– అధ్యక్షా, ఈ శతాబ్ధపు చివరి బడ్జెటు ఇది. ఈ జనరల్ బడ్జెటును ఇనిషియేట్ చేయడానికి నాకు అవకాశం యిచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. కనీసం బడ్జెటు ప్రవేశ పెట్టే నైతిక హక్కు లేకపోయినా, కనీసం రాబుగారు శతాబ్ధం చివరిలో అయినా వాస్తవాలకు కనుగుణంగా, ఆ పరిస్థితులకు దర్పణం పట్టే విధంగా, ఇంకెల గారడీ కాకుండా ప్రజలకు ఒక మంచి బడ్జెటు యిస్తారని అనుకున్నాము. అయితే రాబుగారు గాబుమేడలో కూర్చుని బడ్జెటును తయారు చేసినట్లుగా కనపడుతున్నది. ఎందుకు వారికి నైతిక హక్కు లేదని చెప్పానంటే, ఏ రాజకీయ పార్టీ, ఏ రాజకీయ పక్షానికి సంబంధించిన వ్యక్తికయినా ఒక నిర్దుష్టమైన సిద్ధాంతం వుంటుంది. అలాకాకుండా ప్రజాభీష్టానికి వ్యతిరేకంగా, ఫ్యామిలీలో వ్యక్తిని మోసంచేసి అధికారంలోకి వచ్చిన, ప్రభుత్వానికి నైతిక హక్కులేదని నేను అంటున్నాను. 1994లో కాంగ్రెసు పార్టీని ప్రజలు తిరస్కరించగా, రామారావుగారి అధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ మానిఫ్ మాండేట్‌లో అధికారంలోకి వచ్చింది. ఆ తరువాత రామారావుగారి కుటుంబంలోని వారి కుట్రలవల్ల రామారావుగారు పదవీచ్యుతుడు చేయబడటం, చంద్రబాబుగారు అధికారంలోకి రాకడం జరిగింది. నిజంగా ఏ రాజకీయ పార్టీకి చెందిన వారికైనా ఒక సిద్ధాంతం వుంటుంది. పేద ప్రజల కోసం మంచి చేయాలనుకోవడం, వారి బాగోగులు చూడటం చేయాలి. నైతిక విలువలు తప్పనిసరిగా నాయకునికి వుండాలి. వారికి ఇంకొక అవకాశం 1996లో వచ్చింది. మధ్యంతర ఎన్నికలు వచ్చి వారు ప్రజల ముందుకు వెళ్ళారు. అప్పుడు వారు రెండు రూపాయలు కిలో బియ్యం, సంపూర్ణ మద్యపాన నిషేధం అమలు చేస్తామని, కరెంటు కోత్తకూడా యివ్వమనీ ప్రజలకు తమ మ్యానిఫెస్టోలో చెప్పారు. అలాగే రైతులకు 50 రూపాయలకు హార్స్ పవర్ చొప్పున విద్యుత్ సరఫరా చేస్తామన్నారు. ఎన్నికల ముందు వాగ్దానాలు చేశారు. చంద్రబాబునాయుడుగారు జి-డి-పి- సిద్ధాంతాలను ఆచరణలో అమలు పరచలేదు. అదీ కాకుండా ఇంకో అడుగు ముందుకు వేయి పుట్టిన ప్రతి ఆడపిల్లకూ 5 వేల రూపాయల చొప్పున ఇస్తామనీ ప్రజలకు చెప్పారు. 1996లో వారు చెప్పిన సిద్ధాంతాలివి. ప్రజలలో వాటిని పునరుద్ఘాటించారు. వ్రజల నుండి ఓట్లను, తీర్పును కోరారు. అప్పుడు ప్రజలు తీర్పు యిచ్చారు. మీకుమే మిత్రపక్షాల వారికి కలిపి 37.9 శాతం ఓట్లు ఇచ్చారు. అప్పుడు టి.డి.పి.కి. అయితే 33 శాతం ఓట్లు ఇచ్చారు. కాంగ్రెస్‌పార్టీకి 40.3 శాతం ఓట్లు ఇచ్చారు. పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి 22సీట్లు వచ్చాయి. తెలుగుదేశం పార్టీకి 16 సీట్లు వచ్చాయి. మిత్రపక్షాలకు 3 సీట్లు వచ్చాయి ఎం.ఐ.ఎం.కు ఒక సీటు వచ్చింది. అప్పుడు దాదాపు 140 సెగ్మెంట్లలో కాంగ్రెస్‌కు అధిక్యత వచ్చింది. తెలుగుదేశం పార్టీ సిద్ధాంతాలను పునరుద్ఘాటించి ఆచరణ సాధ్యంకాని హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చారు. అందుకని మీకు

12:50 మ.

న్నెతిక వాక్కులేదు. అలాగే 1998లో మధ్యంతర ఎన్నికలు వచ్చాయి. అప్పుడు తెలుగుదేశం పార్టీ అధినేత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మాట్లాడుతూ ఈ ఎన్నికలు నా ప్రభుత్వం పనితీరుకు రిఫరెండం అని చెప్పడం జరిగింది. రిఫరెండం అంటే వారి డిక్షనరీలో మీనింగ్ ఏమిటుందో నాకు తెలియదు. మొన్నటి దినం జన్మభూమి గురించి మాట్లాడుతూ దీన్నొక రిఫరెండం పెట్టేస్తామని అన్నారు. రిఫరెండం అంటే డిక్షనరీలో మీనింగ్ Referrundum means referring political question to electorate for direct election by general vote then taken.

(Interruptions)

Mr. Deputy Speaker:- No running commentary please. చంద్రబాబునాయుడు డిక్షనరీలో ఏ మీనింగ్ వుంటో నాకు తెలియదు. రాయలసీమలో ఒక మోటు సామెత వుంది." నాటుకా, తాటాకు బద్దా "అని. ఈ ఎన్నికలు నా ప్రభుత్వం పనితీరుకు రిఫరెండం ..ని చెప్పాడు. ఆ మాటకు అర్థం ఏమై ఉంటుందో నాకు అర్థం కావడంలేదు. రిఫరెండం ...ప్పుడు మాకు 22 సీట్లు వచ్చాయి, వారికి 16 సీట్లు వచ్చాయి, సి.పి.ఐ. సి.పి.ఎం.కు కలిపి రెండుసీట్లు వచ్చాయి. ఎం.ఐ.ఎం.కు ఒక సీటు, జనతాదళ్‌కు ఒక సీటు వచ్చింది. అప్పుడు కూడ 148 సెగ్మెంట్స్‌లో కాంగ్రెస్‌పార్టీకి మెజారిటీ వచ్చింది. దీనికి అర్థం ప్రీమీట్‌లో రూలింగ్‌పార్టీకి తెలియదా? ఇ ఎలక్షన్స్‌ 26 సీట్లకు జరిగితే మేము 20 గెలిచాము మీరు 6సీట్లలో గెలిచారు అని పబ్లిసిటీ తగ్గించుకున్నారు. దానికి దీనికి ఎటువంటి సంబంధంలేదు.

ప్రజాస్వామ్య దేశాలలో జనరల్ ఎలక్షన్లు జరిగి దానికి ఇండికేషన్ ఉంటుంది. ఆర్థికగజపతిరాజుగారు మొన్న బడ్జెట్ ఉపన్యాసంలో 1999-2000 ప్లాన్ అవుట్‌లే 5,479 కోట్ల రూపాయలని చెప్పారు. ఇది ఇంకా ప్లానింగ్ కమీషన్ అప్రూవల్ కాలేదు. 17% over and above the earlier plan Out-lay. 1995-96లో చంద్రబాబునాయుడు ఆర్థిక శాఖా మాత్యులుగా ఉన్నప్పుడు బడ్జెట్ ప్రసంగంచేస్తూ కాంగ్రెస్ పార్టీ పెట్టిన ప్లాన్ అవుట్‌లే కన్నా 47 శాతం ఎక్కువ అని చెప్పారు. ఆ నాడు 1995-96లో The approved Annual Plan Out-lay was Rs. 3159 crores. దాదాపుగా 47 శాతం ఎక్సెస్ అని చెప్పారు. దానిని ఇంప్లిమెంటేషన్ స్టేజీకి వచ్చేటప్పటికి రూ. 2869 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. వారు స్టేటిస్టిక్స్ చెప్పారు నేను స్టాటిస్టిక్స్ చెబుతున్నాను. 1990-91లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అప్పటి ప్లాన్ అవుట్‌లే 1323 కోట్ల రూపాయలు. బడ్జెట్ ప్రతిపాదనలప్పుడు 1445 కోట్ల రూపాయలు, రివైజ్డ్ ఎస్టిమేట్స్ 1450 కోట్ల రూపాయలు అయినది. ఖర్చు పెట్టింది 1465 కోట్ల రూపాయలని మీ ద్వారా మనవిచేస్తున్నాను. అట్లానే

1991-92లో 1410 కోట్ల రూపాయలు అప్పూవ్డ్ ప్లాన్ అవుటులే అయితే బడ్జెటు ప్రవేశపెట్టింది 1724 కోట్ల రూపాయలు రివైజ్డ్ ఎస్టిమేట్సు 1602 కోట్ల రూపాయలు, 1761 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టాము.

(అంతరాయం)

వచ్చిన దాంట్లో వంచ్రబాబునాయుడు, మాధవరెడ్డి, విద్యాధరరావు ముడుపులు తీసుకొన్నారు.

(శ్రీ డి. శివరామ్ నుండి అంతరాయం)

శివారామ్ మీ మీడియం ఇరిగేషన్ ప్రాజెక్ట్సులో పెండర్సు లేకుండా ముడుపులు తీసుకొన్నాము.

Dr. D. Sivaram:- I challenge him to prove it.

Dr. D.L. Ravindra Reddy:- It is on record, Sir.1992-93లో అప్పూవ్డ్ ప్లాన్ అవుటులే 1675 కోట్ల రూపాయలు, బడ్జెటు ప్రవేశపెట్టింది 1993 కోట్ల రూపాయలు, రివైజ్డ్ ఎస్టిమేట్సు 1997 కోట్ల రూపాయలు అయితే 2364 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టామని ఆర్థిక శాఖామాత్యులు గమనించాలి. 1993-94లో అప్పూవ్డ్ ప్లాన్ అవుటులే 1851 కోట్ల రూపాయలు, బడ్జెటు ప్రవేశపెట్టింది 2075 కోట్ల రూపాయలు రివైజ్డ్ ఎస్టిమేట్సు 2075 కోట్ల రూపాయలు, 2867 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టాము. 1994-95 అప్పూవ్డ్ అవుటులే 2170 కోట్ల రూపాయలు బడ్జెటు ప్రవేశ పెట్టింది 2405 కోట్ల రూపాయలు, రివైజ్డ్ ఎస్టిమేట్సు 2170 కోట్ల రూపాయలు, 2453 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టాము. అట్లానే 1995-96లో వంచ్రబాబునాయుడు ఆర్థికశాఖ మంత్రిగా ఉన్నప్పుడు 3151 కోట్ల రూపాయలు అప్పూవ్డ్ ప్లాన్ అవుటులే బడ్జెటు ప్రపోజల్సు 3159 కోట్ల రూపాయలు రివైజ్డ్ ఎస్టిమేట్సు 2719 కోట్ల రూపాయలు అయితే 2869 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టారన్, దయచేసి ప్రభుత్వంవారు ప్రజాశీక స్కీములు ఏమేరకు తగ్గించారూ ఆలోచించండి. 1996-97లో అప్పూవ్డ్ ప్లాన్ అవుటులే 2990 కోట్ల రూపాయలు బడ్జెటు ప్రవేశపెట్టింది 2988 కోట్ల రూపాయలు, రివైజ్డ్ ఎస్టిమేట్సు 2773 కోట్ల రూపాయలు, ఖర్చు పెట్టింది 3052 కోట్ల రూపాయలు. 1997-98లో అప్పూవ్డ్ ప్లాన్ అవుటులే 3585 కోట్ల రూపాయలు, బడ్జెటు ప్రపోజల్సు 3800 కోట్ల రూపాయలు, రివైజ్డ్ ఎస్టిమేట్సు 3860 కోట్ల రూపాయలు, 3604 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టారు. దయచేసి ఆర్థిక శాఖామాత్యులు

గమనించాలి. అట్లానే 1998–99లో అప్పుల్ని ప్లాన్ అవుటులే 4678 కోట్ల రూపాయలు, బడ్జెటు ఫ్రిపోజల్సు -578 కోట్ల రూపాయలు ఖర్చు వివరాలు లేకపోయినా కేంద్ర ప్రభుత్వం వారు సక్రమంగా నిధులు విడుదల చేయకపోవడంవల్ల, కేంద్ర ప్రభుత్వంలో పరోక్ష పన్నులు వసూలు సరిగా జరగకపోవడంవల్ల దాదాపు 560 కోట్ల రూపాయలు ప్లాన్ అవుటులే తక్కువ వచ్చిందని చెప్పడం జరిగింది. నాకు తెలిసి ఇప్పుడు ఉన్న కంచనాల ప్రకారం దాదాపు 3700 కోట్ల రూపాయలు మాత్రమే ఖర్చు పెట్టగలిగారని మీ ద్వారా తెలియచేసుకొంటున్నాను. అధ్యక్ష, కనుల పొంతనలేని బడ్జెట్ ప్రతిపాదనలు తప్పకుండా ఇక్కడ ఏమీచెప్పలేదు. 1997–98లో రెవెన్యూ డెఫిసిట్ రూ. 703 కోట్లని చెప్పారు. 1998–99లో అది రూ. 589 కోట్లని తర్కికాబామాత్యులు చెప్పారు. సవరించిన అంచనాలప్రకారం అది రూ. 1,087 కోట్లకు పోయింది. 1999–2000కు దాదాపు రూ. 1,564 కోట్ల రెవెన్యూ డెఫిసిట్ వస్తుంది. దీనిని ఎట్లాచేస్తారు? అంకెలగారడిచేస్తారో, లేక మరేమి చేస్తారో నాకు అర్థమవకుండేదు. తర్కికాబామాత్యులు స్మాల్ ఫైనాన్షియల్ బాడీషనీ గురించి రోజీ పిక్చర్ ఇస్తున్నారు. రాష్ట్రప్రభుత్వ తర్కికశాఖ ప్లానింగ్ కమిషన్‌కు ఒక నివేదిక సమర్పించినదీ. ఆ నివేదికలో ఆదాయ వనరుల లబ్ధి ఆశాజనకంగా లేనందున దేశీయ లోటు దాదాపు ఈ సంవత్సరం రూ. 3,200 కోట్లకు చేరుకుంటుందనీ రాష్ట్ర ప్రభుత్వం అంచనా వేసింది. మీరు ఇచ్చిన పేపర్‌లోనే ఇవి ఉంది. ఆ పేపర్ కావాలంటే అశోక్ గజపతిరాజుగారికి పంపిస్తాను. పొంతనలేని ప్రకటనలు, విధానాలతో, అంచనాలతో ఏవిధంగా మీరు ఈ రాష్ట్రాన్ని భవిష్యత్తులో ఎక్కడకు తీసుకుపోతారో నాకు అర్థం కావటంలేదు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ కల్‌మోస్ట్ రిపీట్ చెప్పినట్లుగా చెప్పారు. నేను ఇచ్చిన స్టాటిస్టిక్స్ అప్పుడు రూపాయి డాలర్ మారకం విలువ రూ. 25/–గా ఉన్నప్పుడు, మా ప్రభుత్వ హయంలో ఆవిధంగా ఉన్నప్పటికి సంగతి చెప్పాను. ఈ రోజు డాలర్‌కు రూ. 42.50 మారకం విలువ ఉంది. దయచేసి ఇది దృష్టిలో ఉంచుకోవాలి. అశోక్ గజపతిరాజు ఉపన్యాసంలో ఎక్కడా కూడా సొంత వనరుల ఊసే లేదు. ఈ రోజుకు సుమారు రూ. 185 కోట్ల 87 లక్షల డెఫిసిట్ వస్తుందని అన్నారు. ఆ డెఫిసిట్ ఏవిధంగా పూర్తిచేస్తారో, ప్రజల మీద పన్నులు వేస్తారో, విద్యుచ్ఛక్తి టారిఫ్ రేట్లు పెంచుతారో, లేక మరేవిధంగా పూరిస్తారో వివరించలేదు. మొత్తం బడ్జెట్ అంతా అప్పుల మీదనే జరిగిందిగాని రాష్ట్రప్రభుత్వం సొంత వనరులంటూ ఏమైనా ఉన్నాయా అంటే దాని ఊసే లేదు. ఇది 1999–2000 బడ్జెట్‌యొక్క వికృత స్వరూపమని మీ ద్వారా మనవిచేస్తున్నాను. అధ్యక్ష, వీరు మౌలిక రంగాలలో మేము ఎక్కువ కేటాయించాము. అట్లానే ప్రైమరీ ఎడ్యుకేషన్, ప్రైమరీ మెడికల్ కేర్‌కు చాలా పెద్దయెత్తున నిధులు కేటాయించామని చెబుతున్నారు. వాస్తవానికి అది తప్పుడు సమాచారమని మీ ద్వారా మనవి చేస్తున్నాను. అధ్యక్ష, ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ, తన సుదీర్ఘ ఉపన్యాసంలో సుమారు 110 నిమిషములు మాట్లాడి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏమీ చేసింది? ఈ మూడు సంవత్సరాలలో మేము వారు గత 50 సంవత్సరాలలో చేసినంత అభివృద్ధి సాధించామని చెబుతున్నారు. శ్వేతపత్రం ప్రకారం ఎవరు

కట్టారు, శ్రీశైలంసాగర్ ప్రాజెక్ట్ ఎవరు కట్టారు? నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ ఎవరు కట్టారు? అసలు డెవలప్‌మెంట్ అంటే మీ ముఖ్యమంత్రికి అర్థం తెలుసా? తన అవినీతికి అడ్డుపెట్టుకునేందుకు డెవలప్‌మెంట్ అనే పదం వాడుతున్నారు తప్పితే డెవలప్‌మెంట్ అనే పదానికి మీ ముఖ్యమంత్రి అర్థం తెలియదని నా అభిప్రాయం. సర్, తన అవినీతిని కప్పిపుచ్చుకునేందుకు, తను చేసిన తప్పులు కప్పిపుచ్చుకునేందుకు, తన సొంత ఆస్తులు పెంచుకునేందుకు అభివృద్ధి అనే పదాన్ని అవినీతిపరులు అంటించారు.

(అంతరాయం)

మధ్యమధ్యలో కామెంట్స్ ఏమిటి సర్? గత 50 సంవత్సరాలలో మేము కట్టిన ప్రాజెక్ట్‌లు వీరు ఈ కొద్ది సంవత్సరాలలో కట్టారా? దాదాపు 10 లక్షల విద్యుత్ కనక్షన్లు మేము ఇచ్చాము.

(అంతరాయం)

చంద్రబాబునాయుడికి అభివృద్ధి అంటే అవినీతి అని అర్థం సర్.

శ్రీ పి. అశోక్ గజపతిరాజు:- రషీంభారెడ్డిగారు నా కొలీగ్ అండి భండి మనం ఎట్లా మాట్లాడాలి అనే విషయమ్మీద పార్లమెంటరీ ప్రాక్టీసెస్ ఉన్నాయి. రూల్ 280 ఉంది. కాల్ అండ్ షక్డార్‌లో 814వ పేజీ మీరు ఉంటే మా మీత్రులు బయట ఈ స్థాయిలో మాట్లాడే వారు కాదు. అన్నింటికి అభండాలు, అన్నింటికి అవినీతి, అన్నింటికి కుంభకోణాలు, అన్నింటికి ఈ రకంగా వెళితే ఎట్లా? నా బాధ ఎక్కడ ఉందంటే దానికి నేను సమాధానం చెప్పేప్పుడు, ఆ నవ్వు కూడా అప్పుడు వారికి ఉండకపోవచ్చు, దయచేసి నవ్వవద్దు.

డా. డి.ఎల్. రవీంద్రారెడ్డి:- (గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు చెప్పే తీర్మానం మీద) ముఖ్యమంత్రిగారు అశోక్ గజపతిరాజుగారి తరపున ఆల్‌మోస్ట్ సమాధానం చెప్పినట్లుగా చెప్పారు. అందులో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో అభివృద్ధి జరగలేదన్నారు. దానికి ఉదాహరణ చెప్పదలచాను. మీరు ఏదో వంకలు గుర్తుకుంటున్నారు. కేటాయింపులు ఎంతవరకు పూర్తిచేశారో చెప్పండి. మీ బడ్జెట్ ఉపన్యాసంలో చెప్పిన దాంట్లో ఎంత పూర్తి చేశారో, ఎంత ఖర్చు చేశారో చెప్పండి. సంవత్సరానికి ఎంత ఖర్చుచేశారో చెప్పండి. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు సాధించిన ప్రాజెక్టులు, సాధించిన ప్రగతి ఒక్కసారి గుర్తుచేసుకోండి. 10 లక్షల విద్యుత్

విద్యుత్ కనక్షన్లు ఆనాడు ఇచ్చాము. హార్స్ పవర్‌కు ఒక్క రూపాయి కూడా తీసుకోకుండా ఆనాడు ఇచ్చాము. ఈనాడు విద్యుత్ రంగంలో ఒక స్కేల్‌లో రూ. 3000, ఒక స్కేల్‌లో రూ. 2000 మీరు పెట్టాడు. మీ ఇష్టం వచ్చినట్లు వ్యవసాయదారుల వద్ద ....

(అంతరాయం)

మేము అధికారంలో ఉన్నప్పుడు దళితవాడలలో ఇంటింటికి కరెంటు ఇప్పించాము. నేను చెప్పే వాస్తవాలు వారు జీర్ణించుకోలేకపోతున్నారు. ఏమీ చేస్తారు.

(అంతరాయం)

శ్రీ సి. ముత్యంరెడ్డి (దొమ్మాట):– సరే, సరి....

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ప్రొఫెసర్ ముత్యంరెడ్డిగారూ, కూర్చోండి.

(అంతరాయం)

డా. డి.ఎల్. రవీంద్రారెడ్డి:– మేము ఇన్ని చెర్ల తరవా, చిన్న తరవా, మధ్య తరవా నీటి పారుదిక్కలు చేపట్టాము. విద్యావ్యవస్థ రంగంలో మొదున్నప్పుడు మాకు లేని కష్టాలు మీకు ఎందుకు వచ్చాయి? సమస్యలు ఎందుకు వచ్చాయని మీ ద్వారా అడుగుతున్నాను. ముఖ్యమంత్రిగారు తన ఉపన్యాసంలో మౌలిక రంగాలు మాకు మరీ ముఖ్యమని చెప్పారు. మేము ప్రైమరీ ఎడ్యుకేషన్, ప్రైమరీ మెడికల్ కేర్ కొరకు ప్రపంచ బ్యాంక్ నుండి రూ. 3,300 కోట్లు షరతులతో కూడని లోన్ తెచ్చామని చెప్పారు. నేను అడుగుతున్నాను, 1989లో కోస్తా ఆంధ్రాలో డ్రైయినేజీలు పూడిపోయి రైతుల పంటపొలాలకు నీరందని పరిస్థితి ఉంటే, దాదాపు 10 లక్షల ఎకరాల అడిషనల్‌గా ఆయకట్టు అభివృద్ధి చెయ్యతుందనే ఉద్దేశ్యంతో చెన్నారెడ్డిగారు ఆనాడు వరల్డ్ బ్యాంక్ వద్ద నుండి ఏ కండిషన్స్ లేని బుణాలు తెచ్చారు.

1-10 మ. అధ్యక్షా, ఒక్క కండిషన్ కూడా పెట్టలేదు. వయచేసి గమనించాలి. అదేవిధంగా ఎస్.ఆర్.బి.సి.కి, ఎస్.ఆర్.ఎస్.పి.కి కూడా రుణం తెచ్చారు. అందులో కూడా ఎటువంటి కండిషన్స్ లేవు.

(అంతరాయం)

మేం అధికారంలో ఉన్నప్పుడు పెద్ద తరహా, మధ్య తరహా, చిన్న తరహా ప్రాజెక్టులు తెచ్చి, వ్యవసాయదారులకు కరెంట్ ఛార్జీలు ఇచ్చి అంతా చేసి మీరు అధికారంలోకి వచ్చేటప్పుడు పదివేల కోట్ల రూపాయల అప్పుతో మీకు అధికారం అప్పగించాం. 1994–95కు ఈ రాష్ట్ర ప్రభుత్వ అప్పులు పదివేల కోట్ల రూపాయలుంటే ఈరోజు 1999–2000 సంవత్సరం నాటికి ఆర్థిక శాఖామాత్యులు చెప్పినవిధంగానే మా కంవనాలు ఇంకా ఎక్కువ ఉన్నాయనుకోండి మీరు చెప్పినట్లుగానే 25 వేల 18 కోట్ల రూపాయలున్నాయి. ఇంకా ఇందులో ఎ.పి.ఎస్.ఇ.బి.కి 21 కోట్ల డాలర్లు రుణం తెస్తున్నారు. అది ఇందులో యాడ్ చేయలేదు.

అధ్యక్షా, కాగ్, భారత ప్రభుత్వ స్వతంత్ర ఆడిట్ సంస్థ ఏమి చెప్పిందంటే 1994–95వ సంవత్సరం వరకు తెచ్చిన అప్పులకు తగిన ఆస్తులున్నాయి, కాని 1995–96 తరువాత తెచ్చిన అప్పులకు ఎటువంటి ఆస్తులూ లేవని చెప్పింది. మరి ఈ 25 వేల 18 కోట్ల రూపాయలు చంద్రబాబుగారి జేబులోకి వెళ్లిపోయాయా? అవి కాక ఇంకా నాలుగు, ఐదు వేల కోట్ల రూపాయల పన్నులు వేశారు. అవి ఏమయిపోయాయో నాకు అర్థం కావడం లేదు. అయన చాల గొప్పగా చెప్పారు. స్టేపారుదల రంగానికి ఎన్నడూ లేనంతగా 1337 కోట్ల రూపాయలు కేటాయించామని, ఇంకా ప్రపంచంలోనే ఒక వినూత్నమైన పద్ధతిలో వాటర్ యూజర్స్ అసోసియేషన్ అని- వాటర్ యూజర్స్ అసోసియేషన్ ద్వారా రు. 160 కోట్ల ఖర్చు పెట్టి 5 లక్షల 12 వేల ఎకరాల ఆయకట్టును అడిషనల్‌గా ఇరిగేట్ చేశామని ముఖ్యమంత్రిగారు స్టేట్‌మెంట్‌లో చెప్పారు. బడ్జెట్ స్పీచ్‌లో అశోక్ గజపతిరాజుగారు కూడా చెప్పారు. నేను అడుగుతున్నాను. గత సంవత్సరం కానీ, ఈ సంవత్సరం కానీ వాతావరణ పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని ఫుడ్‌గ్రెయిన్స్ దిగుబడి పెరుగుతుందని చెప్పారు. 1998–99లో రు. 160 కోట్ల ఖర్చు పెట్టి 5 లక్షల 12 వేల ఎకరాల అడిషనల్ ఆయకట్టు చేస్తే మరి ఫుడ్ గ్రెయిన్స్ ప్రొడక్షన్ మాడండి. 1996–97లో 136 లక్షల టన్నులయితే, 1997–98లో మీరు గొప్పగా చెబుతున్న వాటర్ యూజర్స్ అసోసియేషన్స్ ద్వారా అడిషనల్ ఆయకట్టు చేసినప్పటికి 133 లక్షల టన్నులే వచ్చింది. దయచేసి ఇది గమనించాలని కోరుతున్నాను.

నీటిపారుదల రంగం మీద మేము బడ్జెట్‌లో చాల పెద్ద మొత్తాలను కేటాయించామని చెప్పారు. వాస్తవ వివరాలు మీ ముందుంచుతాను. 1992–93లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఇరిగేషన్‌కు రు. 402 కోట్ల అప్లాన్ ప్లాన్ డౌటేలే అయితే, రు. 453 కోట్లు బడ్జెట్‌లో ప్రవేశపెడితే రు. 453 కోట్లకు రివైజ్డ్ ఎస్టిమేట్స్ అయితే రు. 539 కోట్లు నీటిపారుదల రంగానికి ఖర్చు పెట్టింది కాంగ్రెస్ ప్రభుత్వం. దయచేసి కళ్లు తెరిచి స్టాటిస్టిక్స్ చూడండి.

(అంతరాయం)

1993–94లో ఏ 440 కోట్లు కంప్యూటర్ ప్లాన్ డాటేలే అయితే రు. 537 కోట్లు రివైజ్డ్ ఎస్టిమేట్స్ అయితే రు. 825 కోట్లు ఖర్చు పెట్టిన ఘనత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానిదని మనవిచేస్తున్నాను

(అంతరాయం)

శ్రీ కడియం శ్రీహరి:– అధ్యక్షా, 1992–93లో 1993–94లో బడ్జెట్ ఆలోకేషన్ కంటె ఎక్కువగా ఇరిగేషన్ శాఖపై ఖర్చు చేశాయి మా కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అని చెప్పారు. అది వాస్తవం నేను ఒప్పుకుంటాను. కాని ఆ అమౌంట్ ఏవిధంగా ఖర్చు చేశారో మీ ద్వారా సభ్యుల దృష్టికి తీసుకురావాలి. ఎ.పి. ప్యాకేజీ–టు, ఎస్.ఆర్.ఎస్.పి., ఎస్.ఆర్.బి.సి లిండర్లలో 150 శాతం, 200 శాతం ఎక్సెస్ కాంట్రాక్టర్లకు ఇచ్చి అప్పుడున్న మంత్రులు, ఎమ్మెల్యేలు, కాంట్రాక్టర్లు ఎంచుకున్నారు.

(అంతరాయం)

ఎస్.ఆర్.బి.సి.కి 1993–94లో ఎంత ఎక్సెస్ లెండర్లు వేశారో, ఎస్.ఆర్.ఎస్ పి.కి ఎంత ఎక్సెస్ లెండర్లు వేశారో ఆ వాస్తవాలు ప్రజలకు తెలుసు. చూసుకున్నారు .

డా. డి.ఎల్. రవీంద్రారెడ్డి:– మీ చంద్రబాబునాయుడు, మీ విద్యాధర రావు, మీ మాధవరెడ్డి పంచుకున్నారు.

(అంతరాయం)

(శ్రీ బషీరుద్దీన్ బాబూఖాన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

Chairman:– You can debate those issues on the Budget demands relating to Irrigation.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి:– వారు పంచుకుతిన్నది అగమందరికీ తెలుసు. కాని వారు చెప్పిన అప్పులకు ఉన్నాయని కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ రిపోర్టులో ఉంది.

మరి మేరు తెచ్చిన అప్పులకు ఆస్తులు లేవని ఆ రిపోర్టులో ఉంది. అవి ఎక్కడికి పోయాయి? వాళ్ళు తిన్నారు కాబట్టి మేరు కధికారంలోకి వచ్చారు. మీరేమో తినలేదు. కప్పు ఎక్కువైంది. ఎటుపోయాయనేది కూడా మీరే చెప్పే మంచిది.

(కంతరాయం)

డా. డి.ఎల్. రవీంద్రారెడ్డి:– స్పీకర్ సర్, శ్రీహరిగారికి మీ ద్వారా ఒక జవాబు. మా సి.ఎల్.పి. లీడర్ శ్రీ పి. జనార్ధన్‌రెడ్డిగారు చెప్పారు. ఎస్.ఆర్.బి.సి., ఎస్.ఆర్.ఎస్.పి. పనులకు ఓవర్ కండి ఆబ్ స్టాండర్డ్ షెడ్యూల్ ఆఫ్ రేట్స్ ఎక్సెస్ చెండరు శ్రీ ఎన్. జనార్ధనరెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు వాటిని క్యానిల్ చేస్తామని ఈ సభలో మేమే ఇచ్చి మళ్ళీ వెనక్కుపోయారని, టెండర్స్ అవార్డ్ చేశారని శ్రీ పి. జనార్ధన్‌రెడ్డిగారు చెప్పారు.

(కంతరాయం)

మళ్ళీ ఇదే చంద్రబాబునాయుడుగారు, విద్యాధరరావు గారు, మాధవరెడ్డిగారు వాళ్ళకు డబ్బు ముడితేనే మళ్ళీ ముఖ్యమంత్రిగారికి ఫోన్ చేసి మీరు అప్రూవ్ చేయమని చెప్పారు.

(కంతరాయం)

శ్రీ కడియం శ్రీహరి:– ఇది వారి అసమర్థత. ప్రభుత్వం వారిదే. మంత్రులు వారే. ఇతరులకు లంచాలిచ్చి పనులు కాంక్షన్ చేయించామని చెబుతున్నారు.

(కంతరాయం)

డా. డి.ఎల్. రవీంద్రారెడ్డి:– మీ చంద్రబాబును అడగండి చెబుతారు.

(కంతరాయం)

డా. డి.ఎల్. రవీంద్రారెడ్డి:– స్పీకర్ సర్, 1994–95లో రు. 476 కోట్లు నీటిపారుదల రంగం యొక్క అప్రూవ్డ్ ప్లాన్ కాస్ట్ అయితే రు. 620 కోట్లు బడ్జెట్‌లో పెట్టి రు. 535 కోట్లకు రివైజ్ చేసి రు. 763 కోట్లు ఖర్చు పెట్టాము. 1995–96లో చంద్రబాబుగారు బడ్జెట్ ప్రవేశపెట్టినప్పుడు నీటిపారుదల రంగానికి రు. 1196 కోట్లు

అప్రూవ్డ్ ప్లాన్ డెవలప్‌మెంట్ మొత్తం రూ. 1240 కోట్లు ప్రతిపాదిత్తే రూ. 734 కోట్లకు రిడ్యూస్ చేసి రూ. 652 కోట్లు ఇచ్చి పెట్టారు. చదువేని గమనించాలి. ప్రజలకు ఈ నిజాలు తెలుసు. వీళ్ళకేమీ ఆదాయ వెలుబడారని తెలుగుతున్నాను.

1.20 మ. 1996–97లో నీటిపారుదల రంగానికి రూ. 809 కోట్లు అప్రూవ్డ్ అవుట్‌లే ఉండగా, బడ్జెట్ ప్రపోజల్స్ రూ. 724 కాగా సవరించిన అంచనాల మొత్తం రూ. 689 కోట్లని గుర్తించు కోవాలని కోరుతున్నాను. 1997–98లో రూ. 855 కోట్లు అప్రూవ్డ్ అవుట్‌లేతో రూ. 810 కోట్లు బడ్జెట్ ప్రపోజల్స్‌తో, అదే మొత్తానికి సవరించిన అంచనాలను పెట్టి కేవలం రూ. 796 కోట్లు మాత్రమే ఖర్చు చేశారని మీ ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. ఈ విషయాన్ని ప్రభుత్వం తెలుసుకోవాలి. 98–99లో రూ. 1013 కోట్లతో అప్రూవ్డ్ అవుట్‌లేతో బడ్జెట్ ప్రపోజల్స్‌ను ఇంప్లిమెంట్ చేసి యిప్పటివరకు, అంటే డిసెంబరు 31 వాటికి, కేవలం రూ. 700 కోట్లు మాత్రమే ఖర్చు చేశారని ప్రభుత్వం తెలుసుకోవాలి. మిగతా రూ. 313 కోట్లను ప్రభుత్వం ఖర్చు చేసే పరిస్థితిలో లేదు. ఆల్రెడీ అంచనా యిన్‌క్రీజ్‌లు యిచ్చారు. ఏ ప్రాజెక్టుకైనా డబ్బులు ఖర్చు చేస్తే దానికి ప్రభుత్వం జవాబుదారీ కాదు, మీరే జవాబుదారీ అని చెప్పారు, మళ్ళీ మీకు డబ్బులు ప్రిస్క్రిప్షన్‌లో మాత్రమే వస్తాయని అందరికీ చెప్పేశారు. రూ. 1300 కోట్ల అవుట్‌లేను అప్రూవ్‌చేసి ఇరిగేషన్‌కు రూ. 1300 కోట్లను కేటాయించారు, ఈమొత్తంలో ఎంత ఖర్చు చేస్తారో ఆ దేవుడికే తెలియాలి. ముఖ్యమంత్రిగారు తన ప్రసంగంలో చాలా గొప్పగా చెప్పుకుంటున్నారు, ఏదో పిజన్ ఉండాలని అంటున్నారు. తయన విధానానికి అనుగుణంగా అది పిజన్ 2020 కాదు, అది పిజన్ 420 అని ఎవరో అన్నారు, అదున లెక్కలమబ్బి చూస్తే అవిధంగా ఉంది.

ఈదేశంలో ఎంతోమంది ఆర్థికశాస్త్రవేత్తలున్నారు, నిపుణులున్నారు, ఎంతోమంది ఎక్స్‌పర్ట్స్ ఉన్నారు, మన రాష్ట్రంలోనే సిపాచ్. పానుమంతరావుగారు (సిపాచ్. రాజేశ్వర రావుగారి బ్రదర్) ఉన్నారు, ఆయన ప్లానింగ్‌లో ఎక్స్‌పర్ట్. ఎంతోమంది వేదాపులు ఈదేశంలో ఉన్నారు, వీరందరినీ కాదని 'మెకెన్సీ' అనే వ్యక్తికి మూడు, నాలుగు కోట్లు యిచ్చారు. మొత్తం విజన్–2020 కు సంబంధించి రూ. 20 కోట్లను ఖర్చు చేశారు. There is no mention of Godavari Waters, there is no mention of usage of Krishna Waters. వాళ్ళు జన్మభూమిలో ప్రతిపాదించిన ఐటెమ్స్ తప్ప ఏమీ లేదు. ఇదంతా ఊరకే రాష్ట్రప్రజల కళ్ళను కప్పడానికి మాత్రమే, రూ. 20 కోట్లు నిధులను దుర్వినియోగం చేశారు. వాళ్ళు సాధించిందేమీ లేదు.

ముఖ్యమంత్రిగారు అమెరికా పర్యటన చేశారు, సౌత్ ఏసియన్ దేశాలకు వెళ్ళారు, మలేషియా వెళ్ళారు, దావోస్‌కు వెళ్ళారు, యింకా ఎక్కడెక్కడ వెళ్ళారో తెలియదు కాని,

దానివల్ల సాధించింది ఏమిటి? రాష్ట్రానికి డైరెక్ట్ ఇన్వెస్ట్‌మెంట్ ఎంత వచ్చింది? దయచేసి ఆర్థికశాఖామాత్యులు చెప్పాలి. యు.ఎస్.ఎ. మారిషస్, సౌత్ ఏసియన్ దేశాలను మారిషస్, దావోస్‌లో ప్రపంచ ఆర్థికవేత్తల సమ్మేళనంలో పాల్గొని ఆయన చేసిందేమిటి? 1995-96లో ఈ రాష్ట్రానికి వచ్చిన ఫారెన్ డెరెక్ట్ ఇన్వెస్ట్‌మెంట్ రూ.568 కోట్లు మాత్రమే. 96-97లో రూ.2033 కోట్లు, 97-98లో రూ.1815 కోట్లు మాత్రమే. అదే విధంగా 1998-99లో డిసెంబర్ 31 నాటికి కేవలం రూ.66 కోట్లు మాత్రమే వచ్చిందని మనవి చేస్తున్నాను. దయచేసి ఆలోచించండి. ఆయన ఆ ప్రాంతాలకు ఎందుకు వెళ్ళాడు? సిన్‌గపూర్‌లో రూ.25 కోట్ల 30 కోట్ల చాలకోవడానికి వెళ్ళారేమో మాకు తెలియదు కాని ఆ విషయం గురించి వారే జవాబు చెప్పాలి.

(అంతరాయం)

అధ్యక్షా, వారికి వాస్తవాలు, స్టాటిస్టిక్స్ అంకెలతోసహా చెబుతున్నాను. 1998 డిసెంబర్ 31 నాటికి మన రాష్ట్రానికి కేవలం రూ.66 కోట్ల ఫారెన్ డైరెక్ట్ ఇన్వెస్ట్ మెంట్ వచ్చిందని మనవిచేస్తున్నాను. మీరే చెప్పండి, దీన్ని చూసి మీరు గొప్పలు చెప్పుకుంటున్నారు?

తెలుగుగంగ ప్రాజెక్టును మేమే మొదలుపెట్టామని గొప్పలు చెప్పుకుంటున్నారు. ప్రతి సంవత్సరం 10 లక్షల ఎకరాల ఇరిగేషన్ పొటెన్షియల్‌ను క్రియేట్ చేసుకొస్తామని అంటున్నారు. తెలుగుగంగ ప్రాజెక్టు గురించి చెబుతాను. 1998-99లోగాను ఈ ప్రాజెక్టుకు రూ.82.07 కోట్లను కేటాయించారు, 97-98లో కూడా అదే ఎమౌంటును ప్రతిపాదించారు. అందులో రిలీజ్ చేసింది రూ.61 కోట్లు మాత్రమే. అప్పటినుంచి యిప్పటివరకు అక్కడ పనులు జరుగడంలేదు, వీళ్ళలు వెళ్ళించే పరిస్థితిలో ప్రభుత్వం లేదు. గౌరవసభ్యులు కూడా రాజకీయాలకు అతీతంగా ఆలోచించవలసిందిగా కోరుతున్నాను.

(అంతరాయం)

శివరాంగారూ, మీరు కూడా ఎక్స్‌పర్ట్ దయచేసి ఈ విషయం గురించి ఆలోచించండి. రూ.82 కోట్లు కేటాయించి దాన్ని రూ.61 కోట్లకు కుదించారు. యిందులో 19 కోట్లు కీతాలకు, రెండు మూడు కోట్లు వర్క్ ఛార్జెడ్‌కు. ఈవిధంగా ప్రతి సంవత్సరం 20, 25 కోట్లు ఖర్చు అవుతుంటే మీరు వివిధంగా ప్రాజెక్టులు పూర్తి చేస్తారు. ఎన్ని తంచల సంవత్సరాలకు పూర్తి చేస్తారో చెప్పాలని డిమాండు చేస్తున్నాను అధ్యక్షా. యిందులో ఒక మతలబు ఉంది. 97-98 సంవత్సరానికి రూ.27 కోట్లు వర్క్స్ ఉంటే, 96-97 సంవత్సరంలో చేసిన పనులకు రూ.10 కోట్లు పోతే. మిగిలిన మొత్తాన్ని మాత్రమే 1997-98లో ఖర్చు చేశారు. మన ఆర్థిక శాఖామాత్యులు మాట్లాడుతూ రూ.185కోట్లు

రోజు బడ్జెట్ ఉందని చెప్పారు. మరి తెలుగుగంగ ప్రాజెక్టుకు కేటాయించిన రూ.82 కోట్లను ఏవిధంగా రిలీజ్ చేస్తారో అర్థం కావడం లేదు. మీరు చేస్తున్న కేటాయింపులు, ఖర్చుల గురించి సరిగ్గా ఆలోచించండి. ఎస్టిమేట్స్‌ను రెక్టిఫై చేసుకోండి.

వెనుకబడిన ప్రాంతాలు, వాటి అభివృద్ధి గురించి ఈ ప్రభుత్వం 'మొసలి కన్నీరు' కారుస్తోంది. తెలంగాణా ప్రాంతానికి, రాయలసీమ ప్రాంతానికి, అదేవిధంగా కోస్తా ఆంధ్రా ప్రాంతంలో వెనుకబడిన ప్రాంతాలకు విడుదల చేసే నిధులు చాలా తక్కువగా ఉంటున్నాయి. తెలంగాణా ప్రాంతంలో శ్రీరాంసాగర్ ఫ్లడ్‌ఫ్లో కెనాల్ ఉంది, దాన్ని గురించి పట్టించుకోవడంలేదు, పులిచింతల ప్రాజెక్టుకు సంబంధించి అసలు యింటర్‌స్టేట్ వాటర్ డిస్ప్యూట్ లేదు, దీనిపట్ల ప్రభుత్వం శ్రద్ధ తీసుకోవడంలేదు? అలాగే కె.ఎన్.ఎస్.ఎస్. వుంది. అధ్యక్షా, యిక్కడ ఒక విషయం చెప్పాలి. ఎన్.టి. రామారావుగార్కి, ఈ వంశా బాబునాయుడుగార్కి ఒక గొప్పతనం ఉంది, గాలేరు–నగరి సుజల స్రవంతి అని, తెలుగు గంగ అని, హంద్రీ–నీవా అని పేర్లు చాలా గొప్పగా పెడతారు, వీటికోసం కేటాయింపులు చేయడం మాత్రం సున్న. కె.ఎన్.ఎస్.ఎస్.కు గత సంవత్సరం రూ.7కోట్లు పెట్టారు, ల్యాండ్ ఆక్విజిషన్‌కు కోటి రూపాయలు రిలీజ్ చేశారు. హంద్రీ–నీవాకు ఈ సంవత్సరం రూ.20కోట్లు పెట్టారు, ఎస్.ఆర్.బి.సి.కు గత సంవత్సరం రూ.3కోట్లు ఈ సంవత్సరం కూడా అంతే మొత్తం పెట్టారు. బడ్జెట్‌లో పెట్టినొండ రిజర్వాయర్‌కు నామమాత్రంగా కేటాయింపులు పెట్టారు. తీరాలకు కూడా సరిపోని నిధులు బడ్జెట్‌లో పెట్టారు. కె.సి. 1.30 కెనాల్‌కి గత సంవత్సరం రూ.52 కోట్ల 29 లక్షలు పెట్టామన్నారు. కానీ మ. పనులు తీసుకున్నది సున్న. ఈ సంవత్సరం రూ.60 కోట్లు అన్నారు. ఉన్న పరిస్థితులలో ఏం చేస్తారో వారు ఆలోచించడంలేదు. మేము రాయలసీమ ప్రాంతంలో ప్రాజెక్టులను పరిరక్షిస్తామని 1997 నవంబర్ 1వ తేదీన విద్యోహ దినం అని ప్రజలందరూ సమావేశమయితే, దానిలో అన్ని ప్రాంతాల ముఖ్య నాయకులు వచ్చి ప్రసంగించారు. దాని తరువాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుగారు, తుమ్మల నాగేశ్వరరావుగారు ఇద్దరు కలసి, ఒక స్టేట్‌మెంట్ ఇచ్చారు. ఈ రాష్ట్రంలో వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుని రూ.5500 కోట్లు 2000వ సంవత్సరం రాకముందు, డిసెంబర్, 31–1999లోగా ఖర్చు చేస్తామన్నారు. ఎక్కడున్నాయి. ఈ రూ.5500 కోట్లు? ఏ విధంగా ఖర్చు చేస్తారు? చెప్పండి. ఎన్నిసార్లు శాసనసభలో మేము అడిగినా జవాబులేదు. నీటిపారుదల రంగానికి నేను ఒకటి మనవి చేస్తున్నాను. ప్రపంచ బ్యాంక్ నుంచి రుణాలు తేవడానికి నేను వ్యతిరేకం కాదు. వ్యాడక్షన్ పర్పస్‌కోసం అయితే రీపే చేసేందుకు అవకాశం ఉంటుంది. మనం తెచ్చుకున్న రుణం తిరిగి చెల్లించాలి. దీన్ని గుర్తించడానికి ఆర్థిక శాస్త్రవేత్తలు, నిపుణులు అక్కరలేదు. వ్యాడక్షన్ పర్పస్‌కు వేస్తే, వ్యాడక్షన్ పర్పస్‌కు ఖర్చుపెడితే తిరిగి చెల్లించేందుకు అవకాశం ఉంటుంది. రుణాలు చెయ్యవద్దని కాదు. ప్రాధమిక విద్య,

ప్రాథమిక ఆరోగ్యంకోసం ఇన్వెస్ట్ చెయ్యాల్సిన అవసరం ఉంది· కానీ ఏ రకంగా రీపే చేస్తారు? అది దయచేసి గుర్తు పెట్టుకోవాలి·

(అధికారపక్షం నుండి అంతరాయం)

ఏమిటి రీపే చెయ్యరా? సర్, ఇంత బాధ్యత లేకుండా మంత్రులు వెడితే ఎట్లా? రీపే చెయ్యము అని మంత్రిగారు చెబుతున్నారు· రీపే చెయ్యవలసిన అవసరం ఉంది·

(ఇంటరప్షన్స్)

హౌజింగ్ సెక్టార్ కోసం ఉపయోగించాలి· సిన్హా రాజేశ్వరరావుగారు మాట్లాడుతూ చెప్పారు· ఉన్న వాస్తవాలు చెబితే వీరికి భయం అధ్యక్షా· 1998–99లో ప్లాన్ లేకపోతే రూ·4,678 కోట్లు అని చెప్పారు· రిసోర్సెస్ మొబిలైజ్ చెయ్యలేకపోయారు· అర్థమేటిగా ఏమయింది – ఎక్స్‌టర్నల్ బారోయింగ్స్ 1998–99లో రూ·5,720 కోట్లు తెచ్చారు· ప్లాన్ లేఅవుట్ రూ·4,678 కోట్లు· ఎక్కడకు పోయింది డబ్బు? రాఘవరెడ్డిగారు చెప్పారు· నేట్ రిసోర్సెస్ ఎక్కడకు పోతున్నాయి? రిసోర్సెస్ డబ్బు ఏమయింది? ఎక్స్‌టర్నల్ బారోయింగ్స్ ఒక్క సంవత్సరంలోనే రూ·5,720 కోట్లు ఏమయిందో చెప్పాలి· సామాన్యంగా ఎం·ఎల్·ఎ·కారు కొనాలంటే రూ·1 లక్షను పెట్టుకుంటే కంపెనీస్ నుంచో, గవర్నమెంట్ నుంచో కి·కొ· ఇచ్చి అప్పుగా మరొక రూ·1లక్ష ఇస్తారు· కానీ ఈ ప్రభుత్వంలో రాష్ట్ర ప్రభుత్వ ఎఫర్ట్ ఏమీ లేకుండా కూర్చుని, ఇతర ఆర్థిక సంస్థల నుంచి ఎక్స్‌టర్నల్ బారోయింగ్స్, ప్రపంచ బ్యాంక్ నుంచీ, ఇతరత్రా సంస్థల నుంచి బారోయింగ్స్ తెచ్చి రూ·5,720 కోట్లు ఖర్చు చేశామన్నారు· ఇంత ఖర్చు చేసి ఏం సాధించారు? ఆ కండిషన్స్ ఏమిటనేవి చెప్పాలి· మొన్న ముఖ్యమంత్రిగారు వారి ఉపన్యాసంలో జన్మభూమి గురించి చెప్పారు· జన్మభూమి అనేది పవిత్రమైన పదం· కొంతమంది ఆ పవిత్రమైన పదాన్ని కూడా స్వార్థంకోసం, తెలుగు తమ్ముళ్లకోసం ఉపయోగించుకున్నారు·

(అధికారపక్షం నుండి అంతరాయం)

ఏం అధ్యక్షా, నన్ను మాట్లాడనివ్వరా? వారినే మాట్లాడమనండి· వాస్తవాలు చెబితే జీర్ణించుకోలేరని నాకు తెలుసు·

(ఇంటరప్షన్స్)

హ్యాబిటేషన్ కమిటీలున్నాయని అంటున్నారు· ఏ కమిటీ లేదు· ఉదాహరణతో చెబుతాను· ఆ వివరాలు మీకు పంపుతాను·

(కొన్ని పత్రాలను అధ్యక్షుల వారికి పంపారు·)

జన్మభూమిలో జనంలేని జన్మభూమి అని వార్తాపత్రికలలో క్యాప్షన్ ఇచ్చి వ్రాశారు. ప్రజల పార్టిసిపేషన్ లేకుండా, ఏ విధంగా రాఘవరెడ్డిగారు చెప్పినట్లు భోజనం చేశారో చూడండి. రూ.15 వేలు జన్మభూమి పేరుతో, ప్రజల పార్టిసిపేషన్ లేకుండా, వారి పేరుపెట్టి, రాష్ట్ర ప్రజల ఆకాంక్షకు విరుద్ధంగా, దానిని తెలుగు తమ్ముళ్లకు నామినేషన్ మీద పనులు ఇవ్వారు. దానికి సంబంధించినవి మీరు చూడండి. జన్మభూమిలో, జె.ఆర్.వై.లో, వేటిలో కానీ రూ.12 లక్షలు వ్యక్తిగత మరుగుదొడ్లకు పెట్టామని గొప్పగా చెప్పారు. అవి ఏ స్కీంలో ఉన్నాయనేది క్యాసెట్ మీకు పంపుతున్నాను.

(క్యాసెట్‌ను అధ్యక్షులవారికి అందజేసారు)

ఈ జన్మభూమి పనులలో ఏం చేస్తున్నారంటే ఎస్.ఎస్.ఆర్ రేట్ల కంటే 30 శాతం, 50 శాతం ఎక్కువ వేసి, ఆ ఎక్సెస్‌ను కంట్రిబ్యూషన్స్ క్రింద చూపించారు. ఎంత దరిద్ర మయిన పరిస్థితిలో ఉన్నారంటే ఆన నియోజకవర్గంలోని వరి పెంట అనే గ్రామంలో శ్మశానానికి కూడా కాంపౌండ్ వాల్ కడుతున్నారు. వారి స్వార్థం కోసం రూ.3 లక్షలతో శ్మశానికి కాంపౌండ్ వాల్ కడుతున్నారు.

(అధికారపక్షం నుండి అంతరాయం)

హ్యాబిటేషన్ కమిటీ ఉంది. పర్సంట్ దానికి ఛైర్మన్. గ్రామసభను నిర్వహించి, దానిలో జన్మభూమి కార్యక్రమాలు ఉద్భవిస్తాయని అన్నారు. అది బోగస్. పెదకూరపాడు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ ఉంటే, అతనినీ కాదని, హ్యాబిటేషన్ కమిటీ ఫార్మ్ చేసి, వారే పర్సన్ సెలెక్ట్ చేసుకుని, కాంట్రాక్టర్లను సెలెక్ట్ చేశారు. అదే చేస్తారు.

(ఇంటరప్షన్స్)

ప్రజల భాగస్వామ్యంతో జన్మభూమి కార్యక్రమాలు చక్కగా జరుగుతున్నాయని పదే పదే చెబుతున్నారు. నెల్లూరు జిల్లాలోని రామన్నగారి పల్లెలో 16 వందల జనాభా ఉంది. దాదాపు రూ.1 కోటి ఖర్చు చేసి, జన్మభూమి పనులు బేకప్ చేసినట్లు చెబుతున్నారు. అందులో రూ.35 లక్షలు ప్రజల కంట్రిబ్యూషన్ అన్నారు. అది ఎక్కడుంది? ఎప్పుడు వచ్చింది? ఎక్కడ ఖర్చు చేశారు? పత్రికలలో క్లియర్‌గా ఉంది. అన్సర్ చెప్పాలి. గ్రామ సభలు లేకుండా, హ్యాబిటేషన్‌ల కమిటీలు లేకుండా, తెలుగు తమ్ముళ్లు కూర్చుని ఏ గ్రామాలలో అయితే లాభం వస్తుంది, ఏ గ్రామంలో డబ్బు కొల్లగొట్టవచ్చును అనే ఆదర్శంతో జన్మభూమి-పనులు తీసుకుంటారు తప్ప వేరే విధంగా లేదు.

(ఇంటరప్షన్స్)

1·40 మ· | సార్, 1213·60 కోట్ల రూపాయలతో 82356 పనులు గ్రౌండు చేశాము మేము - అందులో 64360 పనులు పూర్తి అయ్యాయి అన్నారు·····

(Interruptions from Dr.N. Janardhan Reddy)

డా· డి·ఎల్· రవీంద్రారెడ్డి:- మీ అజ్ఞానానికి నిదర్శనం ఇది· It is a challenge if it is taken up under Janma Bhoomi. This cassette carries that also. 64360 పనులు రూ·821 కోట్ల 31 లక్షలతో కంప్లీట్ చేశామని చెప్పారు· దీంట్లో స్పెసిఫిక్‌గా కంట్రిబ్యూషన్ ఇనం నుంచి ఎంత? మీరు దీనిమీద పబ్లిసిటీకోసం దాదాపు రూ·200 కోట్లు ఖర్చు చేశారు· మొత్తం పబ్లిసిటికి 400 కోట్లు ఖర్చు చేశారు అనుకుంటి, దీనికే, జన్మభూమికే దాదాపు రూ·200 కోట్లు ఖర్చు చేశారు· దానికి ఉదాహరణగా, కడప జిల్లాలో డి·డి·ఆర్·సి· మీటింగులో జరిగినదానికి శ్రీ ఎన్· జనార్ధన్‌రెడ్డిగారు సాక్ష్యం· మేము అడుగుచున్నాము· ఎన్ని పనులు చేశారు? ఎంత ఖర్చు పెట్టారని అడుగుతున్నాను· వారు చెప్పింది సార్ - ఆరవ విడత, 9వ విడత జన్మభూమి పనులకు రెండింటికి కలిసి రూ·33 కోట్లు ఖర్చు చేస్తే ఇందులో రూ·10 కోట్లు పబ్లిసిటికి పోయింది· కేవలం 23 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు· అందులో రూ·11 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చింది· మిగతాది, ఆర్‌డబ్ల్యుఎస్·····

(Interruptions from Dr.N. Janardhan Reddy)

It is all on record, you can verify it. రూ·13 కోట్లు రీలీజ్ చేశారు· మిగతా 10 కోట్లలో ఆర్‌డబ్ల్యుఎస్ నుంచి రూ·3 కోట్లు; స్పెషల్ ఆర్‌ఆర్‌ఎం నుంచి కోటి రూపాయలు, గ్రామ పంచాయతి నుంచి కోటి రూపాయలు అప్పుగా తీసుకున్నారు· అంత దరిద్రంగా వుంది· గ్రామ పంచాయతి నుంచి తీసుకున్నారు· జె·ఆర్·వై· నుంచి కేంద్ర ప్రభుత్వం నుంచి మూడు కోట్లు తీసుకున్నారు· మొత్తం కలిపి 33 కోట్లు ఖర్చు చేశారు· సీజానికి 23 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు· రూ· 10 కోట్లు పబ్లిసిటీ క్రింద పోయిందని మీద్వారా మనవి చేస్తున్నాను· జన్మభూమి గురించి నేను ఒకటి చెపుతున్నాను· దయచేసి మీరు ఇందులో వ్యక్తిగతంగా అనుకోవలసిన అవసరంలేదు· బద్వేల్ వీరారెడ్డి మంత్రిగారు వీరశివారెడ్డిగారి కాన్‌స్టిట్యూయెన్సీలో జన్మభూమి కార్యక్రమం కింద ఒక పెట్టును నాటడానికి వెళ్ళారు· కార్లలో పోవాలి ఎంత ఖర్చు అవుతుంది? ఇంకో సందర్భంలో జన్మభూమిలో ఇన్‌స్పెక్షన్‌కు కుప్పం నుంచి సి·ఎం·గారు హెలికాప్టర్‌లో పోయి, అక్కడ ఎ·సి· బస్సు తీసుకుంటే ఎంత ఖర్చు అవుతుంది సార్? కాబట్టి, యిది జన్మభూమి కాదు ఖర్మ భూమి అని మనవి చేస్తున్నాను·

(ఇంటరప్షన్స్)

It is nothing but a replica of Telugu Grameena Kranthi Patham. తెలుగు గ్రామీణ క్రాంతి పథకాన్ని శ్రీ ఎన్.టి. రామారావుగారు ఇంప్లిమెంట్ చేశారు. 50 శాతం ప్రభుత్వం ఇస్తుంది. కడప, ప్రకాశం జిల్లాలో ఇప్పుడు తెలుగుదేశం కార్యాలో ఉన్న నాయకులు మొత్తం ముఖ్యమంత్రిగారి గ్రామీణ క్రాంతిపథకం ద్వారా చెస్తున్నామని చెప్పారు. తన స్వార్థంకోసం, పబ్లిసిటికోసం, తమ తెలుగు తమ్ముళ్లకోసం చెప్పారు.

(ఇంటరప్షన్స్)

ప్రవేశపెట్టిన ప్రతీ దాంట్లో సాధించింది సున్నాయని చెప్పుతున్నాను. డైరెక్టుగా చెప్పుతున్నాను. ప్రభుత్వానికి చిత్తశుద్ధి వుంటే - విచారణ చేయించండి? మీరు ఒక క్వాలిటీ కంట్రోలర్‌గా శ్రీ సుబ్బరామిరెడ్డిగారిని అడ్వయిజర్‌గా వేశారు.....

శ్రీ ఎన్.రాఘవరెడ్డి:- మంత్రిగారు నోట్ చేసుకుంటున్నారా? సమాధానం ఏమీ చెప్పరా రేపు? ఈ లెక్కలు నోట్ చేసుకోవడంలేదు. ఎందుకో చప్పుడు చేయకుండా కూర్చున్నారు.

Chairman:- You have fifteen minutes to conclude.

Dr. D.L. Ravindra Reddy:- I have started at 12.45 p.m., I have asked for two hours time. నేను వాస్తవాలు చెపుతున్నాను. దీంట్లో తప్పులులేవు. జన్మభూమి విషయానికి సంబంధించి మీకు, ప్రభుత్వానికి చిత్తశుద్ధి వుంటే, మీరు యీ కార్యక్రమం సక్రమంగా అమలు జరుగుతుంది అనుకుంటే, యీ కార్యక్రమాలలో చేసిన పనుల్లో క్వాలిటీ వుంది అనుకుంటే, మీకు దమ్ము వుంటే, క్వాలిటీ కంట్రోలర్ చేత శ్రీ సుబ్బరామిరెడ్డిచేత ఎంక్వయిరి చేయించండి? నెల్లూరు జిల్లాలో జన్మభూమి కార్యక్రమాలు ఎంక్వయిరి చేస్తుంటే, జన్మభూమిలో వాస్తవ విరుద్ధంగా 40 శాతం మాత్రమే క్వాలిటీ వుందని రిపోర్టు ఇచ్చినట్లుగా వార్తా పత్రికల్లో వచ్చింది. అందుకు యీ ముఖ్యమంత్రిగారు తక్షణమే ఆయనను వెనక్కు రమ్మని రిటెన్ ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చారు. మీరు జన్మభూమి పనులను కలిపి ఎంక్వయిరి చేయకూడదని, దానికి సంబంధించిన పనులను మీరు దయచేసి తనిఖీ చేయకూడదని వారు చెప్పడం జరిగింది. అందులో మతలబు ఏమిటో? ఉద్దేశ్యం ఏమిటో ప్రభుత్వమే సమాధానం చెప్పాలి. చిత్తశుద్ధి వుంటే, మీరు అనుకున్నట్లు - ముఖ్యమంత్రిగారే చెప్పారు. రెఫరండంకు నేను ఒప్పుకుంటున్నాను అని - అన్నారు. ఒప్పుకుంటున్నట్లేనా మీరు? చిత్తూరుజిల్లాలో ఒకస్టేమెంత ఉంది. ఎవరూ ఏమీ అనుకోవద్దు. చంద్రబాబునాయుడులాంటి వ్యక్తి, నా లాంటి వ్యక్తితో - రవీంద్రారెడ్డి నీవు ఒక బస్తా పప్పులు తీసుకుని రా - నేను ఒక బస్తా వొట్టు తీసుకొస్తాను అని అన్నాడంట. అంటే, నేను పప్పులు తెస్తాను, అయన వొట్టు తీసుకువస్తాడు, రెండూ కలుపుకుని తినాలి. ఈ సామెత ఎందుకు చెపుతున్నానంటే సార్, పప్పులు నేనె తీసుకురావాలి; వొట్టు ఆయన పెడతాడు సార్. రెఫరెండమ్ పెడతాను

అని అన్నారు. యిట్ యూజ్ ఆన్ రికార్డు. రెఫరెండంలో జన్మభూమి పనులు కావాలని అని ప్రజలు కంటే, మీరు రాజకీయ సన్యాసం చేస్తారా అని ఒక ప్రశ్న అడిగారు. ఇదే జన్మభూమి పనులు వద్దు అని ప్రజలు తీర్పు ఇస్తే అయన ఆ పథకాన్ని రద్దు చేస్తారంటి. ఇది ఇప్పుడు చెప్పిన సామెతలాగా వుంది. మేము పప్పులు తెచ్చుకోవాలి. అయన వొట్టు తెస్తాడంట. రెండూ కలిపి తినాలి. వారికి రెఫరెండం మీనింగు తెలియదు. డిక్షనరి చూసి చదువుకొంటే అర్థం తెలుస్తుంది. రెఫరెండం అంటి, వీపుల్స్ వెర్డిక్టు. కాబట్టి, మీకు దమ్ముంటే, అసెంబ్లీని డిజాల్వ్ చేయండి? ఇది ప్రభుత్వ పనికి నిదర్శనం. మెజారిటీ కాకుంటే, అసెంబ్లీని రద్దు చేస్తాను కని 1998 ఎలక్షన్స్‌లో అన్నారు. దయచేసి ఇపుడు అయినాసరె, జన్మభూమి ఏది అయితే రిఫరెండం అన్నారో దానికి మేము సిద్ధంగా వున్నాం. అసెంబ్లీని డిజాల్వ్ చేసినా సిద్ధంగా వున్నాం. యీ రిఫరెండం ఏది అయితే వుందో పప్పులు, వొట్టు సామెతలాగా కాకుండా రిఫరెండంలో ప్రజలు కావాలంటి, జన్మభూమి కావాలన్నప్పుడు, మేము రాజకీయ సన్యాసం చేస్తాము. ప్రజలు వద్దు అంటి, మీరు రాజకీయ సన్యాసం చేయడానికి ధైర్యంగా వున్నారా?

(ఇంటరప్షన్స్)

ముఖ్యమంత్రిగారు మూడు చెప్పారు. 1996 ఎన్నికలయిన తరువాత చెప్పారు. ఈయన 1.50 ఊసరవెల్లి రాజకీయాలు రాష్ట్ర ప్రజలందరికీ తెలుసు. అవకాశవాద రాజకీయాలు మ. రాష్ట్ర ప్రజలందరికీ తెలుసు. 1978లో కాంగ్రెస్ పార్టీలో ఎం.ఎల్.ఎ. అయిన తరువాత, 1981లో కాంగ్రెస్ పార్టీ ద్వారా సంక్రమించిన అధికారంతో ఎన్.టి. రామారావుగారికి అల్లుడయి, 1983లో 'వీ మామ మీదనే పోటీ చేసి గెలుస్తాను, అని చెప్పిన వ్యక్తివి, 1983లో ఓడిపోయావు;

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:– చంద్రబాబునాయుడుగారి మీద సెపరేటీగా క్లాస్ తీసుకున్నప్పుడు మాట్లాడవమ్మ. బడ్జెట్‌మీద చెప్పమనండి.

Sri P. Ashok Gajapathi Raju:- A budget speech or any speech for that matter is not to castigate anybody on an individual basis. A person, his family and the institution of family has to be respected. Speaking in derogatory terms is against all norms of parliamentary practice. It is against Rule 280 or even the values that a Member has to maintain while making speech in this August House. Through you, I request the Senior Member to confine himself to parliamentary practices. If he refuses, you may treat it as a Point of Order and request him to confine to the budget speech.

Dr.D.L. Ravindra Reddy:- Personally, I respect Mr. Chandrababu Naidu. He is a good friend of mine. I have

nothing against him. Mr. Chandrababu Naidu is right now the Chief Minister of Andhra Pradesh. We are bound to tell some thing. A man's character will be known.....

Sri P. Ashok Gajapathi Raju:- I am not against some thing. Is it not castigating the family? There is some thing called decency.

Dr.D.L. Ravindra Reddy:- I am not castigating the family. 1983లో తమరికి కూడా తెలుసు. వారు స్టేట్‌మెంట్ ఇచ్చారు. కాంగ్రెస్ అధిష్ఠానవర్గం ఆదేశిస్తే మేము మీరపై పోటీ చేస్తాను అని ఉంది. రికార్డులో ఉంది. 1983లో ఓడిపోయారు. It is on record.

Chairman:- Confine to the Budget.

Sri P. Ashok Gajapathi Raju:- I do not find fault with any person making political statement like contesting election against X, Y or Z. I do not find fault with that. I find fault with certain words which he has mentioned, certain relationships of a family nature which he claims. This is entirely wrong.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- రామారావుకి చంద్రబాబు అల్లుడు కాదా? కాకపోతే ఏమంటారు? అశోక్ గజపతిరాజు అల్లుడనే కనలేదే.

Sri P. Ashok Gajapathi Raju:- There is still some thing called decency. I do not expect Dr.D.L. Ravindra Reddy to become indecent.

డా-డి-ఎల్- రవీంద్రారెడ్డి:- 1983లో చంద్రబాబునాయుడు స్టేట్‌మెంట్ ఇచ్చినది వాస్తవం అవి వారే ఒప్పుకుంటున్నారు. తరువాత తెలుగుదేశంలో చేరారు. వారి మామ వద్ద పాతకం సంపాదించారు.

(అధికారపక్షం నుండి తీవ్ర అంతరాయం)

1994లో వారు మంత్రి అయినారు. వారు రామారావుగారి క్యాబినెట్‌లో ఉన్నారు. 1995లో కుట్ర చేసి మామను అధికారం నుండి దించి.....

డా-డి- శివరాం (కందుకూర్):- కర్నూల్. బడ్జెట్ గురించి చెప్పమంటే, ఇదేమిటి?

(ఇంటరప్షన్స్)

డా-డి-ఎల్- రవీంద్రారెడ్డి:- 1995లో తమరికి కూడా తెలుసు.....

(డా-డి- శివరాం నుండి అంతరాయం)

వ్యాయ పట్టిక (బడ్జెట్): సాధారణ చర్చ —
మూడవ రోజు.

అధికారం నుంచి దించారు మామను అనేది ఎందుకు వెబుతున్నానంటే 1995 సెప్టెంబర్ 1వ తేదీన అయన ముఖ్యమంత్రిగా పదవి స్వీకారం చేసిన తరువాత మహాత్మాగాంధీ ఫొటోలు బ్యాక్‌డ్రాప్‌గా పెట్టుకున్నారు. అభ్యంతరమేమీ లేదు. Inspite of his character from 1976 till today... మహాత్మాగాంధీని వెనకాల పెట్టుకున్నారు.

(అధికారపార్టీ నుండి అంతరాయం)

Sri P. Ashok Gajapathi Raju:- Is this the forum to discuss character of individual? I am not finding fault with anybody. What is this?

Dr.D.L. Ravindra Reddy:- What did Chandrababu Naidu say in this House? He said he will keep Rama Rao's photo.

Sri P. Ashok Gajapathi Raju:- N.T.R., is the former Chief Minister of Andhra Pradesh. He has no objection in keeping his photo. The Mahatma Gandhi is the Father of the Nation. Everybody has a right to use his photograph. Every Indian citizen of this country has a right to use his photograph. What are you talking? You are using the terminology in a derogatory sense. I never expected Dr.D.L. Ravindra Reddy to resort to derogatory language.

డా॥డి॥ఎల్॥ రవీంద్రారెడ్డి:- సరే. అయి. తరువాత చంద్రబాబునాయుడుగారు...

(ఇంటరప్షన్)

మా నాయకుడు జనార్ధన్‌రెడ్డిగారి గురించి చంద్రబాబునాయుడుగారు మాట్లాడినందువల్ల, నేను మాట్లాడవలసి వచ్చింది. మీరు రామారావుగారి ఫోటో పెట్టుకున్నారు. అది మంచిదా?

Chairman:- Is this an issue to talk about?

డా॥డి॥ఎల్॥ రవీంద్రారెడ్డి:- మహాత్మాగాంధీని బ్యాక్‌డ్రాప్‌గా పెట్టుకుని 1996 ఎన్నికలలో – పార్లమెంటు ఎన్నికలలో దావు తప్పి కన్ను లొట్టపోయి కొన్ని సీట్లు గెలుచుకుని....

(ఇంటరప్షన్స్)

రామారావుగారి ఆదర్శాలను మరచిపోయి 1998లో, వాజపేయి తప్ప బావమరిది అయినకు వస్తే, అయన పిమర్శించారని అప్పుడు రామారావుగారి ఫోటో పెట్టుకున్నారు. రాజకీయ స్వార్థంకోసం, మనుగడకోసం, అధికారంకోసం, ఏ పని చెయ్యడానికయినా ముఖ్యమంత్రి సిద్ధపడుతున్నడని ఈ సంఘటన తెలుపుతోంది.

శ్రీ టి.డి. నాగరాజారెడ్డి (నల్గొండ):– అధ్యక్షా, ఒక క్లారిఫికేషన్. నాకు అవకాశం ఇవ్వండి.

(అధికారపక్షం నుంచి తీవ్ర అంతరాయం)

డా.డి.ఎల్. రవీంద్రారెడ్డి:– 1996లో యు.ఎఫ్. కన్వీనర్‌గా ఉన్నారు. మీతో పక్కాలయిన సి.పి.ఐ., సి.పి.ఎం. నాయకులు మరియు రాంవిలాస్ పాశ్వాన్, లక్ష్మీపార్వతిగారివద్దకు వచ్చి, మాట్లాడారని, ఈయన వారినీ విమర్శించారు. అటువంటి వ్యక్తి కన్వీనర్ అయిన తరువాత తమ స్వార్థంకోసం, అధికారమే పరమావధిగా, చక్రం తిప్పి, అన్నీ వేసే చేస్తాను, సెక్యూలరిస్టును అని చేశారు. 1998లో మళ్లీ బి.జె.పి.ని సపోర్ట్ చేశారు. దానికి మీరు బలి అయిపోయారు అధ్యక్షా.

(ఇంటరప్షన్స్)

శ్రీ టి.డి. నాగరాజారెడ్డి:– అధ్యక్షా, నాకు అవకాశం ఇవ్వండి.

(అధికారపార్టీ గౌ. సభ్యులు శ్రీ టి.డి. నాగరాజారెడ్డి, శ్రీ ఎం.కాశిరెడ్డి, డా.డి. శివరాం తదితరుల నుండి తీవ్ర అంతరాయం)

డా.డి.ఎల్. రవీంద్రారెడ్డి:– విద్యుత్ గురించి చెప్పాలి. ఈ రాష్ట్రంలో పవర్ ఇంపార్టెంట్ దాని గురించి చెబుతున్నాను. చెప్పనివ్వండి.

Chairman:- Continue for fifteen minutes.

2.00 మ. డాక్టర్ డి.ఎల్. రవీంద్రారెడ్డి:– రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి కొరత తీవ్రంగా ఉంది. తీవ్రంగా ఉన్న విద్యుచ్ఛక్తి కొరత పేరు చెప్పి ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి విద్యుచ్ఛక్తిని ప్రైవేట్ పరం చేసూ చరిత్రలో ఎవరూ క్షమించని ఘోరాతి ఘోరమైన నిర్ణయం తీసుకున్నారు.

(శ్రీమతి పి. సీతాదేవి నుండి అంతరాయం)

వాస్తవాలు చెబితే మీరు ఎందుకు అరుస్తున్నారు? వినండి. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు 1992–93లో రూ.689 కోట్లు విద్యుచ్ఛక్తికి కేటాయించితే 1993–94లో రూ.650 కోట్లు, 1994–95లో రూ.627 కోట్లు కేటాయించారు. 1995–96లో రూ.700 కోట్లు మేర్లు కేటాయించారు. 1997–98లో రూ.619 కోట్లు మాత్రమే కేటాయించారు. 1998–99లో రూ.920 కోట్లు కేటాయించినట్లు ప్లాన్ బొత్తే బడ్జెట్ ప్రపోజల్‌లో ఉంది. 1997–98లో కేటాయించిన డబ్బులలో కూడా సరిగా ఖర్చు పెట్టలేదు. 1998–99లో రూ.920 కోట్లు బడ్జెట్‌లో ఆర్థిక శాఖామంత్రిగారు స్పెసిఫిక్‌గా చెప్పడం జరిగింది. రూ.336 కోట్లు ఎ.పి.ఎస్.ఇ.బి. అంతర్గతంగా వనరులు

సేకరించుకుంటుందో చెప్పలేదు. ఒక ముఖ్యమైన విషయం ఏమంటే రాజకీయంలో అధికారంలో ఎవరైనా ఉండవచ్చు, పోవచ్చు.

(శ్రీమతి వై. సీతాదేవి నుండి అంతరాయం)

దయచేసి వినండి తల్లీ. రేపు మీకు కూడ ఇబ్బంది వస్తుంది. పవర్ షార్టేజీ ఉందని చెప్పి, పవర్ పేరు చెప్పి విద్యుచ్ఛక్తి ప్రైవేటీకరణ చేయాలని చెప్పి ముఖ్యమంత్రిగారు కోటాను కోట్లు సంపాదిస్తున్నారు. దానిమీద ఈ రిపర్కషన్స్ వచ్చాయి. వి విల్ గివ్ ఆల్ డీటెయిల్స్ సర్. విద్యుచ్ఛక్తి ఓవర్‌స్టేట్ ఎవరూ ఉత్పత్తి చేయలేరు. విద్యుచ్ఛక్తి ఓవర్‌స్టేట్ రాదు. అందరికీ తెలుసు. ముఖ్యమంత్రిగారు చెప్పారు. కాదనడంలేదు. మేము ఒప్పుకుంటాము. అందుకోసం పవర్ పార్టిసిపేషన్ ప్రాజెక్టులు తెస్తున్నామని చెప్పి ఈ రాష్ట్రంలో మొత్తం 8 కంపెనీలకు 1753 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేసేదానికి ఇచ్చారు. గతంలో మా సి.ఎల్.పి. లీడర్ జనార్దన్‌రెడ్డిగారు క్లియర్‌గా చెప్పారు. షార్ట్ జెస్టేషన్ పవర్ ప్రాజెక్టులలో మీకు ముడుపులు ముట్టినట్లు అందుకే ఇంత శ్రద్ధ తీసుకుని ఈ పవర్ ప్రాజెక్టులు తెస్తున్నారనీ అన్నారు.

(శ్రీమతి వై. సీతాదేవి నుండి తిరిగి అంతరాయం)

దిసీజ్ ఇంపార్టెంట్ మ్యాటర్. ఏ వస్తువైనా డిమాండ్‌ను బట్టి సప్లయ్ ఉంటుంది. ఉత్పత్తి తక్కువగా ఉంది. సర్ ఇమె రన్నింగ్ కామెంటరీని ఆపమనండి సర్. రేపు అంధకారంలో ఉండేది మీరు కారు. మేము. విద్యుచ్ఛక్తి డిమాండ్ సప్లయ్‌కో డిమాండ్ ఎక్కువ ఉంది. సప్లయ్ కావాలనుకున్నప్పుడు ప్రైవేట్ వారు రావాలనుకోవడం లేదు. At the same time we have to see whether the consumers can afford. నేను దయచేసి తమరి ద్వారా రాష్ట్ర ప్రజలకు చెప్పాలనుకుంటున్నాను. షార్ట్ జెస్టేషన్ ప్రాజెక్టులవల్ల ఏ విధంగా విద్యుచ్ఛక్తి బోర్డు, రాష్ట్రంలోని పినియోగదారులు నష్టపోతారో చెబుతున్నాను. దయచేసి వినండి. 1995 జూన్‌లో షార్ట్ జెస్టేషన్ పవర్ ప్రాజెక్టులకు టెండర్స్ పిలిచారు. ఉద్దేశ్యం ఏమంటే విద్యుచ్ఛక్తి థర్మల్ కానీ, గ్యాస్ కానీ, హైడల్ కానీ చాలా టైం పడుతుంది. ఇది 18 నెలల్లో కంప్లీట్ అవుతుందని టెండర్స్ పిలిచారు. The concept then was to complete the projects by 31st December, 1997, Even today, మనం ఎంత భయానకమైన పరిస్థితిలో ఉన్నామో చూడండి. Out of eight projects which were cleared by the Government/APSEB to generate 1753 MWs, one company has come to financial closure. ఒక్కటి తప్ప మిగతా 7 కంపెనీలు ఫైనాన్షియల్ క్లోజర్‌లోకి రాలేని పరిస్థితిలో ఉన్నాము. 1753 మెగావాట్ల కంట్రోలర్ అండ్ ఆడిటర్

జనరల్ ఆఫ్ ఇండియా వారి రిపోర్టులో Chapter 4(D) para 2(11) pages 241 to 245: Actual delay in the initial process has defeated the very purpose of Short Gestation Power Project. ఇందులో 80 శాతం ప్లాంట్ లోడ్ ఫ్యాక్టర్ ప్రకారం 11107 మిలియన్ యూనిట్స్ పర్ యూనిట్ ఈ షార్ట్ జెస్టేషన్ పవర్ ప్రాజెక్టుల నుంచి బోర్డుకి వస్తుంది. ఆ రేట్స్ ప్రకారం The cost of the units comes to Rs.2781.00 crores. ఈ 11107 మిలియన్ యూనిట్స్ పర్ యూనిట్ ప్రొడక్షన్ ఉత్పత్తిదారులు ఉత్పత్తి చేసి బోర్డుకి కమ్మితే రూ.2781 కోట్లు అవుతుంది. ఇది ఎట్లా అంటే రుపీ, డాలర్ ఎక్స్ఛేంజ్ రేటు తీసుకుని ప్లస్ అప్పుడున్న ఫ్యూయలీధరను దీనిని ఆధారంగా చేసుకుని చేసుకుంటే వచ్చేది. 1.1.99 డాలర్ 1.1.99 డాలర్ విలువ రూ.42-50 లు. డాలర్ ఇన్ఫ్లేట్ అయింది. అలాగే రుపీ ఇన్ఫ్లేట్ అయింది. ఈ రేటు నాఫ్తా ఇంటర్నేషనల్ మార్కెట్ లో రేట్ తక్కువగా ఉంది. కాని ఉన్న ఎక్స్పెన్సింగ్ రేట్‌కే 1.1.99 ప్రకారం రూ.3800 కోట్లు అవుతుంది. రూ.3800 కోట్లు పే చేసి విద్యుత్తుకి బోర్డు షార్ట్ జెస్టేషన్ పవర్ ప్రాజెక్టుల నుంచి పవర్ కొనాలి. బోర్డు వారిచ్చిన స్టాటిస్టిక్స్ ప్రకారం 11107 మిలియన్ యూనిట్లలో 32 శాతం ట్రాన్స్‌మిషన్ డిస్ట్రిబ్యూషన్ లాసెస్ పోతాయి. కట్ 32 శాతం కి. మరియు కిలాస్ పోక్ 7552 కిలో 2.10 యూనిట్స్ సేలబుల్ పవర్ కనబడుతోంది. షార్ట్ జెస్టేషన్ పవర్ ప్రాజెక్ట్ నుంచి మ. 7532 కిలో యూనిట్స్ పవర్ వస్తుంది. For which the Board has to pay Rs.5.03 per unit. ఈ ఐదు రూపాయలు మూడు పైసలు, ఒక్కొక్క యూనిట్ విద్యుత్తుకోసం విద్యుత్ బోర్డ్ షార్ట్ జెస్టేషన్ పవర్ ప్రాజెక్ట్‌కు యాక్ ఆన్ 1.1.99 పే చేయాలి. వాళ్ళయే కాలంలో ఎంత వస్తుందో తెలియదు. ఇప్పుడు బోర్డ్ యావరేజ్‌ని ఆధ్ర పవర్‌కు రూ.1.80 పైసలు వస్తుంది. బోర్డ్ రూ.5.03 పైసలకు షార్ట్ జెస్టేషన్ పవర్ ప్రాజెక్టుల ద్వారా కొంటే, కన్స్యూమర్‌కు ఎంతకు యివ్వాలనేది మా ప్రశ్న. మీరు ఏ ఉద్దేశంతో అయితే షార్ట్ జెస్టేషన్ పవర్ ప్రాజెక్టులద్వారా వచ్చే విద్యుత్తు ప్రజలకు చాలా అవసరమని భావించారో, వుద్దేశించారో, ఆ ఉద్దేశమే ఓడిపోయింది కాబట్టి, మీకు నీతి నిజాయితీ, చిత్తశుద్ధి వుంటే మీరు నిజంగా ముడుపులు తీసుకోకుండా వుంటే, ఆ యొక్క షార్ట్ జెస్టేషన్ పవర్ ప్రాజెక్టులను – ధైర్యం వుంటే – క్యాన్సిల్ చేయవలసిందిగా డిమాండ్ చేస్తున్నాము. అధ్యక్షా, ఇది ఆషామాషీ వ్యవహారం కాదు. You can go through all the data. మీ బోర్డు అధికారులను పిలిపించి మాట్లాడండి. షార్ట్ జెస్టేషన్ పవర్ ప్రాజెక్టుల ద్వారా వచ్చే పవర్‌ను రూ.5.03 పైసలకు కొని కంజ్యూమర్‌కు ఏ రేటుకు యివ్వగలరో లెక్కలేసుకోండి. ఇంగిత జ్ఞానం కలవారికి ఎవరికైనా ఈ విషయం తెలుస్తుంది. దీన్ని దృష్టిలో వుంచుకొని చిత్తశుద్ధితో, నిజాయితీతో మీరు ముడుపులు తీసుకోకుండా వుంటే, క్యాన్సిల్ చేయండి. మీరు ముడుపులు తీసుకున్నారు. రెండు సంవత్సరాలు పేజీ అంధకారంలో వుంచే వుంచమన్న. ఇంత నీచాతినీచంగా ముడుపులు తీసుకొని రాష్ట్ర ప్రభుత్వ ఖజానాను కొల్లగొట్టే విధంగా

ఒప్పందం చేసుకోవడం తప్పు· ఆ ఒప్పందం నీరుగారిపోయింది· అందువల్ల ఆయొక్క షార్ట్ గెస్టేషన్ పవర్ ప్రాజెక్ట్సులను రద్దు చేస్తారా అని అడుగుతున్నాను· అధ్యక్షా, మీరూలు వంకా సత్యవారాయణగారు ఒక మాట అంటున్నారు· The very purpose of the Agreement is defeated. The Agreement which was entered into between the APSEB and the Generator has gone into rough weather. There is no point of Agreement Standing now. ఆ ఎగ్రీమెంట్ చేయవలసిన అవసరంలేదు· On that condition, the Government can cancel Short Gestation Power Project. For everything there is social obligation. ప్రతి ఒక్కటీ వ్యాపారపూర్వకంగా మాడకూడదు· ఎన్నో సోషల్ ఆబ్లిగేషన్స్ వున్నాయి· రాష్ట్రంలో ఎన్నో దళితవాడలు వున్నాయి· మేము అధికారంలో వున్నప్పుడు 'ఇంటింటికి బల్బు' క్రింద దళితవాడలకు బల్బులు యిచ్చాము·

(అధికార పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

అలాగే దళితవాడలన్నింటికి స్ట్రీట్‌లైట్స్ వీధి అవుట్ గెటింగ్ ఎని కంట్రిబ్యూషన్ ఫ్రాం పంచాయత్స్ మేము యిచ్చాము· ఈ ప్రభుత్వం ఇది తీసివేసింది· గవర్నర్‌గారి ప్రసంగంలో దళితవాడలకు మరలా కరెంట్ యిచ్చే విషయం పరిశీలిస్తామని అన్నారు· ఐ యామ్ నాట్ ఏబుల్ టు అండర్‌స్టాండ్ సర్· 1997 నవంబర్‌లో ఈ శాసనసభలో ముఖ్యమంత్రి ఒక ప్రకటన చేశారు· ఎన్నికలకు ముందు, ఎన్నికలను దృష్టిలో వుంచుకొని ఆ ప్రకటన చేసి వుండవచ్చు· 50 వేల విద్యుత్ కనెక్షన్స్ యిస్తామని అన్నారు· కానీ ఇంతవరకు అతీగతీ లేదు· ఎన్ని కనెక్షన్స్ యిచ్చారు?

(అధికారపార్టీ సభ్యులనుండి అంతరాయం)

ఎందుకు ఇంత టెన్షన్ పడ్తుంది? వాస్తవాలు రికార్డులలో వున్నాయి· 1997 నవంబర్‌లో జరిగిన శాసనసభా సమావేశాల్లో 4 లక్షల ఇళ్ళు, 50 వేల విద్యుత్ కనెక్షన్స్ యిస్తామని చెప్పారు· 1999లో క్యాబినెట్ డెసిషన్ తరువాత 50 వేల కనెక్షన్స్ యిస్తామని అన్నారు· అవీ ఇవీ ఒకటేనా, లేక సెపరేటా అనేది దయచేసి ప్రజలకు తెలుపవలసిన అవసరం ఎంతయినా వుందనే తమ ద్వారా మనవి చేస్తున్నాను·

అధ్యక్షా, థర్మల్ పవర్ సేషన్స్ విషయం తీసుకుందాము· జి·వి·పి·, బి·టి·ఎ· వారికి కాంగ్రెస్ ప్రభుత్వం ముడుపులు తీసుకొని పర్మిషన్ యిచ్చిందని, తాము అధికారానికి వచ్చి క్యాన్సిల్ చేశామని అన్నారు· కానీ వీరు జి·వి·పి· బి·టి·ఎ· వారికి యిచ్చారు· మీ ద్వారా ప్రభుత్వానికి గుర్తు చేస్తున్నాను· ఆ రోజుల్లో అమాయకుడైన ఛీఫ్ సెక్రటరీని బలి చేయడానికి, ఆయనకు బంధువైన వ్యక్తికి ఆయన కన్సెర్న్‌తో భాగం వుందని ఆరోపించారు· మొన్న జరిగిన క్యాబినెట్‌లో బి·టి·ఎ·కు పిత్ రిమ్యీడ్ డోటీలే ఎందుకు యిచ్చారు? థర్మల్ పవర్ సేషన్స్ విషయంలో పెద్దఎత్తున ముడుపులు స్వీకరించి చేశారే తప్ప రాష్ట్ర

ప్రయోజనాలకోసం కాదని మనవిచేస్తున్నాను ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి యిండస్ట్రియలిస్టులతొత్తుగా వ్యవహరిస్తున్నాడు. ముకేష్ అంబానీ వస్తే ముఖ్యమంత్రి ఆయనకు యిడ్లీ సర్వ్ చేశాడు. అంధ్రుల ఆత్మగౌరవం ఏమయ్యింది? రియల్స్ ఐ యాం ఫీలింగ్ హిందూజా పవర్ ప్లాంట్ వుంది. కడి 1040 మెగావాట్ల పవర్ ప్రాజెక్ట్, వైజాగ్‌లో వుంది. They said that the Congress was selling all these units. వీరే క్యాబినెట్‌లో హిందూజాస్‌ది క్లియర్ చేశారు. If you see the file of Hinduja's హిందూజాస్, యూనియన్ ఫైనాన్స్ మినిష్టర్‌కు, యూనియన్ కోల్ మినిష్టర్‌కు కోల్ రవాణాలో గంట డిలే అయినా ఎంత పెనాల్టీ చేయవమ్మ అని ప్రశ్నించడం చూస్తే యిండస్ట్రియలిస్ట్స్ ఈ రాష్ట్రంలో ఈ స్థాయికి రావడానికి కారణం చంద్రబాబునాయుడు ముఖేష్ అంబానీకి యిడ్లీ సర్వ్ చేయడం, అంధ్రుల ఆత్మ గౌరవాన్ని దిగజార్చడమే కారణం.

(అధికార పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

ఎ.పి.ఎస్.ఇ.బి.లో జరిగే ఘోరాలను గురించి చెబుతాను. కొత్తగూడెం థర్మల్ పవర్ స్టేషన్ కాలిపోయింది. కాలిపోయిన దానికి పి.ఆర్.సి.బోస్ అనే చీఫ్ ఇంజనీర్ రెస్పాన్సిబుల్ అని ఎంక్వయిరీ కమీషన్ చెప్పింది. మొన్న జనవరి 31 నాడు ఆయన రిటైర్ అవుతే, అదే 31వ తేదీ వేసి ఆయనకు రిఇన్‌స్టాయింబేమెంబే యిచ్చారు. అధ్యక్షా. You can imagine the fate of this State.

(అధికారపార్టీ సభ్యుల నుండి అంతరాయం)

నాకు పైరవీ చేయవలసిన అవసరంలేదు. I am not a pyraviwekaar like you.

శ్రీమతి ఎన్. సీతాదేవి (తమ సీటులో కూర్చునే):- అందరు రాజకీయ నాయకులు పైరవీకార్లే.

Dr.D.L. Ravindra Reddy:- You are a respectable Panel Speaker. You are not expected to comment like this.

Chairman:- The House is adjourned to meet again tomorrow at 9.00 a.m.

(Then the House adjourned at 2.15 p.m. to meet again at 9.00 a.m. on Thursday 25.2.1999)

"Published under Rule 310 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly and printed at the Assembly Press, Public Gardens, Hyderabad."